గత వారం రోజుల్లో కొత్తగా వచ్చిన పుస్తకాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
11-12-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 311, పేజీలు : 10+4 వెల : 8.00



ఒక్కొక్కరికి పదికోట్లు.. ఆప్ కౌన్సిలర్లకు బిజెపి ఎర! 5లో
టెలికన్సల్టేషన్ సేవల్లో తెలంగాణకు 3వ స్థానం 6లో


# సిబిఐకి నేడు కవిత వివరణ



## ప్రగతి భవన్‌కు వెళ్లి సిఎం కెసిఆర్‌తో చర్చించిన కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్10:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో టిఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆదివారంనాడు సిబిఐ అధికారులు విచారించనున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో, పలువురు న్యాయనిపుణులతో కవిత చర్చించి తగు సలహాలు తీసుకునేందుకు శనివారం సాయంత్రం ప్రగతి భవన్‌కు వెళ్లారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆదివారంనాడు కవిత స్టేట్‌మెంట్ సిబిఐ తీసుకోనున్న నేపథ్యంలో కవిత ప్రగతి భవన్‌కు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవిత ప్రమేయంద ఉందని సిబిఐ ఆరోపించింది. ఈ మేరకు సిబిఐ కవితకు సీఆర్పీసీ సెక్షన్ 160 కింద నోటీసులు సైతం జారీ చేసింది. అంటే ఈ స్కామ్‌కు సంబంధించి ఆమెను తొలుత ఒక సాక్షిగా విచారిస్తారు. హైదరాబాద్‌లోగానీ, ఢిల్లీలో గానీ వీలున్నచోట ఈనెల 6వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొంది. దీనిపై స్పందించిన కవిత తన ప్రమేయం ఉందంటూ వచ్చిందంటున్న ఫిర్యాదు కాపీ, ఎఫ్ఆర్ఐ కాపీ కావాలని సిబిఐకి లేఖ రాయగా, దానికి స్పందించిన సిబిఐ మద్యం కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ కాపీని వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లుగా సమాచారం ఇచ్చింది. కవిత ఆ ఎఫ్ఐఆర్‌ను పరిశీలించి అందులో తనపేరు లేదని, అయినప్పటికీ సిబిఐ విచారణకు సహకరిస్తానని, 6వ తేదీన తాను అందుబాటులో ఉండలేనని తెలిపారు. ఈనెల ≫2

# భారీగా కొలువులు

## పోలీసు శాఖలో 3,966 పోస్టుల భర్తీ

బిసి రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో 2951 ఉద్యోగాలు

ఆర్ అండ్ బి శాఖలో 472 అదనపు పోస్టుల భర్తీకి ఓకే

రోడ్ల మరమ్మతులకు రూ.1865 కోట్లు

తక్షణమే పనులు చేపట్టేందుకు రూ.635 కోట్లు

**కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సిఎం కెసిఆర్**



**రాష్ట్రంలో వ్యవసాయంతో పాటు పలు రంగాల్లో రోజురోజుకూ పెరుగుతున్న అభివృద్ధికి అనుగుణంగా రోడ్లు భవనాల శాఖలో పని విస్తృతి పెరుగుతున్నదని, అందుకు అనుగుణంగా శాఖలోని పలు విభాగాలను పటిష్టం చేయాలని,ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ దిశగా ఇప్పటికే సిఎం కెసిఆర్ తీసుకున్న పలు నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్10:** రాష్ట్ర పోలీస్ శాఖతో పాటు పలు ఇతర శాఖల్లో నూతనంగా భారీగా ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. శాంతిభద్రతల పరిరక్షణలో దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రష్ట్రంలో పోలీసు శాఖను మరింత పటిష్టం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. పెరుగుతున్న సాంకేతికత,మారుతున్న సామాజిక పరిస్థితులలో, నేరాల తీరు కూడా మారుతున్న నేపథ్యంలో నేరాల అదుపునకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని, అందుకు అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవాలని కేబినెట్ నిర్ణయించింది. ప్రగతి భవన్‌లో శనివారంనాడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన 5 గంటలకు పైగా రాష్ట్ర మంత్రివర్గం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, దళితబంధు,రైతుబంధు,పోడు భూముల వ్యవహారంపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించింది. వీటితో పాటు పలు శాఖల్లో పోస్టుల భర్తీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. నార్కోటిక్ డ్రగ్స్,గంజాయి తదితర మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్‌ను దెబ్బతీస్తూ శాంతిభద్రతల సమస్యగా పరిణమిస్తున్నాయనీ, కేబినెట్ చర్చించింది. డ్రగ్స్ నేరాలను అరికట్టి నిర్మూలించేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా హైదరాబాద్, సైబరాబాద్,రాచకొండ కమిషనరేట్లు,కమాండ్ కంట్రోల్ సెంటర్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, తెలంగాణ సైబర్ సేఫ్టీ బ్యూరో పరిధిలో 3,966 పోస్టులను వివిధ కేటగిరీలలో భర్తీచేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఇందుకు సంబంధించి నియామక ప్రక్రియ చర్యలు చేపట్టాలని రాష్ట్ర హోమ్ శాఖను కేబినెట్ ఆదేశించింది. వీటితో పాటు హైదరాబాద్,సైబరాబాద్,రాచకొండ కమిషనరేట్ల పరిధిలో శాంతి భద్రతలను మరింతగా మెరుగు పరిచేందుకు,పోలీసు వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి, నూతన పోలీస్ స్టేషన్లు, నూతన సర్కిల్‌లు, నూతన డివిజన్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీ సంక్షేమ శాఖలోని పలు గురుకులాల్లో కొత్త ఉద్యోగాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ మేరకు మహాత్మా జ్యోతి బా పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లోని పలు విభాగాల్లో మొత్తం 2951 నూతన ఉద్యోగాల నియామకాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా ప్రారంభించిన 4 జూనియర్ కాలేజీలు, 15 డిగ్రీ కాలేజీలు,33 రెసిడెన్షియల్ పాఠశాలలలో టీచింగ్ నాన్ టీచంగ్ స్టాఫ్ విభాగాల్లో, అవసరమైన మేరకు ఈ నూతన నియమకాలను చేపట్టాలని కేబినెట్ ఆదేశించింది. రాష్ట్రంలో వ్యవసాయంతో పాటు పలు రంగాల్లో రోజురోజుకూ పెరుగుతున్న అభివృద్ధికి అనుగుణంగా రోడ్లు భవనాల శాఖలో పని విస్తృతి పెరుగుతున్నదని, అందుకు అనుగుణంగా శాఖలోని పలు విభాగాలను పటిష్టం చేయాలని,ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ దిశగా ఇప్పటికే సిఎం కెసిఆర్ తీసుకున్న పలు నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రోడ్లు భవనాల శాఖలో అధికార వికేంద్రీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు అవసరమైన అదనపు ≫2

# సింగరేణిపై ప్రై'వేటు' అసత్యం



అభద్రతాభావంతోనే కల్వకుంట్ల కుటుంబం ఆరోపణలు

గుజరాత్‌తో పాటు రాష్ట్రానికి 3 గనులను కేటాయించిన కేంద్రం

తాడిచర్ల గనిని రాష్ట్ర ప్రభుత్వం ఎఎంఆర్‌కు ఎందుకిచ్చింది?

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్, డిసెంబరు 10 ప్రభాతవార్త:** సింగరేణి ప్రైవేటీకరణ అసత్యమని,దానిపై ఇప్పటికే ప్రధాని మోడీ స్పష్టత ఇచ్చారని,అయినా కల్వకుంట్ల కుటుంబం ప్రైవేటీకరణ అసత్యాలతో రాజకీయం చేస్తుందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటస్వామితో కలిసి మాట్లాడారు. ప్రైవేటీకరణ గురించి మాట్లాడుతున్న రాష్ట్ర సర్కారు, తాడిచర్ల గనిన ఏఎంఆర్‌కు ఎందుకు కేటాయించిందని ప్రశ్నించారు. ఒక అభద్రతా భావంతో ఈ రోజు కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని టిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. గుజరాత్ అయినా తెలంగాణ అయినా, అన్ని రాస్ట్రాలను సమానంగా చూడాలని కేంద్ర ప్రభుత్వం కోరుకుంటుందన్నారు. కల్వకుంట్ల కుటుంబం బొగ్గు గనుల వేలంపై అసత్యాలను ప్రచారం చేస్తుందన్నారు. 2020లో కేంద్ర ప్రభుత్వం ఒక విధాన పరమైన నిర్ణయం తీసుకుందన్నారు. దేశంలో అప్పటి వరకు విపరీతమైన బొగ్గు కొరత ఉండేది. విపరీతమైన విద్యుత్‌కోతలు ఉండేవన్నారు. దీన్ని అధిగమించే ≫2

# ఇక 'త్రీడీ' ప్రపంచమే

వేగంగా విస్తరిస్తున్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

రాష్ట్ర సర్కారు పూర్తిస్థాయిలో సహకారం

అంతర్జాతీయ స్థాయిలో అగ్రస్థానానికి తెలంగాణ

**బాసర ట్రిపుల్ ఐటి 5వ స్నాతకోత్సవంలో మంత్రి కెటిఆర్**



శనివారం బాసర టిపుల్ ఐటి స్నాతకోత్సవంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న మంత్రి కెటిఆర్. చిత్రంలో మంత్రులు ఇంద్రకరణ్, సబితా ఇంద్రారెడ్డి తదితరులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** రానున్న 20 ఏళ్లలో త్రీడీ ప్రపంచమే వస్తుందని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం బాసర ట్రిపుల్ ఐటీలో 5వ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, అటవీ,దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్, ఎమ్మెల్సీ దండె విఠల్, ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారితో కలిసి క్యాంపస్ ప్రోగ్రామ్‌లో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. క్యాంపస్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో పి-1, పి-2 విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, యూనిఫాంలను మంత్రులు అందజేశారు. ఈసందర్భంగా స్నాతకోత్సవంలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. డిజిటలైజేషన్, డీకార్బనైజేషన్, డీ సెంట్రలైజేషన్‌తో భవిష్యత్తు వేగంగా పురోగమించనుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సైబర్ టెక్నాలజీకి అత్యధికంగా ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా ఇన్నోవేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రాష్ట్ర సర్కారు చేస్తున్న కృషి కారణంగానే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర విద్యార్థులు సైబర్‌రంగంలో అగ్రగాములుగా నిస్తున్నారని అన్నారు. సాంకేతిక రంగంలో రాష్ట్ర విద్యార్థులు శాసించేస్థాయికి ఎదగడం గర్వకారణమన్నారు. సీఎం కేసీఆర్ మొదటి నుంచి సాంకేతిక విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా బడ్జెట్‌లో కోట్ల రూపాయలు కేటాయిస్తూ ప్రోత్సహిస్తున్నారన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో టాప్ వన్ పొజిషన్‌లో ఉందన్నారు. ఇతర రాష్ట్రాలకు వెనక్కినెట్టి తెలంగాణ ముందుంటున్న కారణంగా తెలంగాణలో టిఎస్ ఐపాస్ ద్వారా విస్తృత స్థాయిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ఇప్పటి వరకు 20 వేల పరిశ్రమలు ఏర్పడ్డాయని, 17 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి ≫2


శనివారం గాంధీనగర్‌లో గవర్నర్ దేవవ్రత్‌తో భేటీ అయిన భూపేంద్రపటేల్

## గుజరాత్ సిఎంగా మళ్లీ భూపేంద్ర

శాసనసభా పక్ష నేతగా ఏకగ్రీవ ఎన్నిక

**గాంధీనగర్, డిసెంబరు 10:** గుజరాత్‌ముఖ్యమంత్రిగా మళ్లీ భూపేంద్రపటేల్‌నే నియమించేందుకు హైకమాండ్ నిర్ణయించింది. రెండోసారి శాసనసభా పక్షనేతగా ఎన్నికయిన భూపేంద్రపటేల్ ఈనెల 12వ తేదీ ప్రమాణ స్వీకారంచేస్తారని ప్రకటించారు. బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షాలుకూడా ఈ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొంటారు. గుజరాత్ బిజెపి చీఫ్ సిఆర్ పాటిల్‌మాట్లాడుతూ సోమవారం పటేల్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రనమాణంచేస్తారని గాంధీనగర్‌లోని హెలిపాడ్‌గ్రౌండ్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రకటించారు. 60ఏళ్ల భూపేంద్రపటేల్ ప్రస్తుతముఖ్యమంత్రిగా రాజీనామాచేసారు. దీనితోపాటే ఆయన కేబినెట్‌కూడా మొత్తం రద్దయింది. కొత్త ప్రభుత్వం ఏర్పాటుకోసం ఆయన ఇప్పటికే గవర్నర్‌ను కలిసి విజ్ఞప్తిచేసారు. రాష్ట్రంలో బిజెపి వెల్లువలాంటి విజయం సొంతంచేసుకుంది. 60 ఏళ్ల భూపేంద్రపటేల్ అంచలంచెలుగా బిజెపిలో ఎదిగారు. గత ప్రభుత్వంలో ఆయన పనితీరుకు మెచ్చిన హైకమాండ్ మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించింది. సీనియర్ బిజెపి నాయకులు రాజ్‌నాథ్‌సింగ్, యెడియూరప్ప,అర్జున్‌ముండాలు కేంద్ర పరిశీలకులుగా శనివారం ఎమ్మెల్యేల సమావేశం నిర్వహించారు. అందరూ ఏకగ్రీవంగా భూపేంద్రపటేల్‌కు ≫2

# కాంగ్రెస్ బలోపేతం!

ఠాగూర్ నేతృత్వంలో18 మందితో పొలిటికల్ అఫైర్స్ కమిటీ

రేవంత్ నాయకత్వంలో 40 మందితో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ

26 జిల్లాలకు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు

ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎక్కడా దక్కని చోటు

**బిజెపిలోకి దూకేందుకు యత్నిస్తున్నట్టుగా అధిష్ఠానానికి సమాచారం**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్10:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై అధిష్ఠానం ప్రత్యేక దృష్టి సారించింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్‌లో జంబో కమిటీని ప్రకటించింది. వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న దృష్ట్యా.. పీసీసీ రాజకీయ,కార్యనిర్వాహక కమిటీలు, జిల్లా కమిటీలను ప్రక్షాళన చేసింది. ఈ మేరకు ఆయా ≫7


షర్మిలకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

## ఆగని షర్మిల దీక్ష

క్షీణించిన ఆరోగ్యం

వెంటనే ఆసుపత్రికి తరలించాలన్న వైద్యులు

**హైదరాబాద్, డిసెంబరు 10 ప్రభాతవార్త:** తెలంగాణలోపాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పార్టీ కార్యాలయంలో రెండవ రోజు కూడా వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల ఆమరణ దీక్ష చేస్తున్నారు. దీంతో ఆమె ≫2

# యువతి కిడ్నాప్ కేసులో 32 మంది అరెస్టు


దాడికి పాల్పడిన నిందితులను శనివారం రిమాండ్‌కు తరలిస్తున్న పోలీసులు

నన్ను చంపుతామని బెదిరించారు: వైశాలిని

పోలీసుల నిర్లక్ష్యం వల్లే తమ కుటుంబంపై దాడి: దామోదర్‌రెడ్డి


శనివారం మీడియాతో మాట్లాడుతున్న కిడ్నాప్‌కు గురైన వైశాలిని

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 10, (ప్రభాతవార్త):** రంగారెడ్డిజిల్లా తుర్కయంజాల్ మున్సిపాల్టి మన్నెగూడ ఆర్టీఓ కార్యాలయం ఎదురుగా షిరియా టౌన్‌షిప్‌లోని దామోదర్‌రెడ్డి ఇంటిపై దాడి, కూతురు వైశాలిని కిడ్నాప్ కేసులో 32 మందిని రాచకొండ పోలీసులు అరెస్టు చేసి శనివారం సాయంత్రం రిమాండ్‌కు ≫2

## హిమాచల్ సిఎంగా నేడు సుఖ్విందర్‌సింగ్ ప్రమాణం

5లో



శనివారం బెంగళూరులో జాతీయ గ్రామీణాభివృద్ధి అకాడమీ కొత్త క్యాంపస్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్

# ఇక 'త్రీడీ' ప్రపంచమే

≫ అవకాశాలు లభించాయన్నారు. ట్రిపుల్ ఐటీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు సంబంధిత ఆఫీసర్లు రూ.25 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించగా.. మంత్రి కేటీఆర్ మరో రూ.2 కోట్లు అదనంగా కలిపి మొత్తం రూ.27 కోట్లను సిఎం కేసిఆర్ మంజూరు చేసినట్లు ప్రకటించినట్లు తెలిపారు. అలాగే క్యాంపస్‌కు మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటి సౌకర్యం కల్పిస్తామని,దీనికోసం పైప్‌లైన్‌లు కూడా ఏర్పాటుచేయాలని మంత్రి ఆదేశించారు.

38 మంది విద్యార్థులకు బంగారు పథకాలు, 550 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందజేశారు. 1500 మంది విద్యార్థులకు డెస్క్‌టాప్‌లు ఇస్తున్నట్లు తెలిపారు. బాసర ట్రిపుల్ ఐటీలో గ్లోబల్ లెవల్ ఆపర్చునిటీ వరుస కడుతున్నారన్నారు. ఇందులో విద్యాశాఖ సెక్రటరీ వాకాటి కరుణ, వీసీ వెంకటరమణ, డైరెక్టర్ సతీష్, కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ, ఎస్పీ ప్రవీణ్ కుమార్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కిడ్నాప్ కేసులో 32 మంది అరెస్టు

≫ తరలించారు. ప్రధాన నిందితుడు నవీన్‌రెడ్డితో పాటు మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. ఇబ్రహీంపట్నం ఏసీపీ పరిధిలోని ఆదిబట్ల పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 486 కేసు నమోదు చేసుకుని సెక్షన్ల 147, 148, 307, 324, 363, 427, 506, 452, 380, 149 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు. రిమాండ్‌కు తరలించిన వారిలో నాగారం భానుప్రకాష్, రాథోడ్ సాయినాథ్, నాగారం కార్తీక్, రామోజీ ప్రసాద్, కోటి హరి, రాథోడ్ అవినాష్, ఆడిగేల రాజు, సోసేకుమార్ పాసివాన్, మహ్మద్ ఇర్ఫాన్‌లతో పాటు మరో 23 మందిపై కేసులు నమోదు చేసి ఆదిబట్ల పోలీసులు కోర్టుకు తరలించారు. శుక్రవారం జరిగిన ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించడం కిడ్నాప్‌కు గురైన యువతిని శుక్రవారం రాత్రి వరకు వేదింది అమ్మాయిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇదిలా ఉండగా రాజకీయపార్టీలనాయకులు ఈ కేసును సవాల్‌గా తీసుకొని సినీ ఫక్కీలో వంద మందికి పైగా దామోదర్‌రెడ్డి ఇంటిపై దాడి చేసి ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడం బంధువులను, కాలనీ వాసులపై విచక్షణ రహితంగా దాడి చేసిన కేసులో టీ టైం యజమాని నవీన్ రెడ్డితో పాటు ఈ దాడిలో పాల్గొన్న వారిని బృందాలుగా విడిపోయి ఇప్పటి వరకు 32 మంది అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ పంపించారు. ఈ దాడికి ప్రధాన కారకుడు నవీన్‌రెడ్డితో పాటు మరో ముగ్గురు కోసం పోలీసులు గాలిస్తున్నారు. దామోదర్‌రెడ్డి పై, అతని కూతురు పై జరిగిన దాడిని స్థానికంగా పలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాయి. దామోదర్‌రెడ్డిపై జరిగిన దాడి సభ్యసమాజం తలదించుకునేలా ఉందని పలు పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు. మాజీ శాసన సభ్యుడు మల్‌రెడ్డి రంగారెడ్డి దామోదర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి స్థానిక పోలీసుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ఆదిబట్ల సీఐ, ఏసీపీల పై తీవ్ర ఆరోపణలు చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లనే ఈ దాడి జరిగిందని, ఇలాంటి పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే పోలీసు అధికారులపై చర్యలు చేపట్టాలన్నారు. ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కూడా దామోదర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. దామోదర్‌రెడ్డి కుటుంబానికి తగిన న్యాయం చేస్తామని ఆయన భరోసా కల్పించారు.

పోలీసుల నిర్లక్ష్యమే... అధికారుల సహకారం వల్లనే తమ పై, తమ కూతురుపై ఒక పథకం ప్రకారం ఈ దాడి జరిగిందని ముప్పిడి దామోదర్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఆరోపించారు. తాము గత రెండు మాసాలుగా నవీన్‌రెడ్డి అరాచకాలు, బెదిరింపుల వంటి సంఘటనలను స్థానిక ఆదిబట్ల, ఇబ్రహీం పట్నం పోలీసుల అధికారుల దృష్టికి తీసుకొచ్చినా ఆయన తమకు తగిన న్యాయం జరగలేదని దామోదర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జరిగిన దాడి వెనుక నవీన్‌రెడ్డి భారీగా కుట్రలు చేశారని తన కూతురును ఇంటి నుంచి కిడ్నాప్ చేసే వరకు ఒక్క పోలీసు అధికారి రాలేదని ఆయన పేర్కొన్నారు.

శనివారం సాయంత్రం మీడియాతో డాక్టర్ వైశాలి మాట్లాడుతూ... తనకు ఇష్టం లేదనప్పటికీ నవీన్‌రెడ్డి బలవంతంగా పెళ్లి చేసుకోవడానికి మధ్యవర్తుల ద్వారా తనను ఇబ్బందులు పెడుతూ... తనను గతంలో పెళ్లి చేసుకున్నానని రకరకాలుగా వేదింపులకు గురిచేయడంతో నేను మానసికంగా ఎంతో కృంగిపోతున్నానని, నవీన్‌రెడ్డి అరాచకాల గురించి స్థానికంగా పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తనకు తగిన న్యాయం జరగలేదని, ఇక ముందు కూడా తన ప్రాణాలకు రక్షణ లేదని అంటూ ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కన్నీరు పెట్టుకున్నారు. శుక్రవారం తనను ఇంటి నుంచి అకస్మాత్తుగా దాడి చేసి కారులో ఎత్తుకెళ్లడం జరిగిందని కారులో నవీన్‌రెడ్డితో పాటు తనను కొందరు దాడి చేశారని ఆమె ఆరోపించారు మా అమ్మానాన్నలకు ఇష్టం లేదని చెప్పినప్పటికీ నవీన్‌రెడ్డి గత కొంత కాలంగా నన్ను వెంబడిస్తూ వివాహం చేసుకుంటానని ఇబ్బందులు పెడుతున్నాడని ఆరోపించారు. తను పెళ్లి చేసుకోకపోతే మా తండ్రిని, తల్లిని చంపుతానని బెదిరించినట్లు ఆమె విలేకరులకు వివరించారు. నవీన్‌రెడ్డికి తనకు పరిచయం ఉన్న మాట వాస్తవమేనని ఇదే అదును చూసుకొని తనను వివాహం పేరుతో బ్లాక్‌మెయిల్ చేస్తూ ఈ దారుణానికి ఒడిగట్టినట్లు ఆమె ఆరోపించారు. తన కుటుంబానికి ఎలాంటి ప్రమాదం జరగకుండా తగిన రక్షణ కల్పించాలని ఆమె కోరారు.

## వారం - వర్జ్యం

**11-12-2022 ఆదివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తె జ్యేష్ఠ
తదియ ఉ.01-08; పునర్వసు సా.06-27
శేష వర్జ్యం ఉ.06-56
తిరిగి వర్జ్యం తె.03-20 ల 05-06
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు.

**వృషభం:** సంతానాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. చిరు వ్యాపారులకు లాభం.

**కర్కాటకం:** విద్యా, వైద్య రంగాల్లో వున్నవారికి పదోన్నతి లభిస్తుంది.

**సింహం:** చిరకాల వాంఛ నెరవేరుతుంది. తాహతుకు మించిన రుణాలు చేస్తారు.

**కన్య:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. శుభ వార్తలు వింటారు. రుణాలు తీరుస్తారు.

**తుల:** సన్నిహితుల సహకారం లభిస్తుంది. ముఖ్య వర్తమానం తెలుసుకుంటారు.

**వృశ్చికం:** కళాకారులకు సన్మాన యోగం. శత్రువులు మిత్రులవుతారు. గృహ ప్రాప్తి.

**ధనుస్సు:** ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి. ఉద్యోగులకు పనివత్తిడి అధికం.

**మకరం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కుంభం:** కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**మీనం:** సాహితీ చర్చలు వాయిదా. ఉద్యోగులకు ఎదురు చూస్తున్న పదోన్నతి లభిస్తుంది.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఆగని షర్మిల దీక్ష

≫ ఆరోగ్యం క్షీణిస్తోందని తెలుస్తోంది. శనివారం సాయంత్రం వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీత,డాక్టర్ ప్రవీణల బృందం షర్మిలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ లెవల్స్ పడిపోయాయని,బ్లడ్ ప్రెషర్ తక్కువగా ఉందన్నారు. వెంటనే షర్మిలను హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించాలని డాక్టర్లు సూచించారు. కాగా, లోటస్ పాండ్ చుట్టూ ఖర్భ్యా వాతావరణం నెలకొంది. పాదయాత్రకు అనుమతి ఇవ్వడంతో పాటు అరెస్టు అయిన నేతలను విడుదల చేసే వరకు దీక్ష ఆపేది లేదంటే వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. అనంతరం ఉదయం 11గంటలకు పార్టీ కార్యాలంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన కెసిఆర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. పాదయాత్రకు హైకోర్టు అనుమతి ఇచ్చినా కెసిఆర్ అనుమతి ఇవ్వడం లేదన్నారు. పోలీసుల బుజాన తుపాకి పెట్టి పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు. న్యాయస్థానం అంటే కెసిఆర్‌కు గౌరవం లేదన్నారు. ప్రజస్వామ్యాన్ని ఖూనీ చేసే సాహసం చేస్తున్నాడన్నారు. కెసిఆర్ పతనానికి ఇది నాంది అన్నారు. పోలీసులను అడుగడుగునా వాడుకుంటూ మమ్మల్ని అడ్డుకుంటున్నారు. నర్సంపేటలో మా బస్సును, వాహనాలను వైఎస్ విగ్రహాలను ధ్వంసం చేశాడన్నారు. పెట్రోల్‌తో, కర్రలతో దాడులు చేశారు. లా అండ్ ఆర్డర్‌ను కాపాడాల్సిన పోలీసులు వాళ్లను వదిలి మమ్మల్ని అరెస్టు చేశారు. మళ్లీ అదే పోలీసులను అడ్డం పెట్టుకుని మే కారులో ఉండగానే లాక్కెళ్లారు. బెయిల్ మంజూరు చేయకుండా రిమాండ్‌కు తరలించాలని కుట్రచేశారు. ట్రాఫిక్ సమస్యను అడ్డంపెట్టుకుని రిమాండ్‌కు తరలించాలని చూడటం సిగ్గు చేటు అన్నారు. న్యాయస్థానం మాకు బెయిల్ ఇచ్చిందన్నారు. కెసిఆర్ నియంత పోకడలను నిరసిస్తూ నిన్న డా.బిఆర్.అంబేద్కర్‌గారి విగ్రహానికి వినతిపత్రం ఇచ్చామన్నారు. అక్కడ పోలీసులను పని వాళ్లలా వాడుకుని మమ్మల్ని అరెస్టు చేశారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం చుట్టూ బారికేడ్లు పెట్టారన్నారు. సామాన్యులను కూడా రానివ్వడం లేదు. వచ్చిన వాళ్లందరిని అదుపులోకి తీసుకుంటున్నారన్నారు. కాళేశ్వరంలో కెసిఆర్ అవినీతిని ప్రశ్నిస్తే మాపై కుట్ర చేశారన్నారు. కెసిఆర్ తెలంగాణ పదం కూడా అవసరం లేదని, తెలంగాణను దోచుకోవడం ముగిసిందని దేశంపై పడ్డారన్నారు. కెసిఆర్ మాత్రం దేశమంతా రాజకీయాలు చేసుకోవచ్చు, ఆయనకు అన్ని అనుమతులు వస్తాయన్నారు. ప్రజల కోసం కొట్లాడే మా పార్టీపై దాడులా? అంటూ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యమనే గౌరవం కూడా కెసిఆర్‌కు లేదన్నారు. పాదయాత్రలో మేం ఎక్కడా వ్యక్తిగత దూషణలు చేయలేదన్నారు. టిఆర్ఎస్ లీడర్లే నాపై వ్యక్తిగత దూషణలనకు పాల్పడ్డారన్నారు. టిఆర్ఎస్ ఒకప్పుడు ఉద్యమకారుల పార్టీ అని, ఇప్పుడు ఉద్యమద్రోహుల పార్టీ అన్నారు. తాలిబన్ల పార్టీ, గుండాల పార్టీ, అవినీతి పరుల పార్టీ అన్నారు. ప్రజలకు కష్టమొస్తే ఒక్కసారైనా కెసిఆర్ ఆదుకున్నాడా? అంటూ ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వం తక్షణమే మా పార్టీ చుట్టూ కర్ఫ్యు ఎత్తివేయాలన్నారు. వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ నాయకులను విడుదల చేసి, పాదయాత్రకు అనుమతి ఇవ్వలన్నారు. లేకపోతే ఆమరణ నిరహార దీక్ష ఆగదు, మంచినీళ్లు తాగను అని స్పష్టం చేశారు. ఆమరణ దీక్ష చేపట్టిన వైఎస్ షర్మిలకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డా.చంద్రశేఖర్ పరీక్షించారు. ఆరోగ్యం క్షిణిస్తుందని, మంచినీళ్లు తీసుకోకపోవడంతో డీ హైడ్రేషన్ అవుతుందని, సమయం ఎక్కువైతే కిడ్నీలపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు.

# సింగరేణిపై ప్రై'వేటు' అసత్యం

≫ ప్రయత్నం చేయాలని మోడి ప్రభుత్వం భావించిందన్నారు. బొగ్గు ఉత్పత్తితో పాటు రెన్యువబుల్ ఎనర్జీని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2020 జూన్ 20న ఒక నిర్ణయం తీసుకుందన్నారు. ఇక ముందు ఏ కోల్‌మైన్ అయినా సరే అది ప్రైవేటుగానీ, పబ్లిక్ సెక్టార్‌గానీ బహిరంగ వేలంలోనే గనులు కటాయించాలని నిర్ణయం తీసుకుందన్నారు. యుపిఏ హయాంలో స్కాంలు, కుంభకోణాలతో దేశ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైందని, బొగ్గు కుంభకోణం విలువ అక్షరాల లక్షా 85వేల 600 కోట్లుఅని కాగ్ స్పష్టం చేసింది. ఆ తరువాత సుప్రింకోర్టు అప్పటి వరకు కేటాయించిన బొగ్గు గన్నులన్నింటిని రద్దుచేస్తూ 2014 ఆగస్టు 25న ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఆ తరువాత కేంద్ర ప్రభుత్వం గనుల కేటాయింపులను పారదర్శకంగా నిర్వహించేందుకు కోల్‌మైన్ చట్టం -2015ను ప్రవేశపెట్టిందన్నారు. యుపిఏ హయంలో ప్రతిపాదించిన నిర్ణయం మేరకు5 బొగ్గు గనులున్న గుజరాత్‌కు, రాజస్థాన్‌కు కేటాయించడం జరిగిందన్నారు. ఫైనల్ ఆర్డర్ 21.7.2015లో అనేక మీటింగ్‌ల ద్వారా ఈ బొగ్గు గనులను గవర్నమెంట్ కంపెనీ ఆఫ్ గుజరాత్‌కు ఇవ్వడం జరిగిందన్నారు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్రానికి కూడా సింగరేణికి మూడు బొగ్గు గనులను కేటాయించినట్లు తెలిపారు. 13 ఆగస్టు 2015 ఒడిశాలోని నైనీ కోల్‌బ్లాక్‌ను టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సింగరేణికి కేటాయించినడం జరిగిందన్నారు. 15 డిసెంబరు 2016లో తెలంగాణలోని పెలగడప్ప కోల్‌బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం జరిగిందన్నారు. ఒడిశాలోని న్యూపత్రాపారా కోల్ బ్లాక్‌ను 30 అక్టోబరు 2019లో సింగరేణికి కేటాయిస్తూ ఆర్డర్ తీసుకొచ్చిందన్నారు. వాటితోపాటు 31 ఆగస్టు 2015న తెలంగాణలోని తాడిచర్ల బ్లాక్ 1ను తెలంగాణ స్టేట్‌పవర్ జనరేషన్ కంపెనీకి కేటాయించడం జరిగిందన్నారు. సింగరేణి, తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కంపెనీకి ఇచ్చిన విషయం వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. ఐుప్రపంచంలో బొగ్గు ఉత్పత్తి చేస్తున్న దేశాల్లో భారత్ 4వ స్థానంలో ఉన్నప్పుడు, బొగ్గు ఎగుమతి చేసే దేశాల్లో అతి పెద్ద దేశంగా ఎందుకు అవతరించకూడదన్న ప్రధాని నరేంద్రమోడి ఆలోచనతో 2020 జూన్ 18న కమర్షియల్ మైనింగ్ ప్రారంభించిందన్నారు. ఇందులో బొగ్గు ఉత్పత్తిని పెంచడానికి వీలుగా దేశంలోని అన్ని బొగ్గు గనులను పారదర్శకమైన వేలం ద్వారా కేటాయించాలని నిర్ణయించిందన్నారు. తాడిచర్లలో నాణ్యమైన బొగ్గు లేదని, అక్కడ 48 మిలియన్ టన్నుల బొగ్గుమాత్రమే ఉందని రాష్ట్రప్రభుత్వం తప్పుడు నివేదికలు బయటకు తెచ్చిందని,వాస్తవంగా 80 మిలియన్ టన్నుల బొగ్గు ఉన్నట్లు తేలిందన్నారు. ఇక్కడ అవినీతి జరిగిందని, తాడిచర్ల బ్లాకులో బొగ్గుఉత్పత్తికి 3500 నుంచి 4000 వరకు చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పెద్దలు చక్రం తిప్పారన్నారు. జెన్‌కోకు కేటాయించిన బొగ్గు గని ఏఎంఆర్‌తో ఒప్పందం చేసుకున్న ప్రభుత్వం రూట్ మార్చి రోడ్డు మార్గంలో లారీల ద్వారా తరలిస్తుందన్నారు. దీంతో జెన్ కో మీద భారం పడుతుందన్నారు. బొగ్గు దారి మళ్లే ఆస్కారం ఉందన్నారు. ఆ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుందన్న విషయం ఇక్కడ స్పష్టమైందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. ఈ నియంతృత్వ కల్వకుంట్ల కుటుంబానికి నరేంద్రమోడిని విమర్శించే నైతికహక్కు లేదన్నారు. తొమ్మిది సంవత్సరాలు సచివాలయానికి రాని ముఖ్యమంత్రి, దేశానికి గుణాత్మక మార్పు తెస్తరట? అన్నారు. ఐదు సంవత్సరాలుగా మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని నడిపిన ఈ ప్రభుత్వ పెద్దలు మోడిని విమర్శిస్తారట అన్నారు. ఈ రోజు రాష్ట్రంలో లాండ్ మాఫియా,మైనింగ్,కాంట్రాక్టు, ఇసుక, డ్రగ్ మాఫియా, లిక్కర్ మాఫియా ఎవరి చేతుల్లో ఉన్నదో ప్రజలు తెలుసునన్నారు. 1600 మంది ఓటర్లు ఉన్న గ్రామంలో 30 బెల్టు షాపులు పెట్టింటి కల్వకుంట్ల ప్రభుత్వం అన్నారు. ఇది అభివృద్ధి? అన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి పక్షపాతం లేదన్న విషయం ప్రజలు గమనించాలన్నారు.



మాండుస్ తుఫాన్ సందర్భంగా చెన్నైలో శనివారం పెనుగాలులకు నేలమట్టమైన పలు వృక్షాలు

# సిఎంగా మళ్లీ భూపేంద్ర

≫ మద్దతిస్తూ తీర్మానించడంతో పటేల్ శాసనసభా పక్ష నేతగా ఎన్నికయ్యారు. ఇదిలా ఉండగా శనివారమే గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని తమ పార్టీ మెజార్టీస్థానాలు గెలుచుకున్నదని లేఖను అందించారు. పటేల్‌తోపాటు రాష్ట్ర సీనియర్ నాయకులు పలువురు గవర్నర్‌ను కలిసినవారిలో ఉన్నారు.

# ఎమ్మెల్యేలతో 14న ఎపి సిఎం భేటీ

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎంఎల్ఏ పనితీరును మరో పర్యాయం సీఎం జగన్ సమీక్షనున్నారు.ఆయా నియోజకవర్గాలో పార్టీ అంతర్గత నిర్వహించిన సర్వే అంశాలు,వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి 18 నెలల ముందునుంచే పూర్తి స్దాయిలో జనంతో మమైకం కావడం తదితరం శాలను సీఎం జగన్ ఈ నెల14న సమీక్షిస్తారు. ఆయా నియోజకవర్గాలల్లో గడప,గడపకు కార్యక్రమం,సంక్షేమ కార్యక్రమాల అమలు తదితర కార్యక్రమాల్లో ఎంఎల్ఎలు ఎంత మేరకు సమర్దవంతంగా వ్యవహరించారనే అంశంపై తన దగ్గర వున్న ఫీడ్ బ్యాక్ నివేదికల్లో అంశాలను వారికి వివరిస్తారు.పనితీరు సరిగ్గా లేని ఎంఎల్ఏలను ఈ సమావేశంలో ఆయన తీవ్ర స్దాయిలోనే హెచ్చరికలు జారీ చేసే అవకాశం ఉందంటున్నారు.ఇప్పటికి ఎంఎల్ఏల పనితీరుపై సీఎం జగన్ గత సమావేశంలో మార్గదర్శకాలు జారీ చేసారు.ఎంఎల్ఎలు తమ పనితీరు మార్చుకోకుంటే వారి స్దానే వేరొకరికి ఎంఎల్ఏ అభ్యర్ధిత్వాన్ని ఇస్తామని,వారిని పక్కపెడతామని హెచ్చరించారు.సాధ్యమైనంత వరకు 151 అసెంబ్లీ స్దానాల్లో గతంలో గెలిచిన వారికే తిరిగి టిక్కెట్లు ఇవ్వాలనే లక్ష్యంతో పార్టీ ఉన్నందునవారు కుడా వారిపై ఉన్న నమ్మకాన్ని మరింత వృద్ధి చేసుకోవాలని స్పష్టం చేసారు.

# కవిత వివరణ

≫ 11,12,14,15వ తేదీలలో తాను హైదరాబాద్‌లో తన నివాసంలో అందుబాటులో ఉంటానని సిబికి సమాచారం అందించారు. దీనిపై స్పందించిన సిబిఐ ఈనెల 11న విచారణ జరిపేందుకు అంగీకరించింది. ఈనెల 11న ఉదయం 11 గంటలకు వాంగ్మూలం నమోదు చేస్తామని సిబిఐ అధికారులు కవితకు రిప్లై ఇచ్చారు. దీంతో ఆదివారం సిబిఐ అధికారులు బంజారాహిల్స్ రోడ్ నంబర్ 14లోని ఆమె నివాసంలో కవితను ప్రశ్నించనున్నారు.

**కవిత నివాసం వద్ద భారీగా ఫ్లెక్సీలు**

కవిత నివాసం వద్ద భారీగా ఫ్లెక్సీలు వెలిశాయి. రోడ్డుకు ఇరువైపుల హోర్డింగ్స్, బ్యానర్స్‌లను భారీ ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటు చేశారు. కవితను ఉద్దేశిస్తూ... 'డాటర్ ఆఫ్ ఫైటర్... విల్ నెవర్ ఫియర్' అని బ్యానర్లపై రాశారు. సిబిఐ విచారణలో తేలే విషయాలను బట్టి ఆమెను కేసులో ముద్దాయిగా చేర్చవచ్చునని తెలుస్తోంది.

# భారీగా కొలువులు

≫ ఉద్యోగ నియామకాలను చేపట్టాలని, అవసరమైన మేరకు నూతన కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కేబినెట్ ఆదేశించింది. అందుకోసం అదనపు నిధులను కూడా మంజూరు చేసింది. ఇందులో భాగంగా రోడ్లు భవనాల శాఖ చేసిన పలు ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అంతే కాకుండా అత్యవసర సమయాల్లోఅధికారులు స్వీయనిర్ణయంతో ప్రజావసరాలకు అనుగుణంగా పనులు చేపట్టేందుకు కేబినెట్ అవకాశం ఇచ్చింది. రోడ్లు భవనాల శాఖలో పెరిగిన పనికి అనుగుణంగాశాఖను పునర్వ్యవస్థీకరించేందుకు కేబినెట్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆర్అండ్‌బి శాఖలోని పలు విభాగాల్లో మొత్తం 472 అదనపు పోస్టులను కేబినెట్ మంజూరు చేసింది. ఇందులో కొత్తగా 3 చీఫ్ ఇంజనీర్ పోస్టులు,12 సూపరిండెంట్ ఇంజనీర్ పోస్టులు,13 ఎక్జిక్యూటీవ్ ఇంజనీర్ పోస్టులు,102 డీఈఈ పోస్టులు,163 అసిస్టెంట్ ఈఈ పోస్టులు, 28 డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులతో పాటు పలు టెక్నికల్, నాన్ టెక్నికల్ సిబ్బంది పోస్టులున్నాయి. ఇందుకు సంబంధించి నియామక ప్రక్రియ చేపట్టాలని రోడ్లు భవనాల శాఖను కేబినెట్ ఆదేశించింది. దీంతో పాటు సత్వరమే పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. పెరిగిన నూతన ఉద్యోగాలతో పాటు ఆర్ అండ్ బి శాఖలో పరిపాలన బాధ్యతల వికేంద్రీకరణకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా కార్యాలయాల నిర్మాణం, మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది.ఇందులో భాగంగా ఆర్అండ్‌బిశాఖలోని..రోడ్లు, భవనాలు, ఎలక్ట్రికల్,జాతీయ రహదారుల విభాగాల్లో.. 3చీఫ్ ఇంజనీర్ కార్యాలయాలు,10 సర్కిల్ కార్యాలయాలను, 13 డివిజన్ కార్యాలయాలను,79 సబ్ డివిజన్ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి శాఖను కేబినెట్ ఆదేశించింది.అదే సందర్భంలో రోడ్లు భవనాల శాఖను మరింత పటిష్ట పరిచేందుకు ప్రజావసరాల దృష్ట్యా పనులు చేపట్టేందుకు ఈ ఆర్థిక సంవత్సరానికి అదనంగా నిధులను కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది. ఇందులో భాగంగా.. కాలనుగుణంగా చేపట్టే రోడ్ల మరమ్మతు(పీరియాడిక్ రెన్యూవల్స్)ల కోసం, రూ.1865 కోట్లను మంజూరు చేసింది. వానలు,వరదలు తదితర ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా రోడ్లు తెగిపోవడం,కొట్టుకుపోవడం వంటి సందర్భాల్లో ప్రజా రవాణా సౌకర్యాన్ని మెరుగు పరిచే దిశగా తక్షణమే పనులు చేపట్టేందుకుగాను రూ.635 కోట్ల నిధులను కేటాయిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. డీఈఈ నుంచి పైస్థాయి సీఈ వరకు స్వతంత్ర నిర్ణయాధికారానికి కేబినెట్ ఆమోదించింది. డీఈఈకి వొక్క పనికి రూ.2లక్షలు(సంవత్సరానికి 25లక్షలు),ఈఈకి రూ. 25లక్షల వరకు(ఏడాదికిరూ.1.5కోట్లు),ఎస్ఈ పరిధిలో రూ.50లక్షలు (ఏడాదికి రూ.2 కోట్లు), సీఈ పరిధిలో రూ.1 కోటీ వరకు (సంవత్సరానికి రూ.3 కోట్ల వరకు) పనులు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అత్యవసర సమయాల్లో ఈ పనులను అవసరమైతే నామినేషన్ పద్ధతుల్లో చేపట్టేందుకు అధికారాలను కల్పించింది. ఇందుకోసం ఏడాదికి రూ.129 కోట్లు ఆర్ అండ్ బి శాఖ ఖర్చు చేసేందుకు కేబినెట్ అవకాశం కల్పించింది.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:10/12/22

DAY - SINGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 344357
2nd Prize Rs.7000/- 42733
3rd Prize Rs.3500/-
22031 30527 35004 44144 52588
58058 64875 66054 68104 83096
4th Prize Rs.200/-
0476 1185 2299 2398 2479 2502 6379
6753 7442 9442
5th Prize Rs.100/-
2641 2718 3138 5006 5310 5934 6134
6962 7561 7842
6th Prize Rs.50/-
0066 1607 3136 4554 6126 7778 9179
0704 1611 3183 4669 6191 7798 9305
0729 1623 3375 4732 6370 7995 9318
0747 1706 3420 4787 6417 8018 9451
0772 1781 3514 5034 6621 8192 9617
0885 1803 3936 5053 6654 8208 9661
1034 1935 4093 5064 6731 8239 9664
1132 1940 4121 5223 6755 8265 9775
1165 2127 4131 5245 6772 8388 9825
1197 2216 4200 5391 6907 8487 9889
1213 2684 4208 5482 7014 8538
1312 2828 4262 5844 7117 8718
1334 2863 4273 5977 7644 8753
1405 2907 4378 6098 7765 9102
1450 3059 4390 6104 7769 9176

DAY - KUIL SERIES Dr No:164
1st Prize Rs.100000/- 627893
2nd Prize Rs.7000/- 98084
3rd Prize Rs.3500/-
03834 09037 19974 25706 44844
62303 63755 76625 83429 88865
4th Prize Rs.200/-
0748 0980 2399 3735 5120 5822 6679
7000 7389 9173
5th Prize Rs.100/-
0402 2831 4806 5025 5054 5395 5680
5743 6851 8412
6th Prize Rs.50/-
0062 2232 3375 4840 6598 7665 8608
0092 2260 3630 4966 6716 7780 8781
0215 2306 3685 5045 6769 7879 8808
0398 2329 3807 5348 6839 8018 9079
0414 2403 3857 5458 6881 8086 9111
0487 2456 4006 5524 6947 8098 9175
0657 2620 4217 5583 7015 8194 9318
1045 2623 4334 5636 7051 8203 9651
1122 2825 4494 5783 7123 8307 9756
1200 2878 4553 5890 7279 8327 9988
1268 3020 4630 5895 7347 8406
1306 3049 4639 6018 7392 8407
1430 3155 4686 6084 7470 8445
1578 3297 4730 6393 7521 8531
1966 3325 4823 6472 7600 8594

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:10/12/22

DAY - ROSA SERIES Dr No:164
1st Prize Rs.100000/- 986986
2nd Prize Rs.7000/- 84910
3rd Prize Rs.3500/-
09996 20550 29375 33052 70787
71209 74008 86119 86852 97632
4th Prize Rs.200/-
0553 0798 1867 4135 4649 6728 6875
8440 8814 9430
5th Prize Rs.100/-
0457 1878 2914 3668 4208 4598 4625
5662 5896 8408
6th Prize Rs.50/-
0010 1452 2600 4134 6864 7860 9036
0133 1580 2944 4231 6941 7938 9121
0142 1818 3101 4305 6959 7960 9178
0202 1846 3114 4484 7330 7974 9281
0220 1863 3198 4688 7365 8015 9359
0495 1923 3218 4927 7398 8017 9376
0629 1954 3380 5077 7429 8138 9651
0782 2005 3420 5324 7450 8305 9758
0977 2021 3543 5603 7459 8375 9812
1063 2097 3798 5605 7485 8403 9995
1082 2267 3860 5623 7512 8480
1147 2294 3895 5732 7597 8653
1314 2314 3939 5871 7704 8700
1335 2381 4002 6246 7733 8859
1380 2525 4019 6318 7819 8992

DAY - DEER SERIES Dr No:164
1st Prize Rs.100000/- 448349
2nd Prize Rs.7000/- 78682
3rd Prize Rs.3500/-
16074 16767 21011 23637 28252
57796 67487 68388 86847 91265
4th Prize Rs.200/-
0254 0556 3263 4597 6807 6904 7161
7687 8442 9108
5th Prize Rs.100/-
1924 2128 2330 2972 4061 5935 6177
7124 7974 9576
6th Prize Rs.50/-
0014 1569 2915 4647 7020 8510 9332
0022 1582 2952 4731 7096 8579 9442
0247 1632 2960 5295 7183 8727 9444
0665 1788 2990 5497 7275 8770 9565
0704 1940 2992 5842 7293 8816 9595
0722 1964 3057 5897 7318 8824 9841
0758 1990 3269 6023 7440 8978 9844
0766 2099 3403 6129 7542 9024 9918
1032 2320 3459 6162 7625 9060 9932
1148 2367 3613 6456 7627 9073 9940
1301 2433 3770 6672 7875 9123
1307 2570 3780 6736 7991 9135
1328 2624 4168 6916 8070 9170
1475 2660 4258 6976 8198 9206
1491 2665 4628 6990 8500 9293

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:10/12/22

DAY - THANGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 825724
2nd Prize Rs.7000/- 14437
3rd Prize Rs.3500/-
05740 06814 17853 37481 44750
51947 52750 55042 68373 71669
4th Prize Rs.200/-
0042 0995 1818 1989 3047 3494 5626
6531 6878 8574
5th Prize Rs.100/-
0823 1013 3630 3933 5099 5345 6279
7667 9524 9967
6th Prize Rs.50/-
0041 1349 2929 4267 5981 7358 9160
0081 1458 2948 4305 6237 7430 9310
0135 1460 3076 4381 6260 7650 9328
0152 1604 3112 4386 6296 7715 9336
0167 1710 3122 4543 6511 7887 9343
0333 1745 3148 4649 6537 8002 9455
0345 1751 3221 4715 6539 8157 9809
0631 1764 3283 4742 6576 8191 9848
0679 1873 3461 4966 6648 8242 9870
0717 2037 3492 5213 6811 8390 9913
0722 2045 3766 5458 7043 8552
1053 2126 3796 5516 7097 8581
1084 2390 3993 5583 7098 8719
1118 2441 4099 5772 7120 8956
1251 2662 4129 5781 7134 9120

DAY - VAIRAM SERIES Dr No:23
1st Prize Rs.50000/- 226150
2nd Prize Rs.7000/- 35122
3rd Prize Rs.3500/-
06311 10902 20042 21643 38454
40702 62031 67839 82359 97027
4th Prize Rs.200/-
1185 2088 3879 5692 6341 7553 7813
8055 8175 8999
5th Prize Rs.100/-
1703 2018 2654 3814 4449 5403 6548
7042 7324 8244
6th Prize Rs.50/-
0001 1582 2762 4551 6133 7283 8516
0099 1758 2855 4597 6143 7377 8622
0107 1808 3017 4607 6253 7414 8687
0456 1813 3126 4754 6297 7460 8739
0581 1907 3253 4794 6310 7567 8867
0598 1945 3310 4880 6387 7594 9004
0621 2165 3688 4928 6639 7628 9319
0743 2215 3716 4980 6783 7933 9724
0821 2368 3768 5009 6947 8000 9900
1048 2377 3784 5141 7114 8018 9922
1119 2451 4051 5219 7166 8034
1143 2545 4301 5443 7188 8094
1341 2570 4302 5499 7195 8195
1407 2647 4529 5684 7209 8227
1550 2733 4531 6076 7249 8277

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:10/12/22

DAY - NALLANERAM SERIES Dr No:164
1st Prize Rs.50000/- 265783
2nd Prize Rs.7000/- 77735
3rd Prize Rs.3500/-
03611 18752 30604 32723 32916
51961 68672 69636 78276 94589
4th Prize Rs.200/-
0927 1621 1685 2437 2853 3437 6218
7396 8494 9878
5th Prize Rs.100/-
0005 0495 1409 2857 3660 5135 5924
6510 7625 8526
6th Prize Rs.50/-
0001 1460 3068 4325 5685 7543 9085
0352 1473 3206 4489 5878 7909 9178
0570 1648 3556 4510 6089 8036 9258
0670 1752 3701 4706 6092 8434 9354
0784 1929 3744 4714 6217 8448 9451
0799 1930 3830 4721 6470 8452 9549
0827 2326 3890 4929 6621 8678 9596
0830 2416 3929 5104 6940 8686 9624
0868 2505 3999 5114 6972 8714 9830
1235 2543 4078 5154 7025 8716 9856
1237 2643 4112 5198 7179 8843
1251 2660 4114 5369 7226 8884
1286 2685 4195 5379 7331 8921
1355 2924 4201 5586 7342 8971
1380 2972 4265 5650 7452 9032

DAY - MANI SERIES Dr No:23
1st Prize Rs.50000/- 724989
2nd Prize Rs.7000/- 83736
3rd Prize Rs.3500/-
03059 04082 12161 32922 38383
55068 63088 66552 84682 94611
4th Prize Rs.200/-
0897 2897 3339 4024 4961 5272 6320
6750 6999 9653
5th Prize Rs.100/-
0990 2238 4686 4787 4870 5402 6620
7315 9181 9947
6th Prize Rs.50/-
0444 1389 3331 4131 5898 7562 9422
0455 1554 3479 4143 5941 7769 9481
0493 1776 3508 4192 6046 7818 9581
0616 1814 3537 4194 6129 7847 9778
0636 1816 3598 4241 6195 7848 9795
0739 1961 3692 4337 6254 7883 9878
0791 2016 3694 4723 6621 8124 9879
1025 2086 3721 4852 6855 8196 9880
1067 2213 3847 5057 6947 8320 9894
1118 2281 3874 5172 6989 8720 9976
1239 2488 3913 5205 6995 8850
1262 2964 3945 5413 7100 8918
1284 2966 3965 5491 7313 9016
1330 3260 3980 5561 7318 9162
1376 3288 3997 5742 7329 9174

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:10/12/22

DAY - KUMARAN SERIES Dr No:164
1st Prize Rs.50000/- 465740
2nd Prize Rs.7000/- 32292
3rd Prize Rs.3500/-
08380 13508 18786 55760 65526
67380 68545 70190 83354 86719
4th Prize Rs.200/-
0519 0666 1714 3373 4596 7600 7807
7998 8343 9036
5th Prize Rs.100/-
0189 0464 0669 1808 2097 3105 4122
5621 7393 8072
6th Prize Rs.50/-
0117 1343 2975 4402 5787 7395 9066
0227 1468 3086 4424 5963 7417 9183
0262 1562 3183 4501 6050 7424 9417
0435 1787 3229 4562 6218 7783 9442
0713 1848 3341 4801 6260 7802 9770
0769 1914 3347 4882 6321 7866 9786
0814 2116 3396 4907 6630 8002 9820
0843 2197 3528 4934 6664 8041 9877
1036 2234 3696 4945 6711 8366 9926
1111 2356 3775 5047 6759 8446 9963
1202 2371 3938 5131 6887 8633
1231 2590 4026 5183 7106 8657
1293 2604 4116 5320 7119 8660
1320 2919 4258 5408 7125 8958
1332 2952 4319 5499 7263 8983

DAY - VISHNU SERIES Dr No:164
1st Prize Rs.50000/- 332862
2nd Prize Rs.7000/- 84538
3rd Prize Rs.3500/-
08137 10121 17475 26086 58625
59081 59356 60126 70265 71089
4th Prize Rs.200/-
0526 2354 2661 3436 5792 6834 7215
8308 9433 9782
5th Prize Rs.100/-
0837 1244 3286 3417 3959 4631 4855
6745 8472 8629
6th Prize Rs.50/-
0083 2063 3833 5194 6578 7786 9049
0096 2212 4209 5318 6697 7803 9069
0105 2300 4255 5354 6730 7856 9092
0196 2523 4300 5493 6768 7930 9221
0384 2865 4348 5572 6830 7964 9250
0429 2895 4411 5630 6860 8003 9336
0480 2897 4504 5732 6980 8180 9597
0715 3039 4513 5966 7017 8290 9960
0902 3061 4526 6103 7041 8380 9980
0939 3413 4553 6143 7050 8554 9991
0983 3499 4653 6193 7089 8675
1094 3642 4823 6367 7363 8699
1376 3729 4925 6458 7366 8745
1633 3749 5025 6486 7466 8875
1965 3822 5189 6493 7557 9023

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:10/12/22

SWARNALAXMI SERIES Dr No:164
1st Prize Rs.50000/- 719128
2nd Prize Rs.7000/- 87810
3rd Prize Rs.3500/-
19666 21553 32119 43434 54523
65322 76303 87220 98306 98540
4th Prize Rs.200/-
0624 0918 2917 2998 4817 5210 7200
7809 7948 7949
5th Prize Rs.100/-
0122 0275 0950 1766 4162 4526 4865
4959 8084 8236
6th Prize Rs.50/-
0009 0662 1982 3657 5298 6896 8644
0180 0734 2000 3891 5442 7146 8738
0182 0813 2207 4138 5539 7194 8740
0237 0971 2225 4183 5560 7234 8795
0258 1010 2293 4297 5674 7276 8825
0302 1099 2532 4534 5820 7517 9007
0365 1104 2583 4555 5858 7785 9446
0375 1238 3112 4593 6039 7924 9469
0438 1255 3132 4678 6118 8090 9600
0446 1457 3134 4842 6283 8281 9659
0501 1497 3196 4888 6350 8285
0537 1759 3204 5007 6356 8351
0621 1789 3232 5089 6467 8368
0643 1837 3432 5133 6793 8377
0657 1850 3556 5134 6874 8516

DAY - LION SERIES Dr No:23
1st Prize Rs.50000/- 831297
2nd Prize Rs.7000/- 42311
3rd Prize Rs.3500/-
18645 29739 31596 42990 47589
53513 64332 64975 75362 86725
4th Prize Rs.200/-
0592 1488 2125 3649 5825 7774 7896
8215 9065 9789
5th Prize Rs.100/-
0854 3452 3804 4698 4983 5609 5629
6598 6774 9957
6th Prize Rs.50/-
0090 1904 2783 4342 5316 6870 8556
0148 1952 2971 4504 5495 6922 8589
0219 2108 3207 4509 5526 7056 8654
0353 2163 3211 4619 5537 7228 8718
0463 2253 3235 4653 5599 7373 8807
0483 2390 3239 4671 5602 7426 8869
0596 2411 3570 4804 5650 7514 8903
0720 2459 3590 4814 5698 7597 9124
0870 2462 3643 4835 5901 7651 9296
0918 2552 3675 4842 6360 8072 9912
0994 2562 3925 4947 6386 8087
1197 2597 3930 5063 6414 8141
1536 2625 4062 5140 6416 8162
1614 2703 4177 5199 6464 8288
1652 2704 4252 5281 6793 8479

## ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహించిన ఘనపూర్ విద్యార్థి




ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌పై త్రివర్ణ పతాకంతో బిజ్జారం ప్రవీణ్‌కుమార్

**కుల్కచర్ల డిసెంబరు 10, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామానికి చెందిన బిజ్జారం ప్రవీణ్‌కుమార్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహించి భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడిస్తున్నాడు. మారుమూల ఘనపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్ నంచర్లలోని పల్లవి ఐటిఐ కళాశాలలో ప్రథమ పంవత్సరం చదువుతున్నాడు. పాఠశాల స్థాయి నుండే ట్రెక్కింగ్‌పై మక్కువతో శిక్షణ తీసుకుని కిలిమంజారో వంటి పర్వతాలను అధిరోహించి ఔరా అనిపించాడు. పేద కుటుంబం కావడంతో ఒంట్లో శక్తి ఉన్నా ఆర్థిక శక్తి లేదని ఇప్పటికీ దాతల సహాయంతో పర్వతాలను అధిరోహించి ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహిం చడమే జీవిత లక్ష్యమని అన్నాడు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహించాక మువ్వన్నెల జండాతో దిగిన ఫొటోలు వైరల్‌గా మారాయి. ప్రవీణ్‌ను ప్రభుత్వం దత్తత తీసుకుని ప్రోత్సహిస్తే మరిన్ని అద్భుతాలు చేయగలడని పలువురు పెద్దలు, నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మూడేళ్లలో 1,673 రైతు ఆత్మహత్యలు

### కేంద్రం వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 10:** గత మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో రైతుల ఆత్మహత్యలు పెరిగాయని, తెలంగాణలో తగ్గుముఖం పట్టాయని కేంద్ర వ్యవ సాయ శాఖ పార్లమెంట్‌లో తెలిపింది. 2019 నుంచి 2021 వరకు తెలుగు రాష్ట్రాల్లో 2,982 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్టు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్రసింగ్‌తోమర్ రాజ్యసభలో వెల్లడించారు. 2021 జాతీయ నేర రికార్డుల బ్యూరో ఇచ్చిన నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 1,673 మంది రైతులు మృత్యువాత పడగా, తెలం గాణలో 1,309 మంది తనువు చాలించినట్లు కేంద్రం పేర్కొంది. దేశంలో అత్యధికంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ తెలిపింది. రాజ్యసభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి ఈ మేరకు లిఖితపూర్వక సమాధాన మిచ్చారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో రైతుల ఆత్మహత్యలు తగ్గుముఖం పట్టగా, మహారాష్ట్ర, కర్ణాటక, ఎపి, తెలంగాణలోనే రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని తెలిపింది. 2017లో 375 మంది, 2018లో 365 మంది రైతులు ఆత్మహత్య చేసుకోగా, జగన్ సిఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత 2019లో 628 మంది, 2020లో 564 మంది, 2021లో 481 మంది రైతుల ఆత్మహత్యలు చేసుకున్నారని కేంద్రం వెల్లడించింది. 2017, 2018 సంవత్సరాలతో పోల్చితే తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు తగ్గినట్లు కేంద్రం తెలిపింది. 2017లో తెలం గాణలో 846 మంది రైతులు ఆత్మహత్య చేసుకోగా 2021 నాటికి ఆ సంఖ్య 352కు తగ్గిందని పేర్కొంది. దక్షిణ భారతంలో అధిక ఆత్మహత్యలు నమోదవుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. కర్ణాటక మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల్లో ఈ సంఖ్య గణనీయంగా తగ్గుతోందని కేంద్రం తెలిపింది.

## కిసాన్ క్రెడిట్ కార్డులు ఇక డిజిటలైజ్

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రుణాల మంజూరు వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని రిజర్వ్ బ్యాంక్ నిర్ణయించింది. ఇందుకుగాను రైతాంగానికి మంజూరు చేసిన కిసాన్ క్రెడిట్ కార్డులను ఇక డిజిటలైజ్ చేయనుంది. ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టింది. తద్వారా వచ్చిన ఫలితాల ఆధారంగా దేశవ్యాప్తంగా ఉన్న కిసాన్ క్రెడిట్ కార్డ్‌లను డిజిటలైజేషన్ చేయనున్నట్లు వెల్లడించింది. తద్వారా రుణ ప్రక్రియని మరింత సమర్థవంతంగా చేయడం దీని లక్ష్యంగా పేర్కొంది. అలాగే రైతుల వ్యయాన్ని సైతం తగ్గించడంలో సహాయపడుతుందని భావిస్తోంది.

రుణం కోసం దరఖాస్తు ప్రక్రియ నుండి ఆ మొత్తాన్ని పంపిణీ చేసేందుకు పట్టే సమయం గణనీయంగా తగ్గుతుందని పేర్కొంది. రైతులకు వ్యవసాయ రుణాల మంజూరు నాలుగు వారాల సమయం నుండి రెండు వారాలకు తగ్గించవచ్చని తెలియచేసింది. ప్రధానంగా అధిక వడ్డీలకు వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉత్పన్నమైంది. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు, అనుబంధ పరిశ్రమల విషయంలో ఆర్థిక అవసరాలను తీర్చడం వల్ల రైతాంగాన్ని ఆదుకోవచ్చని ఆర్‌బిఐ వెల్లడించింది.

# ఉపాధితో కూడిన విద్యకై ఐక్యంగా ఉద్యమం

- జాతీయ విద్యా విధానం-2020ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం
- 13 నుంచి 16 వరకు జాతీయ 17వ మహాసభలు
- ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మయూక్ బిస్వాస్

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ఉపాధితో కూడిన విద్యకై ఐక్యంగా ఉద్యమించనున్నట్టు భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి మయూక్ బిస్వాస్ స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ రూపొందించిన జాతీయ విద్యా విధానం-2020ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. ప్రత్యామ్నాయ విద్యావిధానాన్ని రూపొందించనున్నట్టు చెప్పారు. ఈ నెల 13 నుంచి 16 వరకు హైదరాబాద్‌లో ఎస్ఎఫ్ఐ జాతీయ 17వ మహాసభలను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షుడు దీనిత్ డెంటా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, మహాసభల నిర్వహణ కమిటీ నాయకులు ఎండి జావీద్, తాటికొండ రవి, అశోక్, అనూషతో కలిసి శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మీడియాకు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్టు మయూక్ బిస్వాస్ తెలిపారు. అయితే గతంలో ఉమ్మడి రాష్ట్రంలోనూ హైదరబాద్‌లో ఒకసారి నిర్వహించామని గుర్తుచేశారు. ఈ నెల 13 నుంచి 16 వరకు హైదరాబాద్‌లోని పోరాటాల చరిత్ర ఉన్న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మహాసభలను అందరి విద్య, అందరికి ఉపాధి.. ఐక్యంగా అందరూ అనే నినాదంతో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం త్రీ సీలతో ముందుకు సాగుతోందని విమర్శించారు. సెంట్రలైజేషన్(సీ), కమర్షలైజేషన్(సీ), కమ్యూనలైజేషన్(సీ)తో ముందుకు సాగుతోందన్నారు. మైనారిటీ విద్యార్థులకు రీసెర్చ్ కోసం మౌలానా ఆజాద్ పేరుతో ఇస్తున్న స్కాలర్‌షిప్‌ను సైతం బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిందని మయూక్ మండిపడ్డారు. మహాసభల సందర్భంగా ప్రారంభరోజున (డిసెంబర్ 13న) బహిరంగసభను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ బహిరంగ సభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు.




750 మంది ప్రతినిధులతో మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతినిధుల సెషన్‌ను తమిళనాడు హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రు ప్రారంభిస్తారని చెప్పారు. మహాసభల్లో జాతీయ విద్యావిధానం-2020 వ్యతిరేకించడమే కాకుండా ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని రూపొందించనున్నట్టు మయూక్ బిస్వాస్ స్పష్టం చేశారు. మహాసభల్లో రూపొందించిన ప్రత్యామ్నా విద్యా విధానాన్ని విద్యార్థుల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం విద్యార్థి సంఘం ఎన్నికలు లేవని.. వాటిని నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో నాణ్యమైన విద్య అందిరికీ అందాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ విద్యారంగాన్ని కేంద్రం నిర్లక్ష్యానికి గురి చేస్తోందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే జాతీయ విద్యా విధానం-2020ని రూపొందించిందని మండి పడ్డారు. విద్యను కేంద్రీకరణ చేయడానికి కేంద్రం కుట్ర చేస్తోందన్నారు.

750 మంది దేశీయ ప్రతినిధులతోపాటు 7 దేశాల నుంచి విదేశీ విద్యార్థి ప్రతినిధులు మహాసభల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రభుత్వాలు విద్యకు బడ్జెట్‌లో 30 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు యూనివర్సిటీలను రద్దు చేయాలని.. ఇకపై ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు ఇవ్వొద్దని వారు డిమాండ్ చేశారు.

# సిటీలో ఫార్ములా-3 కార్‌రేస్ ఎఫెక్ట్

## సచివాలయం, ట్యాంక్‌బండ్, లకిడికాపూల్ పరిసరాల్లో ట్రాఫిక్‌జాం

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** నగర వాసులకు వినూత్న అనుభూతులు తీసుకువచ్చిన ఫార్ములా-3 కార్ రేస్ శనివారం నాడు సచివాలయంతోపాటు దాని పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ జాంకు దారితీసింది. ఈ రేస్ కారణంగా నెక్లెస్ రోడ్, సంజీవయ్య పార్క్ మార్గం, ఎన్టీఆర్ ఫ్లై ఓవర్ మార్గాన్ని ఇప్పటికే పూర్తిగా మూసివేయగా వీటికి అనుబంధంగా వున్న మార్గాలలో సైతం వాహనాల రాకపోకలను నిషేధించడం తెలిసిందే. గురు, శుక్రవారాల్లో ఫార్ములా-3 రేస్ కోసం ఎంపిక చేసిన మార్గాలలో రహదారుల నిర్మాణం జరగగా శనివారం మధ్యాహ్నం నాడు కార్ల రేస్ ప్రాక్టీస్ సెషన్ సాగింది. ఈ కార్ల రేస్ చూపరులకు అంతర్జాతీయ స్థాయిలో అన్నట్లుగా సాగింది. గత నెల 19, 20వ తేదీల్లో జరిగిన పోటీల తరహాలోనే శనివారం నాడు ఈ పోటీలు సాగాయి. ఆదివారం కూడా జరగనున్నాయి.



హైదరాబాద్‌లో ఈ తరహా కార్ల రేస్ జరగడం ఇది రెండవసారి కావడంతో దీనిని వీక్షించేందుకు వచ్చిన సందర్శకులకు మంచి వినోదంతోపాటు ఆహ్లాదాన్ని పంచింది. బుద్ధభవన్ నుంచి సాగిన ఈ రేస్ సంజీవయ్య పార్క్, నెక్లెస్‌రోడ్ మీదుగా తెలుగుతల్లి జంక్షన్ వరకు చేరుకుని అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో అదే మార్గంలో సాగింది. ఫార్ములా-3 రేస్ జోరుగానే సాగడం, ఈ రేస్ సాఫీగా సాగేందుకు పోలీసు, పౌర విభాగాలు భారీగానే ఏర్పాట్లు చేసినా దీని కారణంగా సచివాలయంతో పాటు దాని పరిసరాలలో శ నివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది.

ఫార్ములా-3 రేస్ కారణంగా నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ ఫ్లై ఓవర్ మార్గాలతో పాటు తెలుగుతల్లి జంక్షన్ మార్గాన్ని కూడా మూసివేయడంతో వాహనదారులు నానా అవస్థలు పడ్డారు. దీని ప్రభావంగా నగరంలోని ప్రధాన మార్గాలలో ఒకటైన అఫ్జల్‌గంజ్, సనత్‌నగర్ మార్గం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు వాహనాలతో క్రిక్కిరిసి పోయింది.

ఇదే సమయంలో మాసాబ్ ట్యాంక్ నుంచి లకిడి కాపూల్, తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మార్గం, బషీర్‌బాగ్, లిబర్టి మార్గం, పంజాగుట్ట, బంజారాహిల్స్, మొహదీ పట్నం, జూబ్లీహిల్స్ మార్గాలలోనూ భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ట్రాఫిక్ జాం సమయంలో వాహనాలు అడుగు ముందుకు వేసేందుకు ఐదు నిమిషాలు పట్టిందంటే అతిశయోక్తి కాదు.

ముఖ్యంగా లకిడికాపూల్ కూడలి, రవీంద్రభారతి, ఇక్బాల్ మినార్ కూడలి, ఖైరతాబాద్ జంక్షన్‌లలో వాహనాలు క్రిక్కిరిసి పోయాయి. ట్రాఫిక్ ఆంక్షల గురించి ముందుగా తెలిసిన వారు వేరే మార్గాలలో వెళ్లగా ఈ విషయం తెలియనివారు, తప్పనిసరిగా ఇదే మార్గాలలోనే వెళ్లాల్సిన వారు ట్రాఫిక్ జాంలో ఇరుక్కుని నరకయాతన అనుభవించారు. కాగా కార్ల రేస్ ఆదివారం కూడా జరగనుండడంతో ట్రాఫిక్ జాం ఇంకో రోజు కూడా వుండ నుంది.

ఈ విషయంలో వాహనదారులకు పోలీసులు ముందుగానే సమాచారం ఇచ్చినా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకునే విషయంలో వాహనదారులు కొంత గందరగోళానికి గురై ఇక్కట్ల పాలయ్యారు.

# కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణకు ఆటంకాలు ఉండొద్దు

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్స్ క్రమబద్ధీకరణ ప్రక్రియకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా వేగవంతంగా ప్రక్రియను పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ (టీఎస టీసీసీ ఎల్ఏ)-475 ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. క్రమబద్ధీ కరణకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా త్వరగా జరిగేలా చూడాలని కోరుతూ కాంట్రాక్ట్ లెక్చరర్లు గజ్వేల్ నుంచి కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి గుడి వరకు సంకల్ప ఆశీస్సుల యాత్రను శనివారం ప్రారంభించారు. ఈ యాత్ర సోమవారం వెంకటేశ్వర స్వామి గుడికి చేరుకోవడంతో ముగుస్తుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి రమణా రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ తెలిపారు. శనివారం ప్రారంభమైన సంకల్ప ఆశీస్సుల యాత్రలో నాయకులు వి శ్రీనివాస్, పడాల జగన్నాథం, బి ప్రవీణ్‌కుమార్, సంగీత, సాయిలు, ఉదయ్ భాస్కర్, సునీల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు, లెక్చరర్ల బాధనలనను ప్రత్యక్షంగా చూసిన ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనస్సుతో 2016లో జీవో నంబర్ 16 ప్రకారం క్రమబద్ధీకరణకు రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్‌ఉద్యోగులు, లెక్చరర్లను క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కానీ అనివార్య కారణాల వల్ల క్రమబద్ధీకరణ ఇంత వరకు జరగలేదని.. క్రమబద్ధీకరణకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా త్వరగా క్రమబద్ధీకరణ జరగాలని సీఎం కేసీఆర్ ఇష్టదైవమైన నోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుతూ సంకల్ప ఆశీస్సుల యాత్రను ప్రారంభించినట్టు సురేష్ తెలిపారు. శని, ఆదివారాలు యాత్ర కొనసాగించి సోమవారం(డిసెంబర్ 12)న కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకోనున్నట్టు వారు తెలిపారు. క్రమబద్ధీకరణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5 వేల మంది కాంట్రాక్ట్ లెక్చరర్స్ ఎదురు చూస్తున్నారని తెలిపారు. క్రమబద్ధీకరణ జరిగితే వారి కుటుంబాలోలన వెలుగులు నిండుతాయని అన్నారు.

> గజ్వేల్ నుంచి కోనాయిపల్లి వెంకటేశ్వరస్వామి గుడి వరకు సంకల్ప ఆశీస్సుల యాత్ర
>
> తెలంగాణ ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్ల అసోసియేషన్

## సంక్రాంతికి 4,233 ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని 4,433 ప్రత్యక బస్సులను నడపాలని తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ) నిర్ణయించింది. ఈ మేరకు ట్విట్టర్‌లో వీటి వివరాలను పోస్ట్ చేశారు. జనవరి 7వ తేదీ నుండి 15వ తేదీ వరకూ ఈ ప్రత్యేక బస్సులు నడవనున్నాయి. వీటిలో 585 బస్సు సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ కల్పించారు. గత ఏడాదితో పోలిస్తే రానున్న సంక్రాంతికి 10 శాతం బస్సులను అదనంగా నడుపుతున్నట్లయింది. ఈ ప్రత్యేక సర్వీసులకు సంబంధించి అమలాపురానికి 125, కాకినాడకు 117, కందుకూరుకు 83, విశాఖపట్నంకు 65, పోలవరానికి 51, రాజమండ్రికి 40 బస్సులను నడపనున్నారు.

## రజాకార్లకు వ్యతిరేకంగా మాట్లాడే బిజెపిలోని కుటుంబసభ్యులు ఎవరైనా త్యాగాలు చేశారా?

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార:** రజాకార్లకు వ్యతిరేకంగా మాట్లాడే బిజెపి వాళ్ల కుటుంబ సభ్యులు ఎవరైనా త్యాగాలు చేశారా? అంటూ టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ ప్రశ్నించారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి హైదరాబాద్ రాష్ట్ర పరిధిలో మల్లిఖార్జున ఖర్గే నివాసం ఉండి నేడు ఏఐసిసి అధ్యక్షులు కావడం చాలా సంతోషం అన్నారు. మల్లిఖార్జున ఖర్గే కుటుంబ ఎన్నో తాగ్యాలు చేసింది. రజాకార్ల దాష్టికంలో ఆయన ఇంటిని దహనం చేసిన సంఘటనలో ఖర్గే తల్లి, సోదరి అగ్నికి ఆహుతి అయ్యారన్నారు. అయినప్పటికీ ఖర్గే కుటుంబం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ఖర్గే కుటుంబ త్యాగాల గురించి నేటి తరానికి వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులపై ఉందన్నారు.

## మార్కెట్లోకి కొత్త వంగడాలు

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార:** రాష్ట్రంలో కొత్తగా వరి, నువ్వు రకాలకు సంబంధించి మూడు వంగడాలు మార్కెట్‌లో విడుదలయ్యాయి. జగిత్యాల పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో రూపొందించిన జేసీఎస్ 3202 నువ్వు రకం, పెద్దపల్లి జిల్లా కూనారం వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో రూపొందించిన కేఎన్ఎం 7048 (తెలంగాణ రైస్ -6), కేఎన్ఎం 6965 (తెలంగాణ రైస్ 7) రకాలను భారత వ్యవసాయ పరిశోధన మండలి గుర్తించి వాటిని నోటిఫై చేసింది. వరిలో ఈ రెండు రకాలు దొడ్డు గింజ కలిగి ఉండగా, నువ్వు రకం అధిక దిగుబడిని ఇస్తుందని శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది. వీటితోపాటు పొలాస పరిశోధన కేంద్రంలో రూపొందించిన జేసీఎస్ 1020 నువ్వు రకాన్ని రైతులకు అందుబాటులో తీసుకొచ్చింది.

## జహీరాబాద్ హోటల్‌లో ఫుడ్‌పాయిజన్

### 18 మందికి అస్వస్థత... ఇద్దరికి సీరియస్

**జహీరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** జహీరాబాద్ పట్టణంలోఇ ఓ బిర్యానీ హోటల్లో కలుషిత ఆహారం(బిర్యాని) త్ని 20 మందికి ఫుడ్‌పాయిజన్ అయి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఫుడ్‌పాయిజన్ గురైనవారు స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అందులో ఇద్దరి పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. ఇందులో చిన్నారులు కూడా ఉన్నారు. గురువారం సాయంత్రం బిర్యాని తిన్నవారందరూ శుక్రవారం రోజంతా వాంతులు, విరేచనాలకు



వివరాలు వెల్లడిస్తున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ధర్మేందర్, ఎస్ఐ శ్రీకాంత్

గురవడంతో వారంతా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్నవారిలో నలుగురి పరిస్థితి మెరుగుకావడంతో వారిని డిశ్చార్జ్ చేశామని, మిగతావారి పరిస్థితి నిలకడగా ఉందని డ్యూటీ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఫుడ్‌పాయిజన్ విషయం తెలుసుకున్న జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ధర్మేందర్ జహీరాబాద్‌కు చేరుకుని పట్టణ ఎస్ఐ శ్రీకాంత్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజకుమార్‌తో కలిసి హోటల్‌కు చేరుకుని బిర్యాని, ఇతర వంటకాలను, సామగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా బిర్యాని, వంటకాల శాంపిల్స్‌ను తీసుకుని పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపిస్తామని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ధర్మేందర్ తెలిపారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి హోటల్‌ను సీజ్ చేశామని చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, పరిశుభ్రంగా లేనందున హోటల్ నిర్వాహకులకు రూ. 15 వేలు జరిమానా విధించినట్లు మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్ తెలిపారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-9

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 10:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 9 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,191 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4312మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,81,69,205మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,012మంది కోలుకోగా (99.50శాతం) శనివారం 7 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 68కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో6 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# కెసిఆర్‌ది ఆబ్కారీ సర్కార్



ప్రజాసంగ్రామ యాత్రలో మాట్లాడుతున్న బండి సంజయ్‌కుమార్

- బిజెపితో కలిసిరండి.. ప్రగతిభవన్ బద్దలు కొడదాం: ఎంపి బండి సంజయ్
- రజాకార్లను తరిమికొట్టేందుకే ప్రజాసంగ్రామ యాత్ర

**కోరుట్ల, ప్రభాతవార్త :** ఎమ్మెల్యేల్లారా మీలో తెలంగాణ రక్తం ప్రవహిస్తే మాతో కలిసి రండి ప్రగతిభవన్ బద్ధలు కొడుదామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. 5వ విడత ప్రజాసంగ్రామ యాత్ర కోరుట్ల మండలంలో ముగించుకొని కోరుట్ల చేరుకోగా పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మంగళహారులతో ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక కార్గిల్ చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ వరకు పాదయాత్రతో వచ్చి స్థానిక కొత్త బస్టాండ్ ప్రాంతంలో ప్రసంగించారు. గత 4ఏళ్లలో నోటిఫికేషన్లు ఇవ్వడమే తప్పా ఒక్క ఉద్యోగాన్ని భర్తీ చేయడం చేతగాని దద్దమ్మ కేసీఆర్ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా సబ్సిడీలన్ని బంద్ చేసి రైతుల ఉసురు తీసుకుంటున్నార్నారు. లక్ష కోట్ల దొంగ సారా దందా, పత్తాల దందాలతో కేసీఆర్ బిడ్డ రాష్ట్రం పరువు తీశారన్నారు. దొంగసారా, క్యాసనో దందా స్కాంలు చేసిన కేసీఆర్ బిడ్డను ఎందుకు అరెస్ట్ చేయకూడదన్నారు. కేసీఆర్ పాలనలో కుల వృత్తులన్నీ ధ్వంసమయ్యాయని, ఒక వర్గం వారే నిర్వహిస్తున్నారన్నారు. కరోన సమయంలో గల్ఫ్ నుండి హిందూ యువకులను తరలించి ఒక్కొక్కరికి రూ. 15నుండి 20వేలు వసూలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఒక వర్గం వారికి ఉచితంగా బాదం, పిస్తాలు పెట్టి పోషించారన్నారు. టీఆర్ఎస్ ఎమెమ్మేల్యేలో ఎంతో మంది ఎమెమ్మెల్లేకు సీయం అయ్యే అర్హత ఉన్నప్పటికీ కేసీఆర్ మాత్రం తన కొడుకును సీయం చేసేందుకు సిద్ధమై వారందరినీ అవమానపరస్తున్నార్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్య అందించడంతో పాటూ ఇల్లు లేని పేదలందరికీ పక్కా ఇండ్లు కట్టిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ, మాజీ ఎమెమ్మేల్యే యెండాల లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు సురభి నవీన్, జెఎన్.వెంకట్, సునీతలతో పాటూ బీజేపీ ప్రజాప్రతినిధులు నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే పేదోళ్ల రాజ్యం తీసుకువస్తాం

కోరుట్ల రూరల్ : బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు విచ్చేసిన ఇతర రాష్ట్రాల నేతలంతా ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ గాళ్లేనని, బీజేపీకి అవకాశం ఇస్తే పేదోళ్ల రాజ్యం తీసుకువస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ అన్నారు. 5వ విడుత ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా శనివారం కోరుట్ల మండలంలోని యూసుఫ్‌నగర్, అయిలాపూర్, కిసాన్‌రావుపల్లె, కోరుట్ల పట్టణంతో పాటూ వెంకటాపూర్‌లో ఎంపీ సంజయ్ పాదయాత్ర సుమారు 13.5కిలోమీటర్లు కొనసాగింది. శుక్రవారం రాత్రి యూసుఫ్‌నగర్‌లో బస ఏర్పాటు చేయగా ఉదయం నుండి రాత్రి వరకు పాదయాత్ర కొనసాగి వెంకటాపూర్ వరకు చేరుకోగా వెంకటాపూర్ సభ ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ఆవిర్భావ కార్యక్రమం టీఆర్ఎస్ సంతాప సభల ఉందని ఎద్దేవా చేశారు. లక్ష కోటల దొంగసారా దందా చేసి కేసీఆర్ బిడ్డను చూసి దేశమంతా నవ్వుతుందని, తెలంగాణ ఆడబిడ్డలు తలదించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. బిడ్డను అరెస్ట చేస్తారనే భయంతో తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి లబ్దిపొందుతున్నారన్నారు. తెలంగాణలో కేసీఆర్ చెల్లఇన రూపాయని, ఆయన ముఖం చేసి ఓట్లేసే రోజులు పోయాయన్నారు. మండలంలోని అయిలాపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాడని, కేసీఆర్ దేశ పర్యటనల పేరుతో అటేపోతాడన్నారు. గత సంవత్సరం నుండి పేదోళ్ల కష్టాలు, బాధలు తెలుసుకునేందుకు ఈ పాదయాత్ర చేస్తున్నానని, పాదయాత్రలో తెలుసుకున్న అంశాలను బీజేపీ మానిఫెస్టోలో పెడుతామన్నారు. వేములవాడ ఆలయానికి రూ. 100కోట్లు, బాసరకు రూ. 120కోట్లు ప్రకటించిన కేసీఆర్ ఒక్క రూపాయి అయినా విడుదల చేశారని, ఇప్పుడు కొండగట్టుకు రూ. 100కోట్లు అనడం హాస్యాస్పదమన్నారు. కొండగట్టుకు ఇంతవరకు పోనీ కేసీఆర్ అక్కడే కూర్చి వేసుకొని 100కోట్ల పనులు చేయిస్తాడని ప్రశ్నించరు. కేసీఆర్ సభకు గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను తరలించడంతో పాటూ వారితో కూర్చీలు మోయించడం సహా పనులు చేయించారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని రూ.5లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేశారని, పంజాబ్‌లో రైతులకు కేసీఆర్ ఇచ్చి చెక్కులు చెల్లని పరిస్థితిదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని, ప్రధాని మోదీ ఇస్తున్న నిధులతో కేసీఆర్ తన ఫోటో పెట్టుకొని ప్రచారం చేసుకుంటున్నాడన్నారు. దళితబంధు, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి ఇవ్వడానికి మాత్రం పైసలుండవని, దోచుకోవడానికి పైసలుంటాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతంత మాత్రంగానే రబీసాగు

తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశవ్యాప్తంగా రబీ (యాసంగి) సాగు ఆలస్యమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. సీజను ప్రారంభమై నెల రోజులు అయినా ఇంకా స్పీడందుకోలేదు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఖరీఫ్ (వానాకాలం) పంటల వసూళ్లలో జరుగుతున్న ఎనలేని జాప్యం కారణంగా రబీ సాగుకు రైతులు సమాయత్తం కాలేని నిస్సాహాయ పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఖరీఫ్ కోతలు పూర్తవ్వాలంటే ఈ నెలాఖరు వరకూ సాధ్యం అయ్యేలా కనిపించడం లేదు. దీనికి తగినట్లుగా కొన్ని చోట్ల అధిక వర్షాలు,మరికొన్ని చోట్ల లోటువర్షపాతం వెరసి ఖరీఫ్ పంటల కోతలు, మార్కెటింగ్‌కు అంతరాయం ఏర్పడుతుండగా, రబీనాట్లకు అవాంతరాలు ఎదురవుతున్నాయి.ప్రస్తుతపరిస్థితుల్లోవివిధ ప్రాంతాల్లో నారు మడులు పూర్తయ్యే సరికే ఈ నెలాఖరు అయ్యే వీలుంది.దీంతో జనవరి నెలాఖరుకు గాని రబీ నాట్లు పూర్తయ్యే అవకాశాలు లేవనేది స్పష్టమవుతోంది. మరోపక్క కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు, దీనికి తగినట్లుగా కొనుగోలు కేంద్రాల్లో కోతల ఫలితంగా వ్యవసాయ పంటలనిమిత్తం రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రానిదుస్థితి నెలకొంది. ఏటా పెట్టుబడులు పెరుగుతున్నా, మద్దతు ధరలు మాత్రం ఆ మేరకు పెరగడం లేదు. కేంద్ర ధరల నిర్ణయక కమిటీ ఆధ్వర్యంలోఅంతంత మాత్రంగా పెంచి మద్దతు ధరలను ప్రకటిస్తున్నాతక్కువ పెట్టుబడి పెడుతున్న రాష్ట్రాలను పరిగణలోకి తీసుకోవడం విచిత్రం. ఇక కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు గిట్టుబాటుకాని నేపథ్యంలో ఆయారాష్ట్ర ప్రభుత్వాలుదానికి అదనంగా మరికొంత మొత్తాన్ని ప్రకటించడం సర్వసాధారణం.కర్ణాటక,తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అక్కడి ప్రభుతాలు కేంద్రం ప్రకటించే మద్దతు ధరలకు అదనంగా క్వింటాకు రూ.500నుండిరూ.800 వరకూ భరిస్తూ రైతులకు నష్టంలేకుండా సహాయం చేస్తున్నాయి.అయితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రం రెండు ప్రభుత్వాలు అటువంటి అదనపు ఆర్థిక సాయాన్ని చేయకుండా చోద్యం చూస్తున్నాయి.

**సిహెచ్ వి వి రఘుబాబు**

ప్రస్తుత రబీ సీజనులో దేశ వ్యాప్తంగా సాగు ఇంకా ఊపందుకోలేదు. సీజన్ ప్రారంభమై నెల దాటినా ఇంకా ముందుకు సాగడం లేదు. రబీ సాగుకు కేంద్ర రాష్ట్రాలు అరకొరగానే ఏర్పాట్లు చేయడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుత 2022-23 రబీలో విత్తనాలను యధావిధిగా పంపిణీ చేయడమే కాకుండా రాష్ట్రాల్లోని వర్షపాత లోటు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడానికి పప్పు ధాన్యాలు, నూనెగింజల విత్తన మినీ కిట్లను నేషనల్ సీడ్ కార్పొరేషన్, నాఫెడ్ వంటి సంస్థల ద్వారా కేంద్రం అందిస్తోంది. రబీలో ప్రత్యేక కార్యక్రమంగా 18 రాష్ట్రాల్లోని 301 జిల్లాల్లో రూ.50.41 కోట్ల విలువ చేసే 26,53,183 రాప్సీడ్, అవాలు మినీకిట్లను ప్రంపిణీ చేపట్టింది. ఖరీఫ్‌లో వర్షపాతం తక్కువ,లోటు ఉన్న బీహార్, ఉత్తరప్రదేశ్,జార్ఖండ్‌తో పాటు, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాలకు పప్పుధాన్యాలు, నూనెగింజల విత్తన మినీకిట్‌లను పంపిణీ చేసింది. తెలంగాణ,తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాల కోసం రబీకి వేరుశెనగ వంటి నూనెగింజలు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్‌లో అవిసె గింజలు, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణల్లో కుసుమ, సోయాబీన్ వంటి చిన్న నూనెగింజలను పంపిణీ చేసింది. మద్దతు ధరల విషయానికి వస్తే రబీ సీజనులో ఎంఎస్పీని కేంద్రం పెంచింది. గోధుమలు,ఆవాలు, శనగలు, మసూర్, బార్లీ, కుసుమ పంటలకు రూ.200 నుండి రూ.500 వరకూ పెంచింది. అలాగే 2022-23 పంట కాలంలో 180.18 లక్షల టన్నుల యూరియా, 55.38 లక్షల టన్నుల డీఏపీ, 14.35 లక్షల టన్నుల ఎంఒపి, 56.97 లక్షల టన్నుల ఎన్‌పికె, 33.64 లక్షల టన్నుల ఎస్ఎస్పీ అవసరం ఉంటుందని అంచనా వేసింది. ఇందులో ఇప్పటివరకూ యూరియా 92.54 లక్షల టన్నులు, డీఏపీ 36.90 లక్షల టన్నులు, ఎంఒపి 5.28 లక్షల టన్నులు, ఎన్‌పికె 40.76 లక్షల టన్నులు, ఎస్ఎస్పీ 24.79 లక్షల టన్నులను అందుబాటులో ఉంచింది. ఇక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల వద్ద 54.11 లక్షల టన్నుల యూరియా, 12.33 లక్షల టన్నుల డీఏపీ, 5.03 లక్షల టన్నుల ఎంఒపి, 24.77 లక్షల టన్నుల ఎన్‌పికె, 15.54 లక్షల టన్నుల ఎస్ఎస్పీ ఎరువుల నిల్వలు ఉన్నాయి. అయితే కొన్ని రాష్ట్రాల్లో వర్షాలు, మరికొన్ని రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుత రబీ సీజనులో దేశవ్యాప్తంగాఇప్పటి వరకూ 514.41 లక్షల హెక్టార్లలో మాత్రమే వివిధ పంటలు సాగయ్యాయి. వీటిలో గోధుమలు 255 లక్షల హెక్టార్లలో,



వరి కేవలం 10 లక్షల హెక్టార్లలో వేశారు. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రబీ పంటల సాగు రైతులకు పెను భారంగా తయారైంది. గత ఏడాదితో పోలిస్తే వ్యవసాయ పెట్టుబడులు రెట్టింపు అయ్యాయి. పెట్టుబడులు భారీగా పెరగడం, పంటలకు తెగుళ్లు, చీడ పీడలు సోకడం, అసలు పంటలను కొనుగోలు చేస్తారో లేదో తెలియక అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వ్యవసాయ పరికరాల ధరలు 20 నుండి 100 శాతం పెరిగాయి. వరి నాట్ల నుండి దాదాపు అన్ని పంటల సాగుకు పెద్ద ఎత్తున ఖర్చు చేయాల్సి వస్తోంది. రెండు తెలుగు రాష్ట్రంల్లో దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ వరి నాట్లు వేయడానికి కూలీలు దొరకడం లేదు. మరి కొన్ని ప్రాంతాల్లో ఒక్కో కూలిరోజుకు రూ.500 నుండి రూ. 700 వరకూ డిమాండ్ ఉంటోంది. యంత్రాలను ఉపయోగిస్తే వాటికి డీజిల్ ధరలు, డ్రైవర్ల జీతాలు పెరగడంతో అద్దె భారీగా ఉంటోంది. ఈ పరిస్థితుల్లో తెలంగాణలో వానాకాలం పంటలు పూర్తయిన ప్రాంతాల్లో పొలాలు దుక్కులు దున్ని యాసంగి పంటల సాగుకు సిద్ధం చేస్తూ విత్తనాలు వేస్తున్నారు. వానాకాలం సాగు చేసిన వరి పంట కోతలు పూర్తయ్యేందుకు మరో రెండు వారాలు పట్టనుంది. నాలుగో వారం నుండి తెలంగాణలో యాసంగి పంటల సాగుఊపందుకుంటుందనే అంచనాలు ఉన్నాయి. ఇందుకుగాను తెలంగాణకు 10.21 లక్షల టన్నుల ఎరువులను కేంద్రం కేటాయించింది. ఇందులో యూరియా 7.89 లక్షల టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 5.76 లక్షల టన్నులు, డీఏపీ 1.25 లక్షల టన్నులు, పొటాష్ 1.02 లక్షల టన్నులు, సూపర్ ఫాస్పేట్ 0.29 లక్షల టన్నులు కేటాయించింది. సాగు విషయానికి వస్తే సాధారణ విస్తీర్ణం 47,85,513 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 13.27 శాతం మేర 6,35,227 ఎకరాల్లో విత్తడం జరిగింది. గత ఏడాది ఇదే సమయానికి 8,14,862 ఎకరాల్లో విత్తనాలు వేశారు. ప్రధాన పంట వరి సాగు నత్తనడకన సాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 33.53 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయాలనే లక్ష్యాం కాగా ఇప్పటివరకూ కేవలం 6,459 ఎకరాల్లోనే పడ్డాయి. ఈ విధంగా వరి నాట్లు ఒక్క శాతానికి కూడా చేరలేదు. అయితే కంది, పెసర, శెనగ, మినుము వంటి అన్ని రకాల పప్పు ధాన్యాలు 76.90 శాతంగా 3.01 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. అలాగే 1.17 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 19,127 ఎకరాల్లో జొన్న, 1,572 ఎకరాల్లో గోధుమ, 2.75 లక్షల ఎకరాల్లో శెనగ, 18,453 ఎకరాల్లో మినుము, 1,775 ఎకరాల్లో పెసర, వేరుశెనగ 1.40 లక్షల ఎకరాలు, పొద్దుతిరుగుడు 3,585 ఎకరాలు, కుసుమ, ఆవాలు మరో 9 వేల ఎకరాల్లో సాగయ్యాయి. దీనికి తగినట్లుగా ఈ సీజనులో తెలంగాణలో విత్తనాలకు కొరత ఏర్పడింది. మేలు రకం విత్తనాలను అందుబాటులో ఉంచడంలో వ్యవసాయ శాఖ విఫలమైంది. మూడు కిలోలు ఉండే ఆర్ ఎక్స్ బ్యాగ్ 900 రూపాయలు ఉండగా వ్యాపారులు ఒక్కోలా 1,800 రూపాయల నుండి 3,500 రూపాయల వరకూ అమ్ముతున్నారు. విత్తనాలకు ఇచ్చే రాయితీలకు సైతం మంగళం పాడింది. కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, మొక్కజొన్న, వేరుశెనగ, పొద్దుతిరుగుడు తదితర పంటలకు సంబంధించిన విత్తన సబ్సిడీని అధికారులు ఎత్తివేశారు. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా 28 శాతం మేర వివిధ పంటలు సాగయ్యాయి. మొత్తం 58 లక్షల ఎకరాల లక్ష్యానికి గాను ఇప్పటి వరకూ 16 లక్షల ఎకరాల్లో వేశారు. ఇందులో వరి 20.77 లక్షల ఎకరాలకు 12 శాతం మేర 2.45 వేల ఎకరాల్లో నాట్లు పడ్డాయి. వరి, కంది, మొక్కజొన్న తదితర ఆహార ధాన్యాల సాగు లక్ష్యం 52.45 లక్షల ఎకరాలకు 27 శాతం చొప్పున 14.10 లక్షల ఎకరాల్లో, ఆయిల్ సీడ్ 3.68 లక్షల ఎకరాలకు 27 శాతంగా లక్ష ఎకరాల్లో సాగు చేశారు. ఈ విధంగా తెలుగు రాష్ట్రాల్లో రబీ సాగు జోరందుకోవాలంటే జనవరి వరకూ సమయం పట్టే అవకాశాలు కన్పిస్తున్నాయి. ●

---


విశ్లేషణ

గుజరాత్

# మోడీ మేజిక్!

**ఎ.వి.వి ప్రసాద్**

అనూహ్యమైన ఆధిక్యం, ఇప్పుడు బిజెపి సొంతం. గుజరాత్‌లోనే గతంలో సృష్టించిన రికార్డులను సైతం అధిగమించి సరికొత్త రికార్డును ఎన్నికల తెరపై నిలిపింది. రాజకీయ విశ్లేషకుల అంచనాలను సైతం మించి బిజెపి దూసుకుపోయింది. ఇది ఒక రకంగా ఆ పార్టీకి శుభసూచకమే. కేంద్రంలో నరేంద్రమోడీ, అమిత్‌షాలు అధికారంలో ఉండగా గుజరాత్‌లో బిజెపి ఓడిపోయే అవకాశమే లేదు. అందుకే అందరు బిజెపి మరోసారి తప్పక విజయం సాధించగలదనే అంచనా వేశారు. ఎగ్జిట్‌పోల్స్ కూడా అదే చెప్పాయి. అయితే ఆ పోల్స్‌లో ఇచ్చిన నంబర్ల కంటె చాలా ఆధిక్యతతో బిజెపి వరుసగా ఏడోసారి అధికారంలోకి రావడమే విశేషం. ఎన్నికలంటేనే ఓట్లు, సీట్లే గనుక జయాపజయాలను వాటితోనే తూచడం జరుగుతుంది. ఆ లెక్కన చూస్తే బిజెపి సాధించిన విజయం అద్వితీయం. అసెంబ్లీలోని 182 సీట్లలో 156 సీట్లు సాధించడమంటే సాధారణ విషయమేమీకాదు. గతంలో కాంగ్రెస్ మాధవ్‌సింహ్ సోలంకి నాయకత్వంలో అత్యధికంగా 149 సీట్లు సాధించి రికార్డులు సృష్టించగా, ఇప్పుడు ప్రధాని మోడీ నాయకత్వంలో బిజెపి ఆ రికార్డును అధిగమించి 156 సీట్ల దాకా వెళ్లింది. పశ్చిమబెంగాల్‌లో లెఫ్ట్‌ఫ్రంట్ గతంలో వరుసగా ఏడుసార్లు అధికారంలోకి వచ్చి దేశఎన్నికల చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించగా, ఇప్పుడు బిజెపి కూడా గుజరాత్‌లో వరుసగా ఏడోసారి అధికారంలోకి వచ్చి లెఫ్ట్‌ఫ్రంట్ రికార్డుతో సరితూగింది. అంతేగాక ఓట్ల శాతంలో కూడా ఈ ఎన్నికల్లో బిజెపి సరికొత్త రికార్డును సృష్టించడం మరో విశేషం.అధికార బిజెపికి అత్యధికంగా 52.50 శాతం ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థిఅయిన కాంగ్రెస్‌కు 27.28శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. ఢిల్లీలోను, పంజాబ్‌లోను అధికారంలో ఉన్న కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆప్ గుజరాత్ ఎన్నికల్లో బరిలోకిదిగి దాదాపు 13శాతం ఓట్లు సాధించిందంటే దేశంలో ఆ పార్టీ క్రమంగా ఎలా బలం పెంచుకొంటున్నదో అర్థంచేసుకోవచ్చు.ఇక్కడ బాగా నష్టపోయింది కాంగ్రెస్ ఒక్కటే. ఉత్తరప్రదేశ్ తరహాలోనే గతంలో గుజరాత్‌లోనూ ఓ వెలుగు వెలిగిన కాంగ్రెస్ పార్టీ క్రమంగా కనుమరుగయ్యే దశకు చేరుకొంది. గుజరాత్‌తోపాటు ఎన్నికలు జరిగిన హిమాచల్‌ప్రదేశ్‌లో మెజరిటీ సీట్లు సాధించి అధికారంలోకి రాగలిగినా అక్కడ ఆ పార్టీకి లభించిన ఓట్ల శాతం ఆశాజనకంగా లేదనేచెప్పాలి. అక్కడ కాంగ్రెస్‌కు 43.9 శాతం ఓట్లు వస్తే,బిజెపికి 43శాతం లభించాయి.అంటే తేడా ఒక్క శాతం కంటె తక్కువన్నమాట. అంత తక్కువ తేడాతో అధికారంలోకి వస్తే అది నిరంతరం ఆందోళన కలిగిస్తూనే ఉంటుంది. గుజరాత్‌వరకుచూస్తే కాంగ్రెస్‌కు తీవ్రనష్టం వాటిల్లిందనే చెప్పాలి.కనీసం ప్రతిపక్ష హోదానైనా దక్కించుకోలేకపోయింది. ఆ హోదారావడానికి కనీసం 19 సీట్లు లభించవలసి ఉండగా,కాంగ్రెస్‌కు దానికి రెండు తక్కువగావచ్చాయి.



నరేంద్రమోడీ

అదే సమయంలో బిజెపి మరింతగా బలపడడం గమనించవలసిన అంశం. దానికి ప్రధాన కారణం మోడీ తన రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యమివ్వడమేనని చెప్పాలి. ఇటీవలి కాలంలో గుజరాత్‌లో అన్నిరంగాలలోను సాధించిన ద్విగుణీకృతమైన అభివృద్ధి ఆ పార్టీ ఆధిక్యతను పెంచడానికి ఎక్కువ దోహదపడిందనిపిస్తుంది. ప్రధాని మోడీ కాలికిబలపం కట్టుకొన్నట్లుగా రాష్ట్రంలో అడుగడుగునా పర్యటించి, సాధించిన అభివృద్ధిని ప్రజలకు తెలియచెప్పడంలో నూరు శాతం ఫలితాలు సాధించారని కూడా చెప్పాలి. 15రోజుల్లో 31 ఎన్నికల ర్యాలీలలో పాల్గొనడమేగాక కీలకమైన అహ్మదాబాద్, సూరత్ జిల్లాల్లో రెండు భారీరోడ్‌షోలు కూడా నిర్వహించారు. ముఖ్యంగా అహ్మదాబాద్‌లో 16 నియోజకవర్గాల పరిధిలో డిసెంబర్ 1న చేపట్టిన భారీరోడ్‌షోకు దాదాపు 10లక్షల మంది తరలివచ్చారంటే ప్రజలను ఆకర్షించడంలో మోడీ మంత్రం ఎంత బాగా పనిచేసిందో అర్థమవుతుంది. అమిత్ షా అయితే నెలరోజులపాటు రాష్ట్రంలోనే మకాంవేశారు.కేంద్ర మంత్రులు, సీనియర్ నేతలు రాష్ట్రానికి ప్రవాహంలా వచ్చారు. బూత్‌స్థాయిలో ఓటింగ్ శాతం పెరిగేట్లు చేయడంలో బిజెపి నేతలు కృతకృత్యులు కావడం వల్లనే ఓటింగ్ శాతం అంత అధికంగా పెరిగినట్లు కనిపిస్తుంది. 2017లో కాంగ్రెస్ గెలిచిన మూడుడజన్ల సీట్లపై ఈసారి బిజెపి ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించింది.మోర్బీ, సురేంద్రనగర్, సోమనాథ్, అమ్రేలీ వంటి కాంగ్రెస్ కంచుకోటల్ని సైతం కూల్చివేయడానికి ప్రణాళికలు వేసి ఫలితం సాధించింది.మూడేళ్ల క్రితం లోక్‌సభ ఎన్నికల్లో 62 శాతం ఓట్లతో 173అసెంబ్లీ స్థానాలకు సమానమైన 26పార్లమెంటు సీట్లను బిజెపికి అప్పగించిన ప్రజలు ఇప్పటికీ అదే ఆదరాభిమానాలను కలిగి ఉన్నారని తాజా ఫలితాలతో తెలుస్తుంది. ఈ విజయాలను సాధించడంలో మోడీప్రభావమే ప్రధానంగా కనిపిస్తుంది. జనాభాలో దాదాపు 13 శాతం ఉన్న పటేదార్ల మద్దతును తిరిగి కూడగట్టుకోవడంలో మోడీ రూపొందించిన వ్యూహం మరింత రాచబాటనువేసింది. పటేదార్ల నేత హార్దిక్‌పటేల్‌ను కాంగ్రెస్‌నుంచి రప్పించడంలో వ్యూహం ఫలించడం,రిజర్వేషన్లలో వారికి లాభం చేకూరడం బిజెపికి ఎక్కువలాభించాయి. ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కువగా ఉన్నదని ప్రతిపక్షాలు చేసిన ప్రచారం కూడా తాజా ఫలితాలతో వీగిపోయింది. ఇక దృష్టి అంతా మరో 12 లేదా14నెలల్లో జరిగేసాధారణ ఎన్నికలపైనే.గుజరాత్ మోడల్ ఆ ఎన్నికలపై కూడా పనిచేస్తే మరోసారి బిజెపి కూటమి తప్పక అధికారంలోకి వస్తుందనే చెప్పాలి.ఓ అయిదారు రాష్ట్రాలలోని ప్రాంతీయపార్టీలు బలంగా ఉన్నచోట కూడా ఫలితాలు మెరుగు పరచుకొనే కృషిని బిజెపి సమర్థంగా చేయగలిగితే వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి రాగలుగుతుంది. మోడీ, అమిత్‌షాల వ్యూహరచన ఎలా ఉంటుందో మరి. ●

---

ప్రపంచం

అమెరికా

# చరిత్రపుటలకెక్కిన 'స్వలింగ' చట్టబద్ధత!

**గన్ని మోహన్**

ప్రపంచవ్యాప్తంగా స్వలింగ వివాహాల జనాభా పెరుగుతోంది. ఒకే లింగనిష్పత్తికి చెందిన వారు పెళ్ళిళ్ల చేసుకోవడం ప్రపంచంలోని మొత్తం 33దేశాలు చట్టబద్ధం చేసాయి. అత్యధికంగా మెక్సికోలో ఉన్నట్లు తేలింది. ప్రపంచంలో సుమారు 1.35 బిలియన్ల జనాభా ఇలా స్వలింగ వివాహాలు చేసుకుంటున్న జంటలున్నారు. అంటే ప్రపంచంలోని మొత్తం జనాభాలో వీరి వాటా 17శాతంగా ఉంది. ఇటీవలే కొత్తగా ఆండోర్రాదేశంలో స్వలింగ వివాహాలకు అనుమతినిచ్చే చట్టం వచ్చే ఏడాది ఫిబ్రవరినుంచి అమలుకువస్తోంది. వీరిలో స్వలింగవివాహాలు చేసుకున్న జంటలు 44.7 సంవత్సరాల సగటు వయసుతో ఉన్నారు.అదేవిధంగా లెస్బియన్లుగా పేర్కొంటున్న మహిళల్లో వయసు సగటున 49.6గా ఉంటున్నట్లు అంతర్జాతీయ సర్వేలు సైతం చెపుతున్నాయి. వీరిలో శ్వేతజాతీయులు 74శాతం ఉంటే లాటిన్ అమెరికా జనాభాల్లో 11 శాతం, నల్లజాతీయుల్లో తొమ్మిది శాతం మందివరకూ ఉన్నారు. అమెరికా చట్టసభల్లో తాజాగా స్వలింగ వివాహాలు, కులాంతర వివాహాలను చట్టబద్ధంచేసే బిల్లుకు ఆమోదం పొందడం ఆదేశంలోని సేమ్‌సెక్స్ జంటల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. సెనేట్‌లో ఆమోదం పొందిన ఈ బిల్లు తాజాగా ప్రతినిధుల సభలోకూడా ఆమోదంపొందింది. ఇక బిల్లుపైఅమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతకంచేస్తే చట్ట రూపంలోకి వస్తుంది.ఎన్నోఏళ్లుగా ఈ స్వలింగ వివాహాలు, కులాంతర వివాహాలు చేసుకుంటున్న జంటల పరిరక్షణకోసం అమెరికాలో పెద్దపెద్దపోరాటాలే జరిగాయి. గడచిన మూడుదశాబ్దాలుగా జరుగుతున్న ఈపోరాటం ఇపుడు వారికి ఊరటనిచ్చింది. ఈ బిల్లు 258:169 ఓట్ల మెజార్టీతో ఆమోదం పొందింది. డెమొక్రాట్లతోపాటు రిపబ్లికన్లు 38 మంది సైతం ఈ బిల్లుకు మద్దతు తెలపడంతో అనూహ్యమెజార్టీతో ఆమోదం పొందిందని సభస్పీకర్ నాన్సీ పెలోసీ ప్రకటించారు. రిపబ్లికన్లలో 169మంది మాత్రం ఈ బిల్లును వ్యతిరేకించారు. అయినా కూడా ఈ బిల్లుకు చట్టబద్ధత కావాలని పోరాడుతున్న మహిళా నేతల్లో స్పీకర్ నాన్సీపెలోసీ కూడా ఒకరు. గతనెలలోనే సెనేట్‌లో ఈ బిల్లును 61:36 ఓట్లతేడాతో ఆమోదించారు. ఆ తర్వాత వివాహ చట్టం కోసం ఓటింగ్ నిర్వహించారు. ఓటింగ్ సమయంలో సెనేట్ డెమొక్రాట్లు 12మంది రిపబ్లికన్లు కూడా బిల్లుకు తమసమ్మతి తెలుపుతూ ఓటింగ్‌లో పాల్గొన్నారు. ప్రతి అమెరికన్ గౌరవం, సమానత్వం కోసమే డెమొక్రాట్లపోరాటానికి చట్టరూపం కలుగుతోందని, స్వలింగ, కులాంతర వివాహాల ఉల్లంఘనను సమర్థించాలని ఈసందర్భంగా సభలో స్పీకర్ పెలోసీ మద్దతివ్వడం చూస్తుంటే అమెరికా జనాభాలో అత్యధికంగా ఉన్న ఈజనాభాకు పెద్ద ఊరట లభించినట్లయింది. అమెరికా చట్టాల ప్రకారం వివాహసమానత్వాన్ని కాపాడేందుకు చట్టం చర్యలుచేపడుతుంది. ఈ బిల్లు వల్ల అన్ని రాష్ట్రాల్లో ఇకపై ఈ తరహా పెళ్ళిళ్లకు గుర్తింపు వస్తుంది. ఈ చట్టం ఎల్జీబిటి న్యాయవాదుల మద్దతుతోపాటు చర్చ్‌ఆఫ్ జీసస్‌క్రైస్ట్ ఆఫ్ లేటర్‌డే సెయింట్స్‌సహా అనేక మతపరమైన సంస్థల మద్దతు కూడా లభించింది. అయినా కూడా చాలామంది అమెరికా మతపరమైన సాంప్రదాయ వాదులు ఇప్పటికీ స్వలింగ వివాహాన్ని బైబిల్‌కు విరుద్ధంగానే భావిస్తున్నారు. 2015లో అమెరికా సుప్రీంకోర్టు స్వలింగ వివాహాలను చట్టబద్ధంచేస్తూ తీర్పునిచ్చింది. దీనితో ఈ తీర్పుకు అనుగుణంగా ఇప్పుడు బైడెన్ పాలకులకు చట్టం తప్పనిసరిగా చేయాల్సిన అవసరం ఏర్పడింది. కొత్తగా వస్తున్న ఈబిల్లుతో 1996నాటి వివాహ పరిరక్షణ చట్టం రద్దవుతుంది. ఈ చట్టంప్రకారం వివాహాన్ని ఒకపురుషుడు, ఒకస్త్రీమధ్య కలియకగా నిర్వచించింది. సుప్రీంకోర్టు తీర్పులో స్వలింగ జంటలకు సమాఖ్య ప్రయోజనాలను నిరాకరించిన వివాహ పరిరక్షణ చట్టంలోని కొంతభాగం 2013లోనే మార్పులు చేసారు. ఇపుడు ఈ కొత్తచట్టంతో అమెరికా సంయుక్త రాష్ట్రాల పరిధిలోని స్వలింగ సంపర్కులు, కులాంతర వివాహాలు చేసుకునే జంటలకు ఎంతో రక్షణ లభిస్తుందని అంచనా. ప్రత్యేకించి ఈబిల్లుపైనే డెమొక్రాట్లు చిరకాలంగా పోరాటం చేసారు. 2019 నాటి జనాభా లెక్కలను పరికిస్తే అమెరికాలో స్వలింగ జంటలు 9.80 లక్షలమందివరకూ ఉన్నారు. అలాగే 4.69 లక్షలమంది అవివాహిత స్వలింగ సంపర్కులు ఉన్నట్లు తేలింది.వీరు ఇప్పటికీసహజీవనం చేస్తున్నట్లు అమెరికా జనాభా గణాంకాల నివేదికల్లోనే స్పష్టం చేసారు.వీటికితోడు ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే 1.91లక్షలమంది చిన్నారులు వారిస్వలింగ తల్లితండ్రులతోనే జీవిస్తున్నారు. ప్రస్తుతం సాంప్రదాయ బద్ధంగా జరుగుతున్న మహిళ పురుషజంటలవివాహాలతోపోలిస్తే వీరి జనాభా రానురాను పెరుగుతోంది. అలాగే వివిధ కులాలుమతాల్లో పెరుగుతున్న చైతన్యంతో యువతలో కూడా ప్రేమవివాహాలకు మొగ్గుచూపిస్తున్నారు. రాజకీయాల్లో ఓటుబ్యాంకు కోసమైనా వీరివివాహాలకు చట్టబద్ధత తీసుకురావాలన్న నినాదం డెమొక్రాట్లు భుజాన వేసుకున్నారు.సుమారు 30ఏళ్లనుంచి ఈ హక్కుల పరంగా పోరాటం జరుగుతున్నప్పటికీ రిపబ్లికన్ల హయాంలో ఇలాంటి చట్టాలకు అంతగా ప్రాధాన్యత లభించలేదు.ఇపుడు జోబైడెన్ అధ్యక్షుడుగా ప్రమాణం చేసినతర్వాత ఎన్నాళ్లుగానో స్వలింగజంటలకు మోక్షం లభించినట్లయింది.వారి వివాహాలకు చట్టంరక్షణ కల్పిస్తోంది.అందుకేనేమో ఇపుడుడెమొక్రాట్లవైపే ఈజనాభా ఎక్కువ శాతం మొగ్గుచూపుతున్నట్లు అక్కడి సర్వేలు కూడా స్పష్టంచేస్తున్నాయి.కొన్ని దేశాల్లో ఈవివాహాలు ఎక్కువగా మహిళల్లోనే కనిపిస్తున్నాయి. ఈతరహా జంటల్లో మొత్తం 53.4శాతం వారే ఉంటున్నట్లు అంచనా.కేవలం 46.6శాతం మంది మాత్రమే పురుషులుంటున్నారు.మొత్తంగాచూస్తే ఏళ్లతరబడి ఎదురుచూస్తున్నబిల్లు ఆమోదంపొంది చట్టబద్ధతకురావడంతో ఇపుడు ఈజాతిలో అనందాలకు అవధుల్లేవు. ●



శ్వేతసౌధం


---

# బిసిలకు న్యాయం జరిగేదెప్పుడు?



మన్నారం నాగరాజు

భారతదేశ ప్రజలమైన మేము అనే భావాక్యంతో మన రాజ్యాంగం ప్రారంభమవుతుంది. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రజలను పాలనలో భాగస్వామ్యం చేయడం, ప్రజాప్రతినిధులు, అధికారులు, న్యాయమూర్తులు ప్రజానీకానికి జవాబుదారీ వహించడం కీలకం. వీటికి చట్టబద్ధత కల్పించిందే రాజ్యాంగం. రాజ్యాంగ బద్ధత ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. ఇక భారత్ ఒక సంపూర్ణ ప్రజాస్వామ్య దేశం. అర్థబానిస సమాజం నుంచి రాజరికం దాకా వచ్చి ప్రస్తుతం ప్రజాస్వామ్యం వద్ద మనదేశం నిలిచింది. అందుకు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు సాగాయి. అన్నీ కులాలకు, సామాజికవర్గాలకు వారి జనాభా దామాషా వాటా దక్కాలి. అప్పుడే దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి వెల్లివిరిస్తుంది. కానీ ఈ దేశంలో గత 75సంవత్సరాలుగా తెలంగాణలో మెజారిటీ ప్రజలు 56శాతం జనాభా కలిగిన బిసిలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ, న్యాయ సామాజిక రంగాలలో వాటా దక్కడం లేదు. ఉన్నత న్యాయస్థానాలలో ప్రైవేట్‌రంగంలో, పారిశ్రామిక రంగాలలో కనీస ప్రాతినిధ్యం లేదు. బిసిలకు రావలసిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరగాలి. బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, వాటా కల్పించాల్సిన సమయం ఆసన్నమైంది. ఎందుకంటే బిసిలు పన్నులు కట్టి కేంద్రరాష్ట్ర బడ్జెట్లు పెంచుతున్నారు. బిసిలు కష్టపడి పనిచేసి దేశ సంపద సృష్టిస్తున్నారు. బిసిలు ఓట్లేసి రాజ్యాధికారం ఇస్తున్నారు. ఇది ఒక కోణం. ఇంకొక కోణంలో బిసిల మానవ వనరులను, వారి శక్తియుక్తులను ప్రతిభను, సృజనాత్మక శక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవలసిన అవసరం ఉంది. భారతదేశం ప్రపంచంలో అగ్రభాగాన నిలవాలంటే అధికశాతం జనాభా గల బిసిలను అభివృద్ధి చేయక పోతే ఎలా అవుతుంది?వారి మేధోశక్తిని, శ్రమశక్తిని పూర్తిస్థాయిలో వినియోగించాలి. భారతదేశంలోని బిసిలకు అన్ని రంగాలలో ముఖ్యంగా రాజకీయ, పాలన, న్యాయ, ఆర్థిక, పారిశ్రామిక, ఉద్యోగాలలో జనాభా ప్రకారం ఇవ్వాలి. ఈ దేశంలోని దాదాపు 85 కోట్ల మంది బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించలేదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఒక సర్వేలో బిసిల శాతం రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగరంగంలో 15 శాతం, ఉన్నత న్యాయవ్యవస్థలోనూ 2 శాతం, పారిశ్రామిక రంగంలో ఒక శాతం మాత్రమే ప్రాతినిధ్యం ఉన్నట్లు లెక్కలు తేల్చారు. దేశంలోని దాదాపు 75 శాతం జనాభా గల బిసిలకు 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా ఇంత తక్కువ ప్రాతినిధ్యం చూస్తే ఈ దేశం ప్రజాస్వామ్యదేశం ఎలాఅవుతుంది? ఈ దేశ సామాజిక పునాదుల నిర్మాణం కులం ఆధారంగా నిర్మించబడింది. అలాంటప్పుడు ప్రతికులానికి, వర్గానికి వారి వారి జనాభా నిష్పత్తిలో అన్ని రంగాలలో వాటా ఇవ్వాలి. కాని ఏడు దశాబ్దాలుగా ఇవ్వకుండా అన్యాయం చేశారు. ఇప్పుడైనా ఇవ్వడానికి ముందుకు రావాలి. రాజకీయ రంగంలో బిసిల ప్రాతినిధ్యం 14 శాతం దాటలేదని కేంద్రప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వారా తెలిసింది. కేంద్రమంత్రి వర్గంలో రాష్ట్ర మంత్రి వర్గంలో లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్ర అసెంబ్లీలు, కౌన్సిల్‌లో 75 సంవత్సరాలు బిసిల ప్రాతినిధ్యం సర్వేచేసి లెక్కించగా, 14 శాతం దాటలేదంటే బిసిలకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. అలాగే దేశంలో 29 రాష్ట్రాలు ఉంటే 16 రాష్ట్రాల నుండి ఒక బిసి ఎంపి స్థానం కూడా లేదు. దేశంలో 2,642 బిసి కులాలు ఉండగా 2,550 కులాలు ఇంతవరకు పార్లమెంటులో అడుగుపెట్టలేదు. తెలంగాణలో 119 ఎమ్మెల్యేలు ఉంటే బిసిలు కేవలం 21 మంది మాత్రమే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 175 మంది ఎమ్మెల్యేలు ఉండగా బిసిలు కేవలం 42 మంది మాత్రమేఉండటం శోచనీయం. ఇంత తక్కువ ప్రాతినిధ్యం చూస్తే ఇదెలా ప్రజాస్వామ్యమవుతుంది. 56 శాతం జనాభా గల బిసిలకు ప్రాతినిధ్యం ఏదని ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. బిసిలు ఓట్లు వేయడానికేనా! అలాంటప్పుడు ఇది ఎట్లా ప్రజాస్వామ్యం అవుతుంది. ఇంత అన్యాయమా! ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారింది. డబ్బుల ప్రభావం ఎన్నికల మీద విపరీతంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో డబ్బులు లేని




బిసిలు ఎన్నికలలో గెలవలేరు. ప్రజాస్వామ్యం, ధనస్వామ్యంగా మారింది. రానురాను ఎన్నికల ఖర్చు పెద్దఎత్తున పెరుగుతుంది. కొన్ని రాష్ట్రాల్లో ఎంపి ఎన్నికల ఖర్చు అనాది కారణంగా దాదాపు 50 కోట్ల నుండి రూ.100 కోట్ల వరకు ఖర్చుపెడుతున్నారు. ఎమ్మెల్యే ఎన్నికల ఖర్చు రూ.5కోట్ల నుండి రూ. 40కోట్ల వరకు ఖర్చుపెడుతున్నారు. ప్రజాస్వామ్యం ఎలా మనుగడ కొనసాగుతుంది. పేద బిసి కులాల వారు ఇంత పెద్దమొత్తం ఖర్చు ఎలా పెడతారు.ఎలా పోటీ చేస్తారన్న వెయ్యి మిలియన్ డాలర్ల ప్రశ్న. బిసిలకు రిజర్వేషన్లు పెడితే తప్ప బిసిలు ఎన్నికల్లో పోటీ చేయలేరు. ఈ దేశంలోని ప్రతి కులానికి, సామాజిక వర్గానికి వారి వారి జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం కల్పించడం ప్రజాస్వామ్య మౌలిక లక్షణం. బిసిలకు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించారు. కానీ రాజకీయ రంగంలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించలేదు. రాజ్యాంగ రచన సమయంలోనే బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సినప్పటికీ కానీ కల్పించకుండా అన్యాయం చేశారు. 75 సంవత్సరాల కాలంలో 121 సార్లు రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెట్టారు కానీ బిసిలకు రాజ్యాధికారంలో వాటా కల్పించడానికి పార్లమెంటులో బిసిబిల్లు పెట్టలేదు. 75 సంవత్సరాల ప్రజాస్వామ్య వ్యవస్థలో దేశంలో అతిపెద్ద జనాభా గల బిసిలకు రాజకీయ రంగంలో 14 శాతం ప్రాతినిధ్యం లేదంటే చట్టసభలలో బిసిలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెట్టవలసిన అవశ్యకతను తెలుపుతుంది. రాజకీయ రిజర్వేషన్లు పెట్టినప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం వస్తుంది. ప్రజాస్వామ్యంలో మూడు వ్యవస్థలు కీలకమైనవి. న్యాయవ్యవస్థ, శాసన వ్యవస్థ, ఎగ్జిక్యూటివ్ వ్యవస్థ. ఇందులో అన్ని సామాజిక వర్గాలకు వారి ఎస్సీ,ఎస్టీ, బిసి,మైనార్టీలకు వారి జనాభా ప్రకారం ప్రాతినిధ్యం ఉండడం ప్రజాస్వామ్యంలో అనివార్యమైన పరిణామం.రాజ్యాంగబద్ధమైన బాధ్యత కూడా.ఇలాంటి పరిస్థితులలో పార్లమెంటులో బిసిబిల్లు పెట్టవలసిన సమయం కూడా ఆసన్నమైంది. పార్లమెంటులో బిసిబిల్లు పెట్టి చట్టసభలలో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జాతీయ బిసిసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాలుగా రాష్ట్రంలో వేలాది ఉద్యమాలు జరిగాయి. పార్లమెంటు వద్ద ధర్నాలు జరిపి 40 సార్లు ప్రధానమంత్రితో చర్చలు జరిపారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకే రోజులో బిల్లుపెట్టి ఆఘమేఘాల మీద 10 శాతం రిజర్వేషన్లు పెట్టిన కేంద్ర ప్రభుత్వం. ఇక మూడు శాతం వారికి,పది శాతం రిజర్వేషన్లా?కాకా కాలేల్కర్ కమిటీ, మండల్ కమిషన్, వివిధ రాష్ట్రాల్లో ఏర్పాటు చేసిన బిసి కమిషన్లు అన్నీ బిసిలు, ఓబిసిల జనాభా 52-55 శాతంగా నిర్ధారించాయి. చట్టప్రకారం జనాభా లెక్కల్లో ఎస్సీ,ఎస్టీ వివరాలు సేకరిస్తున్నారు. అందులో నిర్ధారించిన వారి జనాభాకు అనుగుణంగా వరుసగా 15 శాతం, 7.5 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సమూహంలో వీళ్లను మినహాయించారు. అంటే 55+15+7.5 కలిపితే 77.5 శాతం. మిగిలిన 22.5 వారికి 10 శాతం రిజర్వేషను కల్పిస్తూ ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. ఈ 22.5 శాతంలో 15 శాతం ముస్లింలు ఉన్నారు. ఈ 15 శాతం ముస్లింలలో 2019 నుండి ఇప్పటివరకు 0.5 శాతం మంది కూడా విద్యా, ఉద్యోగావకాశాలు పొందలేకపోయారు. ఈ ఏడున్నర శాతం ఈడబ్ల్యుఎస్ వర్గాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారు అంటే 8లక్షల లోపు ఆదాయం ఉన్నవాళ్లు రెండున్నర శాతానికి మించి ఉండరు.దీనివల్ల తేలేదేమిటంటే మూడుశాతం వారికి పదిశాతం రిజర్వేషన్లు దోచిపెట్టడమే. కానీ బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు పెట్టాలని 35 సంవత్సరాలుగా పోరాడుతున్నా ఇంతవరకు కేంద్రప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బిసిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా ఇంకా వారి సంక్షేమ పథకాలచుట్టే తిప్పడం పాలకుల అవకాశవాదానికి పరాకాష్ఠ. విద్యా, ఉద్యోగ, రాజకీయ, పారిశ్రామికి, ఆర్థిక రంగాల్లో దేశం రాకెట్ కంటే వేగంగా దూసుకుపోతున్నా, కొన్ని కులాలకు మాత్రం తాబేలు కంటే మెల్లగా తమ జాతి పయనాన్ని కొనసాగించడం పాలకుల ద్వంద్వవైఖరికి నిలువెత్తు నిదర్శనం. ప్రజాస్వామ్యంలో అన్నివర్గాల ప్రజలకు అన్ని రంగాలలో ప్రాతినిధ్యం ఉండాలి. కానీ మన భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో మెజారిటీ ప్రజలైన బిసిలకు రాజకీయ పాలన, విద్యా, ఉద్యోగ రంగాలలో ప్రాతినిధ్యం లేకపోవడానికి కారణాలను లోతుగా పరిశీలించవలసిన అవసరం ఉంది. లేనిపక్షంలో భవిష్యత్‌లో రాబోయే బిసి విప్లవానికి అగ్రకుల పాలకులు, ప్రభుత్వాలు ఆహుతి కాకతప్పదు. ●



## హిమాచల్ సిఎంగా సుఖ్వీందర్ సుఖు

**సిమ్లా, డిసెంబరు 10:** హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడుగా పని చేస్తున్న సుఖ్వీందర్‌సింగ్ సుఖును రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపిక చేసారు. 58ఏళ్ల సుఖు హమీర్‌పూర్‌జిల్లాలోని నాదౌన్ నియోజకవర్గంనుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రెండురోజులపాటు రాష్ట్ర రాజధానిలో నడిచిన హైడ్రామాకు పరిశీలకులు తెరదించారు. రాయల్‌కుటుంబానికి చెందిన మాజీ సిఎం వీరభద్రసింగ్ సతీమణి ప్రతిభాదేవిసింగ్, ఆమెకుమారుడు విక్ర మాదిత్యసింగ్‌లు గట్టిపోటీ ఇచ్చినప్పటికీ హైకమాండ్ సుఖువైపే మొగ్గు చూపించింది. పరిశీలకులు బసచేసిన హోటల్ ఎదుట రెండు వర్గాలు భారీ బలప్రదర్శనలకు దిగినప్పటికీ హైకమాండ్ రాష్ట్ర పరిస్థితులను పరిగణనలోనికి తీసుకుని సుఖునే ఎంపికచేసింది. విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యుఐనుంచి అంచ లంచెలుగా ఎదిగిన సుఖు ప్రస్తుతం కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్‌గా కొనసాగుతున్నారు. న్యాయవిద్యలో పట్టభద్రుడయిన సుఖ్వీందర్ పూర్తికాలం కాంగ్రెస్ రాజకీయా ల్లోనే కొనసాగారు. హిమాచల్‌ప్రదేశ్ యూనివర్సిటీలో ప్రముఖ కార్యకర్తగా కూడా పనిచేసారు. 1980లో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర యూనిట్‌కు నియమితుల య్యారు. రాష్ట్రయూత్‌కాంగ్రెస్‌కు 2000వ సంవత్సరంలో ప్రాతినిధ్యం వహిం చారు. ఇతర జిల్లాలనుంచే వచ్చినప్పటికీ సిమ్లా మున్సిపల్ ఎన్నికల్లో రెండు సార్లు గెలిచారు. 2008లో రాష్ట్ర యూనిట్ కార్యదర్శిగా పనిచేసారు. తర్వాత 2019లో కుల్దీప్ రాథోర్‌నుంచి రాష్ట్రచీఫ్ పగ్గాలు చేపట్టారు. ఆయనకు వీరభద్ర సింగ్‌తో ఎప్పుడూ సంబంధాలు సక్రమంగా లేవు. ఆయన్నుంచే పిసిసి చీఫ్ పదవిని హైకమాండ్ వీరభద్రసింగ్ సతీమణి ప్రతిభాసింగ్‌కు అప్పగించింది. ఎన్నికైన ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ హైకమాండ్‌కే పార్టీ శాసనసభాపక్ష నేత ఎంపిక బాధ్యతలను అప్పగిస్తూ తీర్మానించారు. అసెంబ్లీ 68 స్థానాల్లో 40గెలుచుకున్న కాంగ్రెస్ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపడుతోంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 210, ఒకరు మృతి

### దేశంలో మొత్తం బాధితులు 4,46,74,649

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు 10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 210 కేసులు నమోదయ్యాయి. మృతులసంఖ్య లేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితుల సంఖ్య 4,46,74,649కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తంబాధితుల్లో ఇప్పటి వరకు 4,41, 39,948 మంది కోలుకోగా 4047 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెం దినవారి సంఖ్య 5,30,654కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,125కి చేరగా,79,87,486 మంది వరకు కోలుకున్నారు.1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,053కి చేరింది.అందులో 67,54,079మంది కోలుకున్నారు.71,521మంది మర ణించారు.కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,513కి చేరింది. అందులో 40,29,708మంది కోలుకున్నారు.40,306మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,247కి చేరింది.అందులో 35,56.121 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## ఉగ్రవాదుల ఇళ్లపై బుల్డోజర్ కవాతు షురూ!

**శ్రీనగర్, డిసెంబరు 10:** జమ్ముకాశ్మీర్‌లో బుల్డోజర్ కవాతును భద్రతా బలగాలుప్రారంబించాయి. కాశ్మీర్‌లో పుల్వామా ఘటననిందితుడి ఇంటిని నాశనంచేసారు. ఉగ్రవాదసంస్థలపై కఠిన చర్యలుచేపట్టిన కేంద్రం శనివారం ఈకూల్చివేతలు ప్రారంబించింది. అయితే ఈ ఇంట్లో ఉండే ఉగ్రవాది పాక్ ఆక్రమిత కాశ్మీర్‌కు పరారయ్యాడు. ఆ ఇంట్లో ప్రస్తుతం ఎవరూ ఉండటంలేదు. పుల్వామా జిల్లాలోని రాజౌరిలో పాకిస్తాన్ జైషే మహ్మద్‌కు చెందిన ఉగ్రవాది ఆషిక్ నెన్‌గ్రూ ఇంటిని ప్రభుత్వం బుల్డోజర్‌తో ధ్వంసంచేసింది. ఆషిక్‌నెన్‌గ్రూ పుల్వామా ఘటనలో నిందితుడిగా ఉన్నాడు. గతంలో ఓ టెన్నల్‌ద్వారా



పాకిస్థాన్‌కు పారిపోయిన ఆషిక్ పిఒకేలో ఉంటూ భారత భూభాగంపై ఉగ్ర దాడులకు ప్లాన్‌చేస్తు న్నాడు. స్థలాన్ని అక్ర మంగా ఆక్రమించి ఇంటిని కట్టుకు న్నట్లు అధికారులు తెలిపారు. పుల్వామా ఘటనతోనేకాకుండా అనేక ఉగ్రదాడుల్లో ఆషిక్ పాల్గొ న్నట్లు కేంద్ర ప్రభుత్వ విచారణసంస్థలు పేర్కొంటున్నాయి. భారత సర్కారుజారీచేసిన ఉగ్రవాదజాబితాలో నెన్‌గ్రూపేరును కూడా చేర్చారు. ఆషిక్ ఇల్లు కూల్చివేత చర్యతో టెర్రిస్టులు వారికి సహాయపడేవారికి ప్రభుత్వం స్పష్టమైన సందేశాన్ని ఇవ్వాలని భావించింది. ఉగ్రవాదచర్యలకు ఎవరు పాల్పడినా సాయపడినా ఇలాంటి కఠినమైన పరిణామాలు ఎదుర్కొనాల్సి ఉం టుందని ప్రభుత్వం హెచ్చరించినట్లయింది.

## కొడుకు చేతిలో హత్యకు గురైన బాలివుడ్‌నటి



**ముంబయి:** ఆస్తుల తగాదాలు రక్త సంబంధీకులను సైతం మట్టుబెడతాయన డానికి ముంబైలో జరిగిన హత్య ఒక ఉదంతం. ప్రముఖ సీనియర్‌నటి వీణాక పూర్(74)ను ఆమె కుమారుడే దారు ణంగా హత్యచేసాడు. ఈ సమాచారం తెలుసుకున్న బాలివుడ్ వర్గాలు నిర్ఘాంత పోయాయి. వీణాకపూర్‌కి ఇద్దరు కొడుకులు వారిలో ఒకడు సచిన్ ఆమెను ఆవేశంతో ఆస్తికోసం చంపేసాడు. వీణాకపూర్ మరో కొడుకు అమెరికాలో ఉం టాడు. ఆతనికి అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేసాడు. పోలీ సులు కూపీ లాగడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వీణాకపూర్, సచిన్‌మధ్య ఆస్తి గొడవలు జరిగాయి. సహనం కోల్పోయిన సచిన్ తల్లిని బేస్‌బాల్ బ్యాట్‌తో కొట్టి చంపేశాడు. ఈ సంఘటనలో ఆతనికి లాల్‌కుమార్ మండల్‌కూడా సాయంచేసాడు. పోలీసుల విచారణలో సచిన్ తన నేరాన్ని అం గీకరించాడు. డబ్బుకోసం కన్నతల్లినే దారుణంగా కొట్టిచంపిన కొడుకు ఘాతు కాన్ని బాలివుడ్‌వర్గాలు తీవ్రనిరసన వ్యక్తంచేసి మృతికిసంతాపం ప్రకటించాయి.



## బిఎస్ఎఫ్ పాక్‌రేంజర్ల మధ్య సరిహద్దుల్లో కాల్పులు

**జైపూర్, డిసెంబరు 10:** రాజస్థాన్‌లోని పాకిస్థాన్ సరిహద్దు వెంబడి ఇరుపక్షాల సైని కుల మధ్య కాల్పులు జరిగాయి. రాజస్థాన్‌లోని గంగానగర్ జిల్లాలోని అనూప్ ఘర్‌సెక్టార్‌వద్ద ఈసంఘటన జరిగినట్లు సమాచారం. సరిహద్దు భద్రతాదళం, పాక్ రేంజర్ల మధ్య అంతర్జాతీయ సరిహద్దుల్లో కాల్పులు జరిగినట్లు బిఎస్ఎఫ్ ప్రకటించింది. సరిహద్దుల్లో భారత్‌పాకిస్థాన్ రాజస్థాన్ సరిహద్దువద్ద మొద టిసారి కాల్పులు సంఘటన చోటుచేసుకుంది. అయితే ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తేలింది. అయితే ఉద్రిక్తతలను సడలిం చేందుకుగాను బిఎస్ఎఫ్ ఒక సమావేశం నిర్వహించేందుకు నిర్ణ యించింది. శనివారం ఈ సమావేశానికి వారినికూడా ఆహ్వానించింది. అనూప్ ఘర్ సెక్టార్‌లోనే ఈ భేటీ నిర్వహించి ఇరుపక్షాలపరిస్థితులపై పరస్పరం చర్చిం చాలనినిర్ణయించింది. మొదట పాకిస్థాన్‌వైపునుంచి కాల్పులుప్రారంభం అయ్యా యని స్థానికులు చెప్పారు. దీనితో బిఎస్ఎఫ్ జవాన్లు ప్రతిఘటనపరంగా కాల్పులుజరిపారు. గుజరాత్, పంజాబ్, జమ్ము ప్రాంతాల్లోని అంతర్జాతీయ సరిహద్దు ఉంది. అయితే రాజస్థాన్ సరిహద్దు వెంబడి ఇలా ఎదురు కాల్పులు జరగడం చాలా కాలం తర్వాత ఈవారంలోనే జరిగింది. మరింత సమాచారం కోరుతున్నట్లు బిఎస్ఎఫ్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

# ఒక్కొక్కరికీ పదికోట్లు ఎరవేస్తున్న బిజెపి


### ఆమ్ ఆద్మీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకుల ధ్వజం



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఢిల్లీమున్సిపల్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ అఖండమెజార్టీతో గెలుపొందడంతో కేంద్రంలోని బిజెపి అప్పుడే కొనుగోళ్ల కార్యక్రమాన్ని మొదలుపెట్టిందని ఆప్ నాయకులు ఆరోపించారు. బిజెపి తన చెత్తరాజకీయాలను ముమ్మరంచేస్తోందని దుయ్యబట్టారు. ఆప్ కౌన్సిలర్లు డా.రోనాక్షి శర్మ, అరుణ్ నవారియా,జ్యోతిరాణి, సీనియర్ ఆప్ నేత రాజ్యసభ సభ్యుడు సంజయ్‌సింగ్‌లు మీడియాతో మాట్లాడుతూ మెజార్టీ మార్కుకు 30 సీట్లు తక్కువ వచ్చిన బిజెపి ఇపుడు ఆసీట్లను ఆప్ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసి తమవైపునకు తిప్పుకోవాలని చూస్తోందని ఆరోపించారు. గత ఎన్నికలకంటే సుమారు 80 స్థానాలు నష్టపోయినా ఆ పార్టీకి ఇప్పటికీ బుద్దిరాలేదని వారు దుయ్యబట్టారు. ఎమ్మెల్యేలను కొనుగోళ్లు చేసినట్లు ఇపుడు ఢిల్లీలో కూడా ప్రారంభించిందని ఆరోపించారు. మహారాష్ట్ర, అరుణాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గోవా, గుజరాత్‌లలో అమలుచేసిన వ్యవ హారాలను ఇక్కడ కూడా అమలుచేసేందుకు నిర్ణయించిందని అది ఎంతమాత్రం వీలుకాదని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని భావించేవారిని, ప్రజల తీర్పును అవమానించేవారిని సొమ్ములతో కొను గోలు చేయాలనుకునే వారిని అరెస్టుచేయాలని ఢిల్లీపోలీస్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసారు. 30సీట్లు తక్కువ వచ్చినా మేయర్‌పీఠం మాదేనని చెప్పడం బిజెపి సిగ్గులేని తనానికి నిదర్శనమన్నారు. యోగేంద్ర చందోలియా అనే వ్యక్తి శర్మకు ఫోన్‌చేసి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఆదేష్‌కుమార్ గుప్తా మీతో మాట్లా డ తారని, బిజెపి లోకి వచ్చేవారికోసం వందకోట్లు కేటాయించామని చెప్పారని కేవలం పదిమంది కౌన్సిలర్లను కొనుగోలుచేసేందుకేనని ఈ భారతీయ ఖోఖా పార్టీ ఒక్కొక్క కౌన్సిలర్‌కు పదికోట్లు చొప్పున కేటాయించిందని అన్నారు. తనకు మద్దతిచ్చిన వారిని, తనతో కలిసి పనిచేసినవారిని ఇపుడు వేది స్తున్నారని, వారు వారి ఇళ్లకు వెళ్లి అసభ్యంగా తిడు తున్నారని ఆరోపించారు. తీవ్రపరిణామాలుం టాయని హెచ్చరిస్తున్నారని, ప్రమాణస్వీ కారముందే నిన్నువంపేస్తామని హెచ్చరిస్తున్నారని చెప్పారు.

జ్యోతిరాణి భర్త మాట్లాడుతూ రోడ్డుపైనే తనను ఒక వ్యక్తి పట్టుకుని మీకు ఆఫర్ ఇస్తున్నామని, క్రాస్‌ఓటింగ్‌చేస్తే 50 లక్షలు ముడ తాయని చెప్పాడని అయితే తాను తిరస్కరించారని, ఎవ్వరికీ తెలియ కుండా క్రాస్ చేయకపోతే తీవ్ర పరిణామాలుం టాయన్నారు. ఆమ్ ఆద్మీపార్టీ నేతలు మాట్లాడుతూ ఇపుడు ఢిల్లీలో బిజెపి ఆపరేషన్ లోటస్ చేపట్టిందని ధ్వజమెత్తుతుంటే బిజెపి కూడా ఇపుడు ఆప్ ఆపరేషన్ ఝాడూ నిర్వహిస్తోందని ప్రత్యారోపణలు చేసింది.

## జి-20 ప్రెసిడెన్సీ భారత్‌కు గర్వకారణం: రాజస్థాన్ సిఎం అశోక్‌గెహ్లాట్



**జైపూర్, డిసెంబరు 10:** జి-20 సదస్సుకు అధ్యక్షత వహించే అవకాశం భారత్ కు దక్కడం మన దేశానికి ఎంతో గర్వకారణమని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ అన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచి పాలించిన ప్రధానమంత్రులందరు దేశాభివృద్ధికి అందించిన సహకారం, అవిరళ కృషి వల్లనే ఈ అవకాశం దక్కిందని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం సాధించినప్పటి నుంచి ప్రధానమంత్రులుగా విధులు నిర్వర్తించిన, ఇప్పటి వరకు దేశానికి చేసిన సేవలందించిన వారి సహకారం వల్లే భారత్‌కు జి-20 సదస్సుకు అధ్యక్షత వహించే సదవకాశం వచ్చిందని గెహ్లాట్ అన్నారు. దేశానికి స్వాతం త్ర్యం వచ్చిన తర్వాత.. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రపంచ సంక్షేమం కాంక్షించి పంచశీల సూత్రాలు, అలీన ఉద్యమం వంటి ఆలోచనలు చేయడం ద్వారా స్ఫూర్తిచ్చారని ఆయన అన్నారు. న్యూఢిల్లీలో 1983లో జరిగిన అలీనోద్యమ (నామ్) సదస్సుకు భారత్ ఆతిధ్యమిచ్చిన సంగతి విదితమే. జి-20 సభ్య దేశాలన్నీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, జనాభాలో ప్రధాన వాటా కలిగి ఉన్నాయని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత దేశం జి-20 సదస్సుకు ఆతిధ్యమిస్తూ అధ్యక్ష స్థానంలో ఉండడం ద్వారా మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ స్థాయిలో చాటిచెప్పే, ప్రదర్శించేందుకు జి-20 సదస్సు ఓ గొప్ప వేదికలా ఉపయోగించుకోవచ్చన్నారు. జి-20 సదస్సు ఈసారి ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరుగుతున్న నేపథ్యంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ తన నివాసం నుంచి విడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. మన దేశంలో నిర్వహిస్తున్న జి-20 సదస్సు సందర్భంగా భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచంలో చెరగని ము ద్ర వేస్తాయని, రాబోయే దశాబ్దం భారత్ దశాబ్దంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో నిర్వహించిన జి-20 సన్నాహక సమావేశంలో అనుసరించాల్సిన కార్యక్రమాలపై ప్రధానమంత్రి ఈ విడియో కాన్ఫరెన్స్‌లో మార్గనిర్దేశాలు జారీ చేశారు. ఉదయ్‌పూర్‌లో నిర్వహించిన జి-20 సన్నాహక సదస్సు సందర్భంగా రాజస్థాన్ ప్రభుత్వం కల్పించిన ఏర్పాట్లకు, ఆతిథ్యానికి, స్థానిక వంటకాలు సిద్ధం చేసినందుకు, ప్రతినిధులకు సంప్రదాయ రాజస్థానీ పద్ధతుల్లో స్వాగతాలు పలికినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ విడియో కాన్ఫరెన్స్‌లో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు రాజస్థాన్ లో ఉపయోగంలో ఉన్న డిజిటల్ లావాదేవీలు అద్భుతమని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి రాజస్థాన్ గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్, వివిధ రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు హాజరయ్యారు.

# సీమాంతర ఉగ్రవాదాన్ని నిరోధించేవరకూ నో క్రికెట్

### పాకిస్థాన్ వర్సెస్ భారత్‌మ్యాచ్‌లపై కేంద్ర మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** వచ్చే ఏడాది పాకిస్థాన్‌లో జరగనున్న ఆసియా కప్‌పై వివాదాలు కొనసాగు తూనే ఉన్నాయి. పాక్‌లో భారత్ పర్యటించేది లేదని ఇప్పటికే బిసిసిఐ కార్యదర్శి జైషా చెప్పిన నేపథ్యంలో ఇరుదేశాల బోర్డుల మధ్య తీవ్ర మాటల యుద్ధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఇదే అంశంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్‌జైశంకర్ కూడా స్పందించారు. సీమాంతర ఉగ్రవాదాన్ని నిరోధిం చేవరకు భారత్,పాక్ మధ్య ఎలాంటి క్రికెట్ సం బంధాలు ఉండబోవని స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన చర్చా వేదికలో ఆయన ఈ వ్యా ఖ్యలు చేశారు. టోర్నమెంట్లు వస్తూనే ఉంటాయి. అయితే ప్రభుత్వ విధానాలు, వైఖరి ఏంటో మీరు తెలుసుకోవాలి. భవిష్యత్‌లో ఏం జరుగుతుందో చూ ద్దాం. ఇదో క్లిష్టమైన సమస్య. మీతలపై గన్ పెడితే మీరు నాతో మాట్లాడుతారా? మీ పొరుగువారు బహిరంగంగా ఉగ్రవాదానికి సహాయం అందిస్తుంటే అక్కడ నాయకులు ఎవరు? క్యాంపులు ఎక్కడ ఉన్నాయనే దానిలో రహస్యమేముంటుంది. సీమాంతర ఉగ్రవాదమనేది సాధారణ విషయమని మనం ఎప్పుడూ అనుకోకూడదు. పొరుగు దేశాలపైనే ఉగ్రవాదుల్ని ప్రోత్సహించే ఘటనలు ప్రపంచంలో మరెక్కడైనా ఉన్నాయా? అలాంటిది ఎక్కడా లేదు. కాబట్టి ఇది అత్యంత సాధా రణమైనది అని జైశంకర్ అన్నారు. ఇక క్రికెట్ గురించి మాట్లాడుతూ క్రికెట్ విషయంలో మా వైఖరేంటో మీకు తెలుసు. ఉగ్రవాదాన్ని ఓ దేశం ప్రోత్సహిస్తుంటే దాన్ని మనం అంగీకరించకూడదు. మేం దీనిపై చర్యలు తీసుకోకపోతే ఇది అలాగే కొన సాగుతుంది. కాబట్టి పాక్‌పై ప్రపంచ ఒత్తిడి ఉం డాలి. ఉగ్రదాడుల బాధితులు తమ స్వరం వినిపించకపోతే పాక్‌పై ఆ ఒత్తిడి రాదు. ఆ దేశంపై ఒత్తిడి తీసుకువచ్చే విషయంలో మేం నాయకత్వం వహిస్తాం. ఎందుకంటే ఉగ్రవాదం వల్ల మనం ఎంతగానో నష్టపోయాం అని జైశంకర్ అన్నారు. జైశంకర్ తాజా వ్యాఖ్యలను పరిశీలిస్తే బిసిసిఐ, భారత ప్రభుత్వం ఈ విషయంలో ఒకే వైఖరితో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో వచ్చే ఏడాది పాక్‌లో భారత్ పర్యటించడం సాధ్యం కాకపోవచ్చు. ఇక వచ్చే ఆసియాకప్‌లో భారత్ పాక్‌లో పర్యటించ కపోతే తాము కూడా భారత్‌లో జరిగే వన్డే ప్రపం చకప్ టూర్‌కు రాబోమని పిసిబి చీఫ్ రమీజ్ రాజా ఇప్పటికే హెచ్చరించిన విషయం తెలిసిందే.

# తైవాన్‌కు 10 బిలియన్ డాలర్ల అమెరికా సైనిక సాయం



**వాషింగ్టన్, డిసెంబరు 10:** చైనా, తైవాన్‌ల మధ్య వివాదం కొనసాగుతోన్న వేళ ఆ ద్వీప దేశానికి అమెరికా భారీ సైనిక సహాయ నిధిని ప్రకటించింది. అగ్రరాజ్య ప్రతినిధుల సభ తాజాగా ఆమోదించిన రక్షణ వ్యయ బిల్లులో దీన్ని పొందు పరిచింది. ఇందులో భాగంగా తైవాన్‌కు అమెరికా నుంచి 10 బిలియన్ డాలర్ల వరకు సైనిక సాయం అందనుంది. 2023 నుంచి 2027 వరకు ఏడాదికి రెండు బిలియన్ డాలర్ల చొప్పున ఈ మొత్తాన్ని మంజూరు చేయనుంది. సెనేట్ ఆమోదం, దేశ అధ్యక్షుడు జో బైడెన్ సంతకంతో ఈ బిల్లు జాతీయ రక్షణ అధికార చట్టంగా రూపొందుతుంది. తైవాన్‌కు అమెరికా తన ఆయుధ నిల్వల నుంచి ఏడాదికి ఒక బిలియన్ డాలర్ల విలువైన రక్షణ సామగ్రి అంతజేత లేదా సైనిక శిక్షణ వంటి సేవలను సమకూర్చేందుకు ఈ చట్టం అధికారం కల్పిస్తుంది. ఫారిన్ మిలిటరీ సేల్స్ ప్రోగ్రాం కింద ఈ తోడ్పాటు అందించనుంది. తైవాన్‌తో అమెరికా రక్షణ భాగస్వామ్యాన్ని ఈ నిర్ణయాలు గణనీయంగా మెరుగుప రుస్తాయని ఫారిన్ రిలేషన్స్ కమిటీ ఛైర్మన్ సెనేటర్ బాబ్ మెనెండెజ్ బిల్లు ఆమోదానికి ముందు ఒక ప్రకటలో తెలిపారు. మరోవైపు తైవాన్‌కు సైనిక సాయం అందించాలనే అమెరికా నిర్ణయంపై చైనా తీవ్రనిరసనవ్యక్తం చేసింది. చైనా విదేశాంగ అధికార ప్రతినిధి మావో నింగ్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్డీఎఎ పేరిట చైనా వ్య తిరేక నిర్ణయాలను ఆమో దించడాన్ని ఖండిస్తున్నా మన్నారు. ఇదిలా ఉండగా తైవాన్ తమ భూభాగమే అని డ్రాగన్ పేర్కొంటోన్న విషయం తెలిసిందే. మరోవైపు తైవాన్ దీన్ని తోసిపుచ్చుతూ వస్తోంది. ఈ విషయంపై ఇరుదేశాలమధ్య వివాదం కొనసాగుతోంది. మరోవైపు ఏమైనా సమ స్యలు తలెత్తితే తైవాన్‌కు అండగా నిలుస్తామంటూ అమెరికా పలు సందర్భాల్లో ప్రకటనలు చేసింది. ఈ క్రమంలోనే తాజాగా సైనిక గ్రాంట్‌ను ప్రకటించింది.

## ప్రధానిగా మోడీ వచ్చాక రెట్టింపైన విమానాశ్రయాలు: 8యేళ్లలో 140కి పెరిగిన ఎయిర్‌పోర్టులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ప్రధాని నరేంద్రమోడీ అధి కారంలోకి వచ్చాక దేశంలో కార్యకలాపాలు సాగి స్తున్న విమానాశ్రయాల సంఖ్య దాదాపు రెట్టిం పయిందని అధికార వర్గాలు తెలిపాయి. 2014లో 74గా ఉన్న విమానాశ్రయాల సంఖ్య 8 ఏళ్లలో 140 కి పెరిగిందని పేర్కొన్నాయి. రాబోయే అయి దేళ్లలో ఈ సంఖ్యను 220కి పెంచాలని ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నాయి. గోవాలో మోపా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభించనున్నారు. దీని ద్వారా గోవాలో రెండో విమానాశ్రయం అందుబాటులోకి రానుంది. దీనివల్ల గోవాకు కనెక్టివిటీ మరింత పెరు గుతుంది. దేశంలో ప్రాంతాల మధ్య కనెక్టివిటీని పెంచేందుకు ప్రధాని మోడీ కృతనిశ్చయంతో ఉన్నారని ఇందులో భాగంగానే ఈ మధ్య విమా నాశ్రయాల శంకుస్థాపనలు చేయడంతోపాటు వరుస ప్రారంభోత్సవాలు చేస్తున్నారని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది నవంబర్‌లో అరుణాచల్ ప్రదేశ్‌లోని దొన్యి పోలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని జులైలో దేవ్‌గఢ్ విమానాశ్రయాన్ని మోడీ ప్రారం భించారు. అలాగే గతేడాది ఉత్తర్‌ప్రదేశ్‌లోని జవార్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి శంకుస్థాపన్ చేశారు. ఆదివారం ప్రారంభించబోయే విమానాశ్ర యానికి సైతం ప్రధాని మోడీ 2016 నవంబర్‌లో శంకుస్థాపన్ చేశారని అధికారులు తెలిపారు. గోవాలో ప్రస్తుతం డబోలిమ్‌లో ఒక ఎయిర్‌పోర్టు ఉంది. దానికి అదనంగా మోపాలో మరిన్ని ఆధు నాతన సదుపాయాలతో విమానాశ్రయం అందు బాటులోకి రాబోతోంది. మోపా ఎయిర్‌పోర్టులో రాత్రివేళ పార్కింగ్ సదుపాయం, కార్గో టర్మినల్ సదుపాయం ఉన్నాయి.

## ధర అమూల్యం..పైనాపిల్‌కోసం బయ్యర్ల క్యూ: ఒక్కో పండు రూ.లక్ష పైమాటే!

**న్యూఢిల్లీ, డిసెంబరు10:** పైనాపిల్ విటమిన్ సి ఎక్కువగా లభించే పండు. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు మాంగనీస్, పొటాషియం లాంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. తక్కువ ధరకే దొరకడంతోపాటు పోషకాలు ఎక్కువగా ఉండటంతో వైద్యులు కూడా దీనిని సూచి స్తుంటారు. కానీ, ఇంగ్లాండ్‌లో లభ్యమయ్యే హెలిగాన్ పైనాపిల్ ధర వింటే మాత్రం నోరెళ్లబెట్టాల్సిందే. ఎందుకంటే ఒక్కో పండు అక్షరాల రూ.లక్ష. ప్రపంచంలో ఇదే అత్యంత ఖరీదైన పైనాపిల్ అట. ధర ఎక్కువగా ఉన్నా దీనిని కొనుగోలు చేసేందుకు పోటీపడుతన్నారట. ఈ పంట చేతికొచ్చేందుకు దాదాపు రెండు నుంచి మూడేళ్లు పడుతుందని హెలిగాన్ గార్డెన్ నిర్వాహకులు వెల్లడించారు. అందుకేఇంత ధరేమో. తొలిసారిగా దీనిని 1819లో బ్రిటన్‌కు తీసుకొచ్చారు. అయితే అక్కడి వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చెక్కతో చేసిన పెద్ద పెద్ద కుండీలు ఏర్పాటు చేసి అందులో సేంద్రీయ ఎరువులు నింపి, తగినంత ఉష్ణోగ్రత ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ పైనాపిల్ సాగుకు చాలా మంది కూలీలు కావాలి. చిన్న పిల్లలను పెంచినంతలా వీటిపై శ్రద్ధ చూపాలి. దీనికి తోడు రవాణా ఖర్చులు, స్టోరేజి ఇలా అన్ని లెక్కవేస్తే కనీసం రూ.లక్ష రూపాయలు అమ్మనిదే గిట్టుబాటు కావడం లేదు అని హెలిగాన్ నిర్వాహకులు తెలిపారు.

ఈ హెలిగాన్ పైనాపిల్‌ను దివంగత ఎలి జబెత్ 2కి బహుమతిగా కూడా ఇచ్చారట. ప్రస్తుతం రూ.1లక్షకు విక్రయిస్తున్నామని ఒకవేళ వేలం పెడితే రూ.10 లక్షల వరకు ధర పలకవచ్చని గార్డెన్ నిర్వాహకులు అంటున్నారు.





## పంజాబ్,పాక్ సరిహద్దుల్లో పోలీస్‌స్టేషన్‌పై దాడి

**ఛండీఘర్,డిసెంబరు 10:** పంజాబ్‌లోని భారత్‌పాక్ సరిహద్దుల్లో ఉగ్ర కలకలం రేగింది. సరిహద్దు జిల్లా తరన్‌తరన్‌లోని ఒక పోలీస్ స్టేషన్‌పై అర్ధరాత్రి దాడిజరిగింది. గుర్తు తెలీని వ్యక్తులు రాకెట్ లాంచర్ సాయం తో గ్రెనేడ్‌తో దాడిచేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సంఘటన వెను క ఉగ్రవాదుల హస్తం ఉండి ఉంటుందన్న అనుమానాలున్నాయి. తరన్ తరన్‌లోని సర్హలీపోలీస్‌స్టేషన్‌పై ఈ దాడిజరిగింది. ఘటన సమయంలో పోలీస్‌స్టేషన్‌లో కొంతమంది సిబ్బంది ఉన్నారు. హైవేనుంచి ఈ రాకెట్‌ప్రొపెల్డ్ గ్రెనేడ్ ఉపయోగించారు. ఈగ్రెనేడ్‌పేలకపోవడంతో ఎవ రికీ ఎలాంటి హాని జరగలేదు. లాంచర్‌కారణంగా పోలీస్ స్టేషన్ స్వల్పంగా ధ్వంసం అయింది. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తు న్నారు. ఈ దాడికి తామే కారణమని ఖలిస్థానీ ఉగ్రముఠా ఒకటి ప్రక టించింది. అయితే సెక్యూరిటీ ఏజెన్సీలు మాత్రం ధృవీకరించడంలేదు. దీనివెనుక సీమాంతర ఉగ్రవాదుల హస్తం ఉండవచ్చని అనుమానం. స్థానిక గ్యాంగ్‌స్టర్లు, ఉగ్రముఠాలతోకలిసి ఈ దాడికి యత్నించి ఉండ వచ్చని నిఘా వర్గాలు అనుమానం వ్యక్తంచేస్తున్నాయి. సర్హలీప్రాంతంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్వీందర్‌సింగ్ రిందా స్వస్థలం. ఇటీవల పాకి స్థాన్‌లో మృతిచెందినట్లు వార్తలు వస్తున్నా ఖచ్చితమైన ఆధారాల్లేవు. రిండా భారత్‌లోని పలు ఉగ్రకేసుల్లో నిందితుడుగా ఉన్నాడు. ఈ ఏడా దిమేనెలలో ఇదే తరహాలో పంజాబ్‌పోలీస్ ఇంటెలిజెన్స్ విభాగంప్రధాన కార్యాలయంపై జరిగిన రాకెట్‌ప్రొఫెల్లర్‌గ్రెనేడ్ దాడిలో ఈయనహస్తం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. తాజా ఘటనపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడినేపథ్యంలో రాష్ట్రంలోని ఆప్ సర్కారుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## నలుగురు ఉగ్రవాదులకోసం ఎన్ఐఎ కాశ్మీర్‌లో పోస్టర్లు

**శ్రీనగర్, డిసెంబరు 10:** జమ్ముకాశ్మీర్‌లో నలుగురు ఉగ్రవాదుల ఆచూ కీని కనిపెట్టేందుకు ఎన్ఐఎ అధికారులు పోస్టర్లు వేసారు. దిరెసిస్టెం ట్‌ఫ్రంట్ పేరిట ఉన్న సంస్థ లష్కరేతాయిబా పరిధిలోపనిచేస్తోందని అధికారులు శనివారం ప్రకటించారు. నలుగురిలో ఇద్దరు పాకిస్థానీ యులు కూడా ఉన్నారని వీరంతా కూడా ఎన్ఐఎ వాంటెడ్ ఉగ్రవా దులుగా చెప్పారు. యువతను విప్లవభావాలవైపు నడిపించి ఈనలు గురు ఉగ్రవాదులు ఒక్కొక్కరిపైనా పదిలక్షలరూపాయలు చొప్పున రివార్డును కూడా ఎన్ఐఎ ప్రకటించింది. ఈ నలుగురి ఆధ్వర్యంలో పాక్ స్థావరంగాపనిచేస్తున్న లష్కరేతాయిబా యువతను విప్లవభావాలవైపు రెచ్చగొట్టి రాష్ట్రంలో విధ్వంసక కార్యకలాపాలుచేపట్టేవిధంగా వారిని ప్రోత్సహిస్తోందని ఎన్ఐఎ వెల్లడించింది. అంతేకాకుండా వారి ఆచూకీ తెలిసినవారికి నగదు రివార్డును కూడా ప్రకటించింది. అలాగే వారి వివరాలతోకూడిన పోస్టర్లు కూడా ఇపుడు జమ్ముకాశ్మీర్‌లో వెలిసాయి. పాకిస్థాన్ జాతీయుడు సలీమ్ రెహమాని అలియాస్ అబూ సాద్ నవాబ్‌షా, సింధ్ ప్రాంతానికి చెందినవాడుగా చెపుతున్నారు. సైపుల్లా సాజ్జిద్‌జాట్ కసౌర్‌ప్రాంతంలోని షంగమంగా ప్రాంతానికి చెందినవాడు. వీరిద్దరితోపాటు శ్రీనగర్‌కు చెందిన సజ్జద్‌గుల్, రెద్వాని పాయిన్‌కు చెందిన బాసిత్ అహ్మద్‌లను ఉగ్రవాదులుగా ఎన్ఐఎ ప్రకటించింది. ఆచూకీ తెలిసినవారు తమసంస్థ ఇమెయిల్‌కు పంపించవచ్చని పోస్టర్లలో ఎన్ఐఎ ఇమెయిల్ చిరునామాను కూడా ఇచ్చింది. ఫోన్‌నంబర్లు, వాట్సాప్, టెలిగ్రామ్ నంబర్లను కూడా ప్రజలకు తెలిసేలా పోస్టర్లను వేసింది. ఆచూకీ తెలిపినవారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచు తామని ప్రకటించింది.

## రోజురోజుకూ పెరుగుతున్న మహమ్మారి 65.32కోట్లకు పెరిగిన కరోనా కేసులు, 66.57 లక్షలమంది మృతులు

**జెనీవా,డిసెంబరు 10:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి మొత్తం 65.32 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయి 66.57 లక్షలమంది చని పోయారు. మరో 37,468 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.88 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.77కోట్లకుపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు యూరోప్ దేశాల్లో మొత్తం 24.03కోట్లకుపైగా కేసులునమోదయి 19.68లక్షలమంది చనిపో యారు. మరో 7775 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.41కోట్లకుపైగా నమోదుకాగా మరో 41.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.99 కోట్లకుపైగా కరోనాబాధితులుంటేవారిలో 15.69 లక్షలమంది చనిపోయారు. మరో8923 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.50 కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.83 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.14 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా మరో 15.02 లక్షలమందిచనిపోయారు. మరో 9583 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 84.90 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.56 కోట్లకుపైగా కరోనా బాధితులునమోదుకాగా వారిలో 13.37లక్షలమందిచనిపోయారు. మరో 10,193 మంది పరి స్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.34కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 2.58 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 1.20కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4.40లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.32కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 22,617మందిచనిపోయారు.రికవరీలు 1.28కోట్లకుపైగా నమో దుకాగామరో 4.24లక్షలమందిఇప్పటికీ ఆసుపత్రుల్లోనే మగ్గుతున్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటున్నాం: పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

### 100 కుటుంబాలకు ఇన్సూరెన్సు చెక్కులు అందజేత

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటున్నామని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రమాద బీమా పథకం కింద రూ.2 లక్షల రూపాయల చెక్కులను అందిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈ పథకం కింద ఇప్పటివరకు 100 కుటుంబాలకు 100 చెక్కులను మొత్తం రూ.2 కోట్లను అందించినట్లు పిసిసి ఇన్సూరెన్సు విభాగం, క్లెయిమ్స్ విభాగం చైర్మన్ పవన్ మల్లాది తెలిపారు. కాగా సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా డిసెంబరు 9, శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో 90 చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎల్‌పి నేత భట్టి, సీనియర్ నేతలు జానారెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, మల్లు రవి, చిన్నారెడ్డి, గీతారెడ్డి, షబ్బీర్‌అలీతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టుకు మెట్రోరైలు పెట్టుబడిదారుల కోసమేనా?

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఎయిర్ పోర్టుకి మెట్రోరైల్ అనేది పెట్టుబడిదారుల కోసం పెట్టినట్లు ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం సిఎల్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిల్డప్ 90 శాతం, 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఎయిర్‌పోర్టు వరకు మెట్రో 31 కిలోమీటర్ల భారం రాష్ట్ర ప్రభుత్వమే భారం మోస్తుందని అన్నారు. పెట్టుబడిదారుల కోసమే ఏర్పాటు చేస్తున్నట్లు ఉందన్నారు. ఎంజిబిఎస్ నుంచి ఫలకునుమా నుంచి మెట్రో రైల్‌వేసే కిలోమీటర్లు తగ్గుతుందన్నారు. ప్రయాణికులకు వెసులుబాటు ఉంటుందన్నారు. మెట్రోను కెసిఆర్ తెచ్చినట్లు చెప్పుకుంటున్నారని, కానీ మెట్రోను తీసుకుని వచ్చింది జైపాల్‌రెడ్డి అన్నారు. పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ వాళ్లకు లాభం చేకూర్చేపనిలో ప్రభుత్వం ఉందన్నారు. రెండోదశలో బిహెచ్ఇఎల్ నుంచి పటాన్‌చెరుకు పొడిగించాలన్నారు. టిఆర్ఎస్ పేరు మార్పు అంటే టిఆర్ఎస్‌ను రద్దు చేసుకోవడమే అన్నారు. టిఆర్ఎస్ పెట్టి రాష్ట్రాన్ని దోచుకున్నారు. ఇప్పుడు దేశాన్ని దోచుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన రాయితీలను కెసిఆర్ నిలిపివేశారన్నారు. కెసిఆర్ ఇస్తానన్న రుణమాఫీ చేయలేదన్నారు. రైతుపై నాలుగు లక్షలకుపైగా భారం పడుతుందన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ లేదన్నారు. రైతుబంధు, జిందా తిలిస్మాత్ లెక్కన చేశాడని, 24 గంటల కరెంటు ఎక్కడ ఉందో చూపించాలన్నారు.
బిఆర్ఎస్ తెలంగాణకి కెసిఆర్ నుంచి విముక్తి కలిగిందన్నారు. కవిత విషయంలో సిబిఐ ఉదాసీనత వ్యవహారం చేస్తుందన్నారు. అమిత్ ఆరోరా స్టేట్‌మెంట్‌కి అనుగుణంగా కవితకి నోటీసులు ఇచ్చారన్నారు. 41ఎ కింద నోటీసులు ఇవ్వాలని, కానీ 160 కింద నోటీసులు కాదన్నారు. బిఎల్ సంతోష్‌కి 41ఎ కింద ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కవితను సాక్షిగా విచారణ కోసమే తెర మీదకు తెచ్చారన్నారు. కవిత సాక్ష్యాలను తారుమారు చేశారని సిబిఐ అంటుందన్నారు. అది కూడా నేరమే కదా అన్నారు. సిట్ దూకుడుగా ఉందని, సిబిఐ ఉదాసీనతగా ఉందన్నారు. ఫోన్‌లు ధ్వంసం చేశారని చెప్పింది సిబిఐ, అలాంటప్పుడు 160 సిఆర్‌పి కిందా ఎలా నోటీసులు ఇస్తారని ప్రశ్నించారు.

## ప్రజల దృష్టి మళ్లించేందుకే బిఆర్ఎస్

### మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న సమస్యలు, ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు బిఆర్ఎస్ ఏర్పాటు చేసారని బిజెపి మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు అన్నారు. సిఎం కెసిఆర్ రైతు రుణమాఫీ చేసి ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అబ్ కీ బార్ బి మేరా పరివార్ కా సర్కార్ కావాలని కెసిఆర్ కోరుకుంటున్నాని అన్నారు. రైతుల కోసం కాదు, తన పరివారం కోసమే బిఆర్ఎస్ పెట్టారని వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ తన కుటుంబానికి ఉన్న ఆకాంక్షల కోసం బిఆర్ఎస్ పెట్టారన్నారు. తెలంగాణలో శాంతి భద్రతలు లేవని, అత్యాచారాలు, కిడ్నాప్‌లు జరుగుతున్నాయన్నారు. తెలంగాణలో ఏ గుణాత్మక మార్పు వచ్చిందో చెప్పాలన్నారు. కేంద్ర పథకాలు కెసిఆర్ ప్రజలకు చేరువకానీయడం లేదన్నారు. టిఆర్ఎస్‌కు విఆర్ఎస్ ఇస్తారనే భయంతో బిఆర్ఎస్ తీసుకుని వచ్చారన్నారు.

## మైనారిటీ విద్యార్థులకు మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్‌కు బ్రేక్


### 2022-23 నుంచే నిలిపేస్తున్నట్టు

### లోక్‌సభలో తెలిపిన మంత్రి స్మృతిఇరానీ

**వైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** దేశంలోని మైనారిటీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్ (ఎంఎఎన్ఎఫ్) కింద ఇచ్చే ఫెలోషిప్‌ను నిలిపివేస్తున్నట్టు కేంద్ర మైనారిటీ శాఖ మంత్రి స్మృతి ఇరానీ లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. దేశవ్యాప్తంగా ఎంఫిల్, పిహెచ్‌డి చేసే ముస్లిమ్, బుద్దిస్ట్, క్రిస్టియన్స్, జెయిన్స్, పార్సీ విద్యార్థులకు ఎంఎఎన్ఎఫ్ పెలోషిప్‌ను ఇస్తున్నారు. ఈ ఫెలోషిప్‌ను 2009 నుంచి కొనసాగిస్తున్నారు. అయితే ఈ యేడాది నుంచి 2022-23 విద్యా సంవత్సరం నుంచి మైనారిటీ విద్యార్థులకు కేంద్రం నుంచే ఇచ్చే ఎంఎఎన్ఎఫ్ ఫెలోషిప్‌ను నిలిపివేస్తున్నట్టు కేంద్ర మంత్రి లోక్‌సభలో ప్రకటించారు.
కేంద్రం ఇచ్చే ఎంఎఎన్ఎఫ్ ఫెలోషిప్‌ను నిలిపివేస్తే వందలాది మంది మైనారిటీ విద్యార్థులు ఎంఫిల్, పీహెచ్‌డీకి దూరమయ్యే ప్రమాదం ఉంటుందని విద్యార్థి సంఘాలు విమర్శిస్తున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కావాలనే మైనారిటీ విద్యార్థులకు ఎంఎఎన్ఎఫ్ ఫెలోషిప్‌ను రద్దు చేసిందని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి.
దేశవ్యాప్తంగా ఇప్పటికే కొన్ని సెంట్రల్ యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘాలు, విద్యార్థులు ఆందోళనలు ప్రారంభించారు. మైనారిటీ విద్యార్థులంటే కేవలం ముస్లిమ్‌లే కాదని.. కావాలనే బీజేపీ ప్రభుత్వం కుట్రతోనే మైనారిటీ విద్యార్థులకు ఇచ్చే మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్‌ను నిలిపివేసిందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని.. మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్‌ను కొనసాగించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఫెలోషిప్‌ను కొనసాగించకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమించక తప్పదని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# వివేకానందుడి ఆలోచనలు దేశాభివృద్ధికి నాంది

- ఆ మహనీయుడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి
- మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు



మహారాష్ట్రష మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు నుంచి గౌరీజీ యువ పురస్కారాన్ని అందుకున్న శ్రావ్యరెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** స్వామి వివేకానంద ఆలోచన విధానమే దేశానికి మార్గ దర్శకం అని మాజీ కేంద్రమంత్రి, మహారాష్ట్ర మాజీగవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు అన్నారు. ఎబివిపి 41వ రాష్ట్ర మహాసభల్లో భాగంగా శనివారం గౌరీజీ యువ పురస్కార్ అవార్డు ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎబివిపిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి నుండి జాతీయ కార్యదర్శి వరకు బాధ్యతలు నిర్వర్తించిన స్వర్గీయ జనమంచి గౌరీశంకర్ స్మారకంగా ఎబివిపి తెలంగాణ శాఖ 2004 నుండి సామాజిక సేవా రంగంలో కృషిచేసిన 45 సంవత్సరాలలోపు యువతకు ఈ అవార్డును ప్రదానం చేస్తుంది. అవార్డు కింద రూ. 25 వేల నగదుతోపాటు ప్రశంసాపత్రాన్ని అందజేస్తారు. గౌరీజీ యువ పురస్కారం ఈ సంవత్సరానికి హైదరాబాద్‌కు చెందిన శ్రావ్యరెడ్డికి అందజేశారు. శ్రావ్యరెడ్డి వి అండ్ షి అనే స్వచ్ఛంధ సంస్థ ద్వారా ఒంటరి మహిళల్లో ఆత్మవిశ్వాసం కల్పించి వారికి ఉపాధి కల్పించే ప్రాజెక్టులో కొన్నేళ్లుగా కృషి చేస్తున్నారు. కరోనా సమయంలో నిరుపేదలకు, మురికివాడల్లో ఉండే ప్రజలకు ఆహారాన్ని అంద జేయడమే కాకుండా ఉచితంగా శానిటైజర్లు, మాస్కులు శ్రావ్యరెడ్డి అందజేశారు. ఆమె సేవలకు పలు సంస్థలు అవార్డులు అందజేశాయి. గౌరీజీ యువ పురస్కారాన్ని శ్రావ్యరెడ్డి మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు చేతుల మీదుగా అందుకున్నారు.
ఈ సందర్భంగా మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ 50 యేళ్ల క్రితం ఉస్మా నియా యూనివర్సిటీలో కళాశాల అధ్యక్షుడిగా పనిచేశానన్నారు. తాను ఏ స్థాయిలో ఉన్నప్పటికీ 'ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకు' అన్న విధంగా ఎబివిపి నాకు తల్లి లాంటిదని అన్నారు. మార్పు అనేది సహజమని మార్పు సమాజంలో జరగకపోతే మృత్యువుతో సమానం అన్నారు. వ్యక్తులు కూడా సమాజానికి అనుగుణంగా మార్పు చెందాలన్నారు. నేటి యువత భవిష్యత్, భవిత అని, దేశ పునర్నిర్మాణంలో యువత పాత్ర కీలకమని అన్నారు. మోడీ ప్రస్థానం ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ప్రారంభమై, ప్రధాని వరకు వెళ్లారన్నారు. సాధించాలనే తపన ఉంటే సాధించలేనిది అంటూ ఏది లేదని, యువత ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ దేశానికి సనాతన ధర్మమే శరణ్యమన్నారు. భారత దేశాన్ని కించపరచేలా మాట్లాడే ఆలోచన విధానాన్ని మానుకోవాలన్నారు. మోడీ నాయకత్వంలో భారతదేశం జి-20 సమావేశాలకు ఆతిథ్యం ఇస్తున్నదని, ఇది మనందరికీ గర్వకారణం అన్నారు. జి-20 సదస్సులో వసుధైక కుటుంబం, సర్వమత సమభావన అనే భారతీయ విధానాన్ని ప్రపంచానికి చాటిచెప్పే అవకాశం మనకు కలుగుతుందన్నారు. అంబేద్కర్ విగ్రహాలను స్టేట్యూ అఫ్ ఫ్రాటర్నిటీగా పిలవాలని విద్యాసాగర్‌రావు అభిప్రాయ పడ్డారు. కెసిఆర్ స్థాపించే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కూడా స్టాట్యూ ఆఫ్ ఫ్రాటర్నిటీగా పిలవాలని తాను ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి కోరతానన్నారు. ఈ కార్యక్రమంలో గౌరీజీ యువ పురస్కార్ అవార్డు గ్రహీత శ్రావ్యరెడ్డి, ఎబివిపి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డా.జానారెడ్డి, ఝాన్సీ, రాష్ట్రీయ కళా మంచ్ జాతీయ సభ్యులు చక్రవర్తుల వేణు, రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టెలీకన్సల్టేషన్ సేవల్లో తెలంగాణకు మూడో స్థానం

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** టెలీ కన్సల్టేషన్ సేవల్లో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. పెద్ద రాష్ట్రాల కేటగిరీలో 3వ స్థానం సాధించింది. యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా శనివారం ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుక్ మాండవీయ చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆరోగ్య, కుటుంబ సంక్షేమ విభాగం కమిషనర్ శ్వేతామహంతి ఈ అవార్డును అందుకున్నారు. ఈ యేడాది అక్టోబర్ 12 నుంచి డిసెంబర్ 8 వరకు నిర్వ హించిన టెలీ కన్సల్టేషన్ క్యాంపెయిన్‌లో తెలంగాణ సత్తా చాటింది. దాదాపు 2 నెలల కాలానికి 17,47,269 కన్సల్టేషన్స్ పూర్తి చేసింది. ఇందుకుగానూ కేంద్రం నుంచి రాష్ట్రానికి గుర్తింపు లభించింది.
మొదటిస్థానంలో తమిళనాడు, రెండో స్థానంలో ఏపి నిలి చాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5,876 పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలు, బస్తీ దవఖానాలు, సబ్‌సెంటర్ల నుంచి టెలీ కన్సల్టేషన్ ద్వారా 12 రకాలకుపైగా స్పెషాలిటీ వైద్యాన్ని ప్రజలకు అందించడం జరుగుతుంది.
కార్యక్రమం ప్రారంభమైన ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు మొత్తం 27,24,247 మంది టెలీకన్సల్టేషన్ సేవలు పొందారు. టెలీ కన్సల్టేషన్ సేవలో రాష్ట్రానికి మూడో స్థానం లభించడం పట్ల వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్య, ఆరోగ్య సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నదని అభినందించారు. ఆరోగ్య రంగంలో 3వ స్థానంలో ఉన్న తెలంగాణను మొదటిస్థానంలో నిలిపే లక్ష్యంతో పని చేయాలని పిలుపునిచ్చారు.

> యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా ప్రభుత్వం తరపున అవార్డు అందుకున్న శ్వేతామహంతి
> హర్షం వ్యక్తం చేసిన మంత్రి హరీశ్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న మంజులనాథ్, చొక్కారావు తదితరులు

## అంధుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### అఖిల భారత అంధుల సమాఖ్య కార్యదర్శి మంజులనాథ్

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** అంధుల ఉద్యోగనియామకాల్లో మహిళలకోసం ఏర్పాటు చేసిన 6వ రోస్టర్ విధానాన్ని స్త్రీ పురుష వివక్ష లేకుండా సాధరణ అంధులందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని అఃలభారత అంధుల సమాఖ్య కార్యదర్శి మంజులరాథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కాచిగూడ అభినందన్‌లో అఃలభారత అంధుల సమాఖ్య జాతీయ కార్యవర్గ సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంధుల పట్ల చూపిస్తున్న చిన్నచూపు పట్ల మంజుల రాథ్ తీవ్రంగా దుయ్యబట్టారు. 2016లో అందుబాటులోకి వచ్చిన వికలాంగుల చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంధుల సమస్యలను పరిష్కరించడంలో కేంనరద రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదవ తరగతిలో అమలవుతున్న రెండు భాషల మినహాయింపులో ఏదోఒక భాష ఎంపిక చేసుకునే విధానం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఇది అందులవిషయంలో కుదరదని గతంలో మాదిరిగా మూడు బాషలు ఉంచాల్సిందేనని ,గణితం మినహాయింపు ఆప్షన్ కూడా అంధులకే వదిలేయాలని,ఈ దిశగా ప్రభుత్వం తిరిగి చర్యలు తీసుకోవాలని కోరారు.
డ్యాబ్ కార్యదర్శి పొనుగోటి చొక్కారావు మాట్లాడుతూ అంధుల కోసం కొత్తపాఠశాలలు ఏర్పాటు చేయకున్నా కనీసం కొనసాగుతున్న పాఠశాలల్లో అంధ విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని విజ్ఞప్తి చేశారు. వికలాంగుల చట్టాల అమలుకు ఇంచార్జ్‌లను నియమించడం అన్యాయమని, ప్రత్యేకంగా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన కమిషనర్ స్థాయి అధికారిని నియమించాలని ఆయన కోరారు.
సంస్థ జాతీయ సమావేశాలకు హైదరాబాద్‌లో జరిగేందుకు సహకరించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, వాషింగ్టన్ తెలంగాణ సంఘం, సుజాత ఎడ్యూకేషనల్ సొసైటీకి ధన్యవాదాలు తెలిపారు. ఈసమావేశంలో సంస్థ ఉపాధ్యక్షులు ముత్తు సెల్వి, రమేష్ ప్రసాద్‌సింగ్, మహిళా విభాగం అధ్యక్షులు గౌరీసేన్, ఎ.రంగారావు, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల అరెస్టు



నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు పట్టుబడిన అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు.

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల ముఠాను పట్టుకున్నారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 25 లక్షల రూపాయల విలువచేసే గంజాయితో పాటు గంజాయి విత్తనాలు ఒక కారు, ఇంకో ద్విచక్ర వాహనం, నాలుగు సెల్‌ఫోన్‌లను జప్తు చే శారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్, నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ డిసిపి గుమ్మి చక్రవర్తి శనివారం మీడియాకు వెల్లడించారు. పశ్చిమ మండల పరి ధిలోని ధూల్‌పేట్ కు చెందిన ఆకాష్ సింగ్ (32) గంజాయి స్మగ్లర్. చాలా కాలంగా ఇతను గంజాయి క్రయ విక్రయాలు చేస్తున్నాడు. 2021లో ఇతనిపై పిడి అమలు చేసి ఏడాది పాటు జైలుకు తరలించగా ఈ ఏడాది జూన్ నెలలో విడుదలై మళ్లీ ఇదే వృత్తిలో కొనసాగించాడు. ఖమ్మం ప్రాంతానికి చెందిన షేక్ సుభాని (40) అనే మరో గంజాయి స్మగ్లర్ నుంచి ఆకాష్ సింగ్ గంజాయి కొనేవాడు. ఇదే సమయంలో ఒడిషా, ఎపిలోని ఏజెన్సీ ప్రాంతాల నుంచి తనకు తెలిసిన వేరే వ్యక్తుల నుంచి కూడా ఇతను గంజాయి కొంటూ కాటేదాన్‌లో తనకున్న ఇంట్లో దాచి వుంచేవాడు. అక్కడ గంజాయిని చిన్నపాటి ప్యాకెట్లుగా మార్చి తన అనుచరుల ద్వారా జంట నగరాలు, శివారు ప్రాంతాలలో అమ్మేవాడు. కాగా ఆకాష్ సింగ్ గోల్‌మాల్ కా ర్యకలాపాలపై నిఘా వుంచిన నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ శుక్రవారం రాత్రి ఇతని ఇంటిపై దాడి చేసింది. ఈ సందర్భంగా ఆకాష్ సింగ్ పట్టుబడగా అతన్ని విచారించగా అందిన సమాచారం ఆధారంగా మరో రెండు చోట్ల దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ధూల్‌పేట్‌కు చెందిన నీరజ్ ప్రసాద్ తివారి (42)తో పాటు షేక్ సుభాని, సికింద్రాబాద్ వద్ద గల సుచిత్ర ప్రాంతానికి చెందిన రాంజాల్ నరసింహ (43)లు దొరికిపోయారు. వీరి వద్ద నుంచి 72 కిలోల నాణ్యమైన గంజాయితో పాటు 1.8 కిలోల గంజాయి విత్తనాలు,ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం, నాలుగు సెల్‌ఫోన్లు జప్తు చేశారు. కాగా ఈ కేసులో అరెస్టయిన ఆకాష్‌సింగ్‌పై ఇప్పటి వరకు గంజాయి స్మగ్లింగ్‌కు సంబంధించి హైదరాబాద్ పరిధిలో ఐదు కేసులున్నాయి. సుభానిపై ఖమ్మం, రాజమండ్రిలలో గంజాయి స్మగ్లింగ్ కేసులున్నాయి. కాగా ఈ ముఠా నుంచి ఇప్పటి వరకు 23 మంది గంజాయి కొన్నట్లు ఆధారాలు లభించాయి. వీరిని విచారించేందు కు నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ రెడీ అవుతోంది.

## 2003 డిఎస్సీ వృత్తివిద్యా ఉపాధ్యాయులకు ఒపిఎస్ అమలుచేయాలి

- పిఆర్‌టియు టిఎస్ డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** 2003 డిఎస్సీలో ఎంపికైన వృత్తి విద్యా ఉపాధ్యాయులకు పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని పీఆర్‌టీయూ టీఎస్ డిమాండ్ చేసింది. తమకు పాత పెన్షన్ స్కీమ్ అమలు చేస్తూ.. 1985 నుంచి ప్రీ రెగ్యులైజేషన్ పీరియడ్‌ను రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇప్పించేలా చూడాలని కోరుతూ స్కూల్ ఎడ్యుకేషన్ ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి వెంకట్‌రెడ్డి శనివారం పీఆర్‌టీయూ టీఎస్ నేతలను కోరారు. ఇందుకు పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు అసోసియేషన్ నేతలతో శనివారం సమావేశమయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ 2003 డీఎస్సీలతో వృత్తివిద్యా ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం మరియు 1985 నుంచి ప్రీ రెగ్యులరైజేషన్ పీరియడ్‌ను రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కై హైకోర్టుకు వెళ్లవలసిన అంశాలను చర్చించినట్టు తెలిపారు. 2003 డీఎస్సీ ఫైల్ ద్వారా వృత్తి విద్యా ఉపాధ్యాయులకు ఓపీఎస్ ఇప్పించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 179 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వృత్తి విద్యా ఉపాధ్యాయులకు కూడా మొదటి నియామకపు తేది నుంచి ప్రీ రెగ్యులైజేషన్ పీరియడ్‌ను ఖచ్చితంగా ఇప్పించడానికి కృషి చేస్తామని శ్రీపాల్, కమలాకర్ రావు తెలిపారు. జిల్లాల నుంచి వచ్చిన వృత్తి విద్యా ఉపాధ్యాయులు ఉమ్మడి రంగారెడ్డి- మహబూబ్‌నగర్- హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పీఆర్‌టీయూ టీఎస్ అధికార అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటుతో ఆయన గెలుపునకు కృషి చేయటానికి వృత్తివిద్యా ఉపాధ్యాయులు నిర్ణయించడం జరిగింది.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, సత్యం తదితరులు

## గ్రూప్-4 సర్వీస్ పోస్టులను 25 వేలకు పెంచాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** గ్రూప్-4 సర్వీస్ పోస్టులను 9,160 నుంచి 25వేలకు, గ్రూప్-2 సర్వీస్ పోస్టులను 760 నుంచి 4వేలకు పెంచాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.
ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మొత్తం పోస్టులు భర్తీ చేయాలని ఆదేశించినా సంబంధిత అధికారులు డైరెక్ట్ రిక్రూట్ మెంట్ కోటా మొత్తం భర్తీ చేయకుండా దొడ్డి దారిన ప్రమోషన్లు ఇస్తూ నిరుద్యో గులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. గ్రూప్ 4 కింద జిల్లా స్థాయి పోస్టులు ఎన్నివస్తాయో కరెక్టుగా లెక్కలు తేల్చాలన్నారు. జూనియర్ అసిస్టెంట్ పోస్టులు కేవలం సచివాలయం-డైరెక్టరేట్‌లలో మాత్రమే గత 25సంవత్సరాలుగా భర్తీ చేస్తున్నారన్నారు. కానీ జిల్లా మండల స్థాయి ఆఫీసుల్లో భర్తీ చేయడం లేద న్నారు. అందుకే జిల్లా మండల స్థాయిల్లో ఖాళీగా ఉన్న జూనియర్ అసి స్టెంట్ పోస్టులు లెక్కిస్తే 25వేలకు పైగా వస్తాయన్నారు. రాష్ట్ర విభజన తర్వాత అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో ఖాళీ కుర్చీలు కనిపిస్తున్నాయని మెజార్టీ ఉద్యోగులు ఏపీకి వెళ్లిపోయారన్నారు.
సచివాలయం, డైరెక్టరేట్, జిల్లా కార్యాలయాలు, తాలూకా, మండల కార్యాల యాల్లో వేళ సంఖ్యలో ఖాళీలు ఉన్నాయ న్నారు. అలాగే గ్రూప్2 సర్వీసుల్లో 24 ప్రభుత్వ శాఖల పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా కేవలం 14 ప్రభుత్వశాఖల పోస్టులను మాత్రమే నోటిఫై చేశారని మిగతా వాటిని సైతం నోటిఫై చేసి పోస్టుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి నాయకులు ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, నాయకులు నీలం వెంకటేష్, రాజేందర్, రాజ్‌కుమార్, అంజి, చంటి, భూపేష్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ గ్రూపులపై అదనపు మెజిస్ట్రేట్ హోదాలో కొత్వాల్ కొరడా

- భూవివాదంపై ఎనిమిది మందికి బైండోవర్




రౌడీ గ్రూపులకు బైండోవర్ విధించేందుకు అదనపు మెజిస్ట్రేట్ హోదాలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కొత్వాల్ ఆనంద్

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** హైదరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో తొలిసారిగా కొత్వాల్ సి.వి.ఆనంద్ అదనపు జిల్లా మెజిస్ట్రేట్ (ఎగ్జిక్యూటివ్) హోదాలో రౌడీ గ్రూపులపై కొరడా ఝుళిపించారు. పాతబస్తీలోని రైన్‌బజార్‌లో ఓ భూవివాదంలో రెండు రౌడీ గ్రూపులు తరచూ గొడవ పడుతుండడంతో స్థానికంగా శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో ఎనిమిది మందిని కొత్వాల్ ఆనంద్ బైండోవర్ చేశారు. వివరాలు ఇలావున్నాయి.
రైన్‌బజార్‌లోని మౌలాకా చిల్లా ప్రాంతంలో 500 గజాల ప్రైవేటు భూమి ఉంది. వాస్తవానికి ఈ భూమి సంధ్యారాణి అనే మహిళది. ఆమె నుంచి అదే ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి అగ్రిమెంట్ చేసుకోగా అతని కుటుంబంలోని రౌడీషీటర్ అబ్దుల్ బాసిత్‌తోపాటు నలుగురు ఒక గ్రూపుగా ఏర్పడి ఆ భూమిని కాజేసేందుకు యత్నిస్తున్నారు.
ఇదే సమయంలో ఇదే కుటుంబానికి చెందిన మరో రౌడీషీటర్ మహమ్మద్ అబ్దుల్ రవూఫ్ మరో ముగ్గురితో కలిసి ఇదే భూమిపై కన్నేసి తరచూ గొడవకు దిగుతున్నాడు. ఒక భూమిపై ఒకే కుటుంబానికి చెందిన రెండు గ్రూపులు తరచూ గొడవకు దిగుతుండడంతో ఆ ప్రాంతంలో తరచూ శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దీనిపై రైన్‌బజార్ పోలీసులు కొత్వాల్ ఆనంద్‌కు ఒక నివేదిక ఇస్తూ రౌడీ గ్రూపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో రౌడీ గ్రూపులపై చర్యలకు కొత్వాల్ ఆనంద్ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని తన కార్యాలయంలో అదనపు మెజిస్ట్రేట్ హోదాలో కోర్టు తరహాలో ఓ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రైన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ రంజిత్‌గౌడ్‌తోపాటు ఇతర అధికారులు హాజరవగా ఇదే సమయంలో రెండు రౌడీ గ్రూపులకు చెందిన ఎనిమిది మంది హాజరయ్యారు.
ఈ సందర్భంగా భూ వివాదంపై సమీక్షించిన కొత్వాల్ ఆనంద్ ఇదే సమయంలో అదనపు మెజిస్ట్రేట్ హోదాలో రౌడీ గ్రూపులకు చెందిన ఎనిమిది మందిని తీవ్రంగా మందలించారు. అనంతరం ఒక్కొక్కరికి 25 వేల రూపాయల చొప్పున బాండ్ విధిస్తూ బైండోవర్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. యేడాదిపాటు ఆ ప్రాంతంలో ఎలాంటి గొడవలకు పాల్పడవద్దని, శాంతిభద్రతల సమస్యలు సృష్టించవద్దని ఆదేశించారు. ఎప్పుడైనా ఎవరైనా గొడవలకు దిగితే వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపుతానని కమిషనర్ రౌడీ గ్రూపుల సభ్యులను ఘాటుగా హెచ్చరించారు. అనంతరం ఎనిమిది మంది బైండోవర్ తాలూకు పత్రాలను కమిషనర్ కోర్టులో అందజేశారు.

## గిరిజన పురుషులతో పాటే ఆస్తి హక్కుకు మహిళలు అర్హులే



### సుప్రీంకోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, డిసెంబరు10:** వీలునామా లేని ఆస్తికి వారసత్వం, పారం పర్యం హక్కులను గిరిజన పురుషులతో సమానంగా పొందేందుకు గిరి జన మహిళలు అర్హులేనని సుప్రీంకోర్టు చెప్పింది. గిరిజనుడు కాన టువంటి తండ్రి, కుమార్తె తన తండ్రి ఆస్తిలో సమాన వాటా పొం దేందుకు అర్హురాలు అయినప్పుడు, గిరిజన తండ్రికి జన్మించిన కుమా ర్తెకు ఆ హక్కును నిరాకరించడంలో హేతుబద్ధత లేదని తెలిపింది. షెడ్యూల్డ్ తెగల మహిళలకు ఈ హక్కులను వర్తింపజేసే విధంగా చట్టా న్ని సవరించే అంశాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశిం చింది. హిందూ వారసత్వ చట్టంలోని సెక్షన్ 2(2) ప్రకారం షెడ్యూల్డ్ తెగలకు ఈ చట్టం వర్తించదు. ఈ నేపథ్యంలో జస్టిస్ ఎంఆర్‌షా, జస్టిస్ కృష్ణ మురారి ధర్మాసనం స్పందిస్తూ, తండ్రి మరణానంతరం ఆస్తికి వారసురాలయ్యే హక్కును గిరిజన మహిళకు తిరస్కరించడం సరికాదని తెలిపింది. ఈ అంశాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. హిందూ వారసత్వ చట్టంలోని నిబంధనలు గిరిజన మహిళలకు వర్తించకపోవడాన్ని పరిశీలించి, అవసరమయితే తగిన సవరణలు చేయడం గురించి ఆలోచించాలని తెలిపింది. భారత రాజ్యాంగంలోని అధికరణలు 14, 21 ప్రకారం భారతీయులకు హామీగా లభించిన సమానత్వ హక్కులను పరిగణనలోకి తీసుకుని, కేంద్రం తగిన నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావం వ్యక్తం చేసింది. హిందూ వారసత్వ చట్టం అమల్లోకి వచ్చి 70 సంవత్సరాలు అయిందని, ఆ తర్వాత అనేక మార్పులు జరిగాయని, ఇటువంటి పరిస్థితుల్లో కూడా గిరిజన మహిళకు సమానత్వాన్ని నిరాకరించడం సరికాదని పేర్కొంది. అనంతర జీవిత్వం ప్రాతిపదికపై సేకరించిన భూమికి సంబంధించిన నష్టపరిహారంలో వాటా పొందేందుకు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వ్యక్తి కుమార్తెకు హిందూ వారసత్వ చట్టం ప్రకారం హక్కు ఉంటుందా? అని ప్రశ్నిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ ఆదేశాలుఇచ్చింది. ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఈ చట్టంలోని సెక్షన్ 2(2) అమల్లో ఉన్నంతకాలం పార్టీలకు అది వరిస్తుందని తెలిపింది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో కుమార్తెకు తండ్రి ఆస్తిలో వాటా ఇవ్వకపోవడం చట్టం దృష్టిలో తప్పు అవుతుందని అభిప్రాయపడింది. దీనిని సమర్థించలేమని తెలిపింది. సమానత్వం ప్రాతిపదికపై అపీలుదారువైపే మొగ్గు చూపుతున్నట్లు తెలిపింది.

## కాంగ్రెస్ బలోపేతం!

≫ కమిటీల జాబితాలను ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం సాయంత్రం ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కమిటీల నియామకాలను చేశారు. 18 మందితో కూడిన పొలిటికల్ అఫైర్స్ కమిటీ, నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను, 26 మంది జిల్లా అధ్యక్షులను, 24 మంది వైఎస్ ప్రెసిడెంట్లను, 59 మంది జనరల్ సెక్రటరీలను నియమించారు. రాజకీయ వ్యవహారాల కమిటి చైర్మన్‌గా రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్‌ను నియమించారు. రాజకీయ వ్యవహారాల కమిటీలో సభ్యులుగా టిపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, ఎంపీ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి కె. జానారెడ్డి, ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి, మాజీ మంత్రి డా.జె. గీతారెడ్డి, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా, మాజీ కేంద్ర మంత్రి రేణుకచౌదరి, మాజీ ఎంపీ బలరాం నాయక్, మాజీ ఎంపీ మధుయాష్కి, మాజీ మంత్రి చిన్నారెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు,మాజీ ఎమ్మెల్యే వంశీచందర్‌రెడ్డి, సీనియర్ నేత సంపత్‌కుమార్ తదితరులు మొత్తం 18 మంది నియమితులయ్యారు. అలాగే పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అజారుద్దిన్, అంజన్‌కుమార్‌యాదవ్, జగ్గారెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్ కొనసాగనున్నారు. రాజకీయ వ్యవహారాల కమి టీకి వీరు ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులయ్యారు. .
రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పీసీసీ కార్యనిర్వాహక(ఎగ్జిక్యూటివ్) కమిటీ ఏర్పాటు చేసిన అధిష్ఠానం కమిటీలో మల్లు భట్టి విక్రమార్క, వి. హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జానారెడ్డి, జీవన్‌రెడ్డి, గీతారెడ్డి, షబ్బీర్ అలీ, దామోదర రాజనర్సింహా, రేణుకచౌదరి, బలరాం నాయక్, మధుయాష్కి, చిన్నారెడ్డి, శ్రీధర్‌బాబు, వంశీచందర్‌రెడ్డి, సంపత్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, సంభాని చంద్రశేఖర్, నాగం జనార్ధన్‌రెడ్డి, ప్రసాద్‌కుమార్, రామచంద్రారెడ్డి, కొండాసురేఖ, వినోద్, అజారుద్దిన్, అంజన్‌కుమార్‌యాదవ్, జగ్గారెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్, పోడెం వీరయ్య, సీతక్క, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు, పొన్నం ప్రభాకర్, కుసు మకుమార్, కొదండరెడ్డి, అనిల్‌కుమార్, నరేందర్‌రెడ్డి, మల్లురవి, అజ్మతుల్లా హుస్సేన్‌లు తదితరులతో కలిపి మొత్తం 40 మందిని నియమిచింది. ఈ కమిటీలతో పాటు జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,ఉపాధ్యక్షులను అధిష్ఠానం ప్రకటించింది. తొలి విడతలో 26 జిల్లాలకే అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శుల జాబితాను వెల్లడించింది. జిల్లా కమిటీల్లో వైఎస్ ప్రసిడెంట్‌లు 24 మందిని నియమించగా, జనరల్ సెక్రటరీలను 59 మందిని నియమిస్తూ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు.
కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించిన పీసీసీ ఎగ్జిక్యూటివ్, పొలిటికల్ ఆఫైర్స్ కమి టీల్లో పార్టీ సీనియర్ నేత,భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేరు లేక పోవడం చర్చనీయాంశంగా మారింది. స్టార్ క్యాంపెయినర్ పదవిని కూడా ఏఐసీసి తొలగించింది. ఇటీవల మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో ఆయన వ్యవహారించిన తీరుపట్ల అధిష్ఠానం ఆగ్రహంగాఉంది.ఆ సమయంలో ఆయ నకు షోకాజ్ నోటీసు కూడా జారీ చేసింది. కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు కోమటిరెడ్డి అంటీముట్టనట్లు వ్యవహరిస్తూ చేస్తున్న వ్యాఖ్యలు వివాదాస్ప దంగా మారుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నియమించిన కమిటీల్లో ఆయనకు చోటు కల్పించకపోవడం గమనార్హం. కాగా,కోమటిరెడ్డి వెంకటరెడ్డి బిజెపిలో చేరేందుకు యత్నాలు చేస్తు న్నట్లుగా అధిష్ఠానానికి సమాచారం ఉందని తెలుస్తోంది. బిజెపిలో చేరి కేంద్ర మంత్రి పదవిని పొందాలని ఆయన యత్నిస్తున్నారని ప్రచారం. కాంగ్రెస్‌కు రాజీనామా చేసి కేంద్ర మంత్రి పదవిని పొంది బిజెపి తరపున మళ్లీ ఎంపీగా పోటీ చేయాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం.

# ముంచేస్తున్న మాండూస్

**నెల్లూరు, చిత్తూరు, కడప, తిరుపతి జిల్లాల్లో తుఫాను తీవ్ర ప్రభావం**

**పలు ప్రాంతాల్లో కుప్పకూలిన చెట్లు, తెగిన విద్యుత్ తీగలు**

**తమిళనాడులోని మహాబలి పురం సమీపంలో తీరం దాటిన తుఫాను**

**మరో రెండు రోజులు భారీ వర్షాలు**



తిరుపతిలో పెనుగాలులకు వాహనాలపై కూలిన చెట్లు



నెల్లూరు జిల్లా తడలో భారీ వర్షాలకు నీటమునిగిన పంటచేలు

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మండూస్ తుఫాను ప్రభావం స్పష్టంగా కన్పిస్తోంది.గత అర్ధరాత్రి దాటిన తరువాత తుఫాను పుదుచ్చేరి– శ్రీహరికోట మధ్య మహాబలిపురం సమీపంలోతీరం దాటింది. వాయుగుండం బలహీనపడినప్పటికి ఆ ప్రభావంతో నాలుగైదు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.ఈ సముద్రతీరంలో కొనసాగుతున్న అలజడితో మరో రెండు రోజులు ఉత్తర తమి ళనాడు,దక్షిణ ఎపిలోని పలు జిల్లాల్లో అతిభారీ నుంచి భారీ వర్షాలు పడే అవకాశాలు కన్పిస్తున్నాయి.పలు చోట్ల చెట్లు కుప్పకూలి పోయాయి,కొమ్మలు విరిగి రోడ్లపై పడ్డాయి.పలు జిల్లాల్లో వాగులు వంకలు,ఉపనదులు పొంగి ప్రవాహిస్తు న్నాయి.పెన్నా నది వరద నీరు భారీగా చేరుతుంది.పలు జిల్లాల్లో కరెంటు తీగలు తెగిపడటంతో ఆ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంత రాయం కలిగింది. వివిధ జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి.జనవాసాల్లో రోడ్లు నీట మునిగి,ఇండ్లలోకి ప్రవేశించి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తోంది. పంటచేలు నీటమునిగాయి. వానలు సామాన్య జనజీవనంపై తీవ్ర ప్రభావం చూపించింది.ప్రభుత్వం అప్రమత్తమై సహాయక చర్యలను ముమ్మరంగా చేసింది.పలు చోట్లు పునరావాసానికి తరలించింది. నెల్లూరు. తిరుపతి, చిత్తూరు జిల్లాలపై తుఫాను ప్రభావం తీవ్రంగానే ఉంది.నెల్లూరు జిల్లాలో ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుంది.80కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తున్నాయి.తుఫాను ప్రభావం తగ్గే వరకు వేటకు వెళ్మొద్దని మత్స్యకారులకు అధికారులు సూచిస్తున్నారు.
ప్రకాశం జిల్లాలోను వర్ష ప్రభావం కనిపిస్తోంది.మాండుస్ తుఫాను ప్రభావంతో అర్ధరాత్రి నుంచి తిరుపతి,చిత్తూరు జిల్లాల్లో ఈదురు గాలులుతో కూడిన భారీ వర్షం కురు స్తోంది.తిరుపతి నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. ఘాట్ రోడ్డులో వాహనదారులను టీటీడీ, పోలీసు సిబ్బంది అప్రమత్తం చేస్తోంది.తిరుపతికి భారీగా తరలివచ్చిన భక్తులు వర్షంలో తడిసి ముద్దవుతున్నారు. గదుల్లో ఆశ్రయం పొందిన భక్తులు బయటకు రావడం లేదు.నగరంలోని లక్ష్మీపురం, రామా నుజ, అన్నమయ్య కూడళ్లు, పద్మావతిపురం, లీలామహాల్, వెస్ట్ చర్చి, పద్మావతి మహిళా విశ్వవిద్యా లయం, కృష్ణన గర్‌లోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కడప జిల్లాలో తుఫాను ప్రభావంతో పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి, కడప, రాయచోటి, రాజంపేట, పులివెందుల, రైల్వే కోడూరుల్లో భారీ వర్షం కురుస్తుంది. అన్నమయ్య జిల్లాలోను భారీ వానలు కురు స్తున్నాయి. ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగం కంట్రోలు రూమ్‌లు ఏర్పాటు చేసింది. తూర్పుగోదావరిజిల్లాల్లో సన్నటి తుప్పరతో పాటు మోస్తరు వానలు కురుస్తున్నాయి,వానలు భారీగా కురిసే అవకాశం ఉండటంతో వాతావరణ హెచ్చరిక మేరకు అధికారులు అప్రమత్తమయ్యారు. ధాన్యం కొనుగో ళ్లను ముమ్మరం చేసారు. జిల్లాలో ఇప్పటి వరకు 30,126 మంది రైతుల నుంచి 1.46లక్షల 417 మెట్రిక్‌టన్నుల ధాన్యంసేకరించారు. వాన ప్రభావం ధాన్యంపై పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకు న్నారు. మాండూస్ తుఫానుప్రభావంతో తిరుమ లలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వానలు నేపథ్యంలో టిటిడి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది. వర్షం కారణంగా పాపవినాసం, జపాలి, వేణుగోపాలస్వామి ఆలయం,ఆకాశగంగా, శ్రీవారి పాదాలకు వాహనాలను టీటీడీ అనుమతించడం లేదు. ఘాట్‌రోడ్డులో అక్కడక్కడా కొండ చరియలు విరిగిపడుతున్నాయి.ఈ క్రమంలో వాహనదారులకు టిటిడి అప్రమత్తం చేసింది.ఈ పరిణామాల నడుమ తిరుపతిలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎంఎల్ఏ భూమన నాగిరెడ్డి పర్యటించారు, విశాఖ, ఉమ్మడి గోదావరి, కృష్ణా, ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోను, ఇతర జిల్లాలోను తుఫాను కారణంగా మంగు వాతావరణం నెలకుంది.వాతావరణం చల్లబడింది.పగటి ఉష్ణోగ్రతలు 12–18 డిగ్రీల నడుమ ఉన్నాయి. సన్నటి జల్లు వానలు కురుస్తు న్నాయి. తుఫాను కారణంగా కురుస్తున్న వానలు, వరదలపై ఏపీప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఆయా జిల్లా కలెక్టర్లు, అధికారులతో టెలికాన్ఫ రెన్స్‌ను నిర్వహించారు.తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను పర్యవేక్షించడంతో పాటుగా నేడు,రేపు పర్యటించాలని జిల్లా కలెక్ట ర్లును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. రాష్ట్ర విపత్తుల నిర్వాహణాధికారి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో శుక్రవారం అర్ధరాత్రిదాటిన తరువాతనుంచి శనివారం ఉదయం వరకు అన్నమయ్య జిల్లాలో 23.3మిమీ, చిత్తూరు జిల్లాలో 30.5 మిమీ, ప్రకాశం జిల్లాలో 14.1 మిమీలు, నెల్లూరు జిల్లా లో 57.6మిమీలు, తిరుపతి జిల్లాలో 75.7 మిమీలు,కడప జిల్లాలో 14,5 మిమీల వర్షపాతం కురిసింది. లభించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలోని ఆరుజిల్లాలోని 109 ప్రాంతాల్లో 64.5 మిమీటర్లు వర్షపాతం నమోదైంది. తుఫాను ప్రభావంతో పలు తీరాల్లో సముద్రం 10 నుంచి 20 మీటర్లు మేరకు సముద్రం ముందుకు వచ్చాయి. తిరుపతితో పాటు పలునగరాల్లో వర్షపు నీరు రోడ్లు పైకి రావడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికలిగింది. విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కడప, చిత్తూరు నగరాలపైన తుఫాను ప్రభావం చూపింది.



కడప జిల్లాలో తుఫాను ధాటికి ధ్వంసమైన అరటి తోటలు

# తిరుమల-తిరుపతి అతలాకుతలం

### పెనుగాలులకు కూలిన చెట్లు

### పాపవినాశనం, శిలాతోరణం, శ్రీవారి మెట్టుదారి మూసివేత



తిరుపతి జిల్లా సోమలలో వరదలకు కొట్టుకుపోయిన రోడ్డు

**తిరుమల, డిసెంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన మాండూస్ తుఫాన్ తమిళనాడు పుదుచ్చేరి వద్ద తీరం దాటిన తరువాత తిరుపతి జిల్లాను అతలాకుతలం చేసింది. శని వారం వేకువజామున నుంచి జోరువాన కురవ డంతో తిరుపతి నగరం, తిరుమల సప్తగిరులు జల మయమయ్యాయి. జోరువానకు తోడు బలమైన ఈదురుగాలులు వీయడంతో తిరుమలలోని ఏఎన్‌సి ప్రాంతంలో భారీ వృక్షం నేలకూలింది. తిరుపతి నగరంలో పలుకాలనీల్లో చెట్లు కూలిపోవడం, రోడ్లపై నీరుమోకాటిలోతు నిలచిపోయింది. తిరు పతి లక్ష్మీపురం కూడలి సమీపంలోని కెనడీనగర్‌లో విద్యుత్‌స్తంభం నేలకొరిగింది. భారీ వృక్షం విరిగి పడటంతో ఓ కారు పాక్షికంగా ధ్వంసమైంది. 25ఇళ్లు వరదనీటితో మునకకు గురయ్యాయి. శనివారం ఉదయానికి మాండూస్ బీభత్సం సృష్టిం చింది. తిరుమలలో కూడా వేకువజామున నుంచి బలమైన వర్షం కురవడంతో వరదనీటితో జలమయమైంది. శ్రీవారి ఆలయం ముందు పరిసరాల్లో నీరునిలి చింది. ప్రధాన జలాశయాలు దాదాపు పూర్తిగా వరదనీటితో నిండి జలకళ సంతరించుకున్నాయి. పాపవినాశనం గేట్లను తెరవడంతో వరద నీరు ఔట్‌ఫ్లో సమీపంలోని అటవీ ప్రాంతంలోకి వది లారు. లోతట్లు ప్రాంతాలను అప్రమత్తం చేసి బాధితులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూశారు. సప్తగిరుల కొండల్లోంచి భారీగా వరదనీరు చేరడంతో శ్రీనివాసమంగాపురం సమీపంలోని శ్రీవారిమెట్లు కాలినడక దారి మెట్లపై భారీగా వరదనీరు రావడంతో దారిని తాత్కాలికంగా మూసివేశారు. తిరుమలలో నూపాప వినాశనం, శిలా తోరణం, శ్రీవారిపాదాలకు వెళ్లేమార్గాలను ఉదయం నుంచే టిటిడి అధికారులు ముందు జాగ్రత్తగా మూసేసి రాకపోకలనునిషేధించారు. ఈ మార్గంలో భక్తులరాకపోకలను ఆదివారం మధ్యాహ్నం వరకు నిలుపుదలచేయనున్నారు. ఇదిలా ఉండగా మాండూస్ తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా తిరుమల, తిరుపతిలో భారీ వర్షం కురు స్తుండటంతో తిరుమలకు వచ్చే రెండో ఘాట్ మార్గంలో ద్విచక్రవాహానాలను నిలుపుదల చేశారు. ఉదయం నుంచి ఘాట్‌లో పూర్తిగా ద్విచక్రవాహ నాలను అనుమతించలేదు. రెండోఘాట్‌లో వరదనీటి ఉధృతి ఎక్కువగా ఉండటం, బలమైన గాలులు వీయడంతో ఈ చర్యలు తీసుకున్నారు. తిరుమలకొండపై కూడా ఉదయం నుంచి పొగ మంచు దట్టంగా అలముకుంది. మనిషికి మనిషి దగ్గరగా చేరవరకు గుర్తించలేని పరిస్థితి ఏర్పడింది. దేవదేవుని ఆలయం కూడా పొగమంచుతో కమ్మే సింది. ఆలయంలోపలకు వెళ్లే భక్తులు, దర్శనా నంతరం వెలుపలకు వచ్చే భక్తులు అప్రమత్తంగా ఉన్నారు. ఆలయం పరిసరాలు పూర్తిగా పొగ మంచుతో కమ్మేయడంతో భక్తులు కూడా కొంత ఇబ్బంది పడ్డారు. తుఫాన్ బీభత్సంతో విద్యా సంస్థ లకు సెలవులు ప్రకటించారు. మొదటిఘాట్‌లోనూ వరదనీరు ప్రవహించే చోట్ల విజిలెన్స్‌సెక్యూరిటీ సిబ్బందిని నియమించి వాహన దారులను, అలిపిరి మార్గంలో కాలినడక భక్తులకు జాగ్రత్తలు సూచిస్తు న్నారు. తిరుమలలో పలు ప్రాంతాలు వరదనీరు చేరింది. ఆటోక్లినిక్ వాహానాలను, క్రేన్‌లను సిద్దంగా ఉంచుకున్నారు. తిరుమల కొండపై,శ్రీవారి మెట్టుదారి, ఘాట్‌రోడ్లపై పరిస్థితిని ఎప్ప టికప్పుడు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్ క్రిందిస్థాయి అధికారు లను అప్రమత్తం చేస్తూ సమాచారం సేకరిస్తు న్నారు. శనివారం రాత్రి 11గంటలకే రెండోఘాట్‌లో వాహానాలను తాత్కాలికంగా నిలుపుదలచేశారు. మాండూస్ తుఫాన్ తీరం దాటడంతో బీభత్సం సృష్టించింది. శనివారం సాయంత్రం వరకు తిరుమలలో ఎడతెరపిలేని వాన కురిసింది. పూర్తిగా మారిన వాతావరణంతో చలిగాలులు బలంగా వీస్తున్నాయి.




## విజయవాడ రైల్వే స్టేషన్‌లో క్యూఆర్ కోడ్ విధానం

### ప్రయాణికులకు తప్పిన తిప్పలు

### యుటిఎస్ యాప్ అందుబాటులోకి

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:**విజయవాడ రైల్వే ప్రయాణీకులకు టికెట్‌ల కోసం కం గారుపడుతూ బండి రావడానికి అర్ధగంట ముందునుంచే క్యూలైన్లో నిలబడే కష్టాలు తప్పాయి. రైల్వే స్టేషన్‌లో ఎక్కువ సేపు వేచిఉండకుండా, కాళ్లు నొప్పి పుట్టేలా క్యూలో నిల్చోకుండా క్యూ ఆర్ కోడ్‌ను అధికారులు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఫలితంగా దానిని స్కాన్ చేసి కావాల్సిన టికెట్‌ను తీసుకొనే వెసులుబాటు ప్రయాణీకులకు లభించింది. ప్రయాణీకుల రద్దీని తగ్గించేందుకు యూటిఎస్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి విస్తృతంగా ప్రచారం చేశారు. దీంతో చాలా మంది ప్రయాణీకులు దాని ద్వారానే టికెట్ తీసుకుంటున్నారు. మరీ ముఖ్యంగా ఉదయం వేళ విజయవాడ నుండి విశాఖ,చెన్నై,సికింద్రాబాద్ ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్ల ప్రయాణీకులు జనరల్ టిక్కెట్ల కోసం పడరాని పాట్లు పడేవాడు. చాలాసేపు ముందుగానే స్టేషన్‌కు చేరుకుని టికెట్ కోసం క్యూలో నిల్చునేవారు.

# హాస్టళ్లలో క్షీణిస్తున్న సంక్షేమం

**చాలీచాలని మెస్ చార్జీలు**

**అర్థాకలితో విద్యార్థులు**

**అరకొరగా కాస్మొటిక్స్**

**ఉమ్మడి రాష్ట్రంలోని చార్జీలే దిక్కు**

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** సంక్షేమ హాస్ట ళ్లలో విద్యార్థులు అర్థాకలితో అలమటిస్తున్నారు. మరో పక్క అరకొర కాస్మొటిక్స్ గతి అవుతున్నాయి. రాష్ట్రం లోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో చాలీ చాలని మెస్ చార్జీలు, అరకొర కాస్మొటిక్ చార్జీలతో విద్యార్థ పడరాని పాట్లు పడు తున్నారు. కరోనాకు ముందు నిర్ణయించిన మెస్ చార్జీలనే ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. ఇక కాస్మొటిక్స్ చార్జీలు అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నవాటినే అమలు చేస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగు ణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచకపోవడంతో నాణ్యత లేని, నాసిరకం భోజనమే కాకుండా, తలకు రాసుకునే నూనె సైతం కరువైందని సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు అందిస్తున్న మెస్ చార్జీలు ఏ మూలకూ సరిపోవడం లేదు. కరోనా వైరస్ తర్వాత అన్నింటి ధరలు రెట్టింపు కంటే మించి పెరిగాయి. ఈ పెరిగిన ధరలతో నాణ్యమైన భోజనం అందడం లేదు. నీళ్ల చారు, పుచ్చిన కూరగాయలు వంటి వాటితో కాలం గడుపుతుండటంతో పౌష్టికాహార లోపంతో పలువురు విద్యార్థులు కొట్టు మిట్టాడుతున్నారు. నెలలో నాలుగు సార్లు ఇవ్వాల్సిన మాంసాహారాన్ని ఒకటి, రెండు రోజు లకు కూడా ఇవ్వడం లేదు. 2017–18 సంవత్సరంలో మెస్ చార్జీలను తరగతుల వారీగా 950 రూపాయల నుండి 1,500 రూపాయలకు పెంచారు. తరగతులను పరిగణనలోకి తీసుకుని ఒక్కో విద్యార్థికి రోజుకు 31.66 రూపాయల నుండి 50 రూపాయలుగా నిర్ణయించారు. చిన్న పిల్లలకు మెస్ చార్జీలు 950 రూపాయలుగా నిర్ణయించి రోజుకు 31.66 రూపాయల చొప్పున ఖర్చు చేస్తున్నారు. అయితే భారీగా పెరిగిన ధరలకు అనుగు ణంగా కనీసం 60 శాతం వరకూ మెస్ చార్జీలు పెం చాల్సిన అవసరం ఉందని అధికారవర్గాలే భావిస్తు న్నాయి. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాలేజీ హాస్టళ్ల విద్యార్థులకు 1,500 రూపాయల నుండి 3 వేల రూపా యల వరకూ పెంచాలనే డిమాండ్ వారి తల్లిదండ్రుల నుండి వస్తోంది. ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎనిమిదేళ్లు అయినా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు ఇచ్చే కాస్మొటిక్ చార్జీలు మాత్రం పెరగ లేదు. ఉమ్మడి రాష్ట్రంలో 14 ఏళ్ల క్రితం పెంచిన చార్జీలనే ఇప్పటికీ అమలు చేస్తున్నారు. ప్రతీ ఏటా కాస్మొటిక్ రేట్లు, ముఖ్యంగా కరోనా తరువాత భారీగా వాటి ధరలు పెరిగాయి. అయితే ఇందుకు అనుగుణంగా సంక్షేమ హాస్టళల్లో ఇచ్చే కాస్మొటిక్ చార్జీలను పెంచ కపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. 2008 సంవత్సరంలో కాస్మొటిక్ చార్జీలను అప్పటి ఉమ్మడి ప్రభుత్వం పెంచింది. అప్పటి నుండి వీటిని సవరించ లేదు. ప్రస్తుతం బాలికలకు నెలకు 75 రూపాయలు, బాలురకు 50 రూపాయలను ఇస్తున్నారు. అది కూడా మూడు, నాలుగు నెలలకు ఒకసారి ఇస్తుం డటంతో పెరిగిన ధరలతో అయోమయంలో కొట్టుమిట్టా డుతున్నారు. అరకొర చార్జీలతో స్నానం సబ్బులు, దుస్తుల సోపులు, టూత్ పేస్టు, బ్రెష్‌లు వంటి వాటిని కొనలేని పరిస్థితి ఉందని అంటున్నారు. కొబ్బరి నూనె, పౌడర్లు, షాంపూలు, బాలికలకు శానిటరీ నాప్కిన్లు, బాలురకు ప్రతీ నెలా క్షవరం వంటి వాటి ఖర్చులకు ఈ సొమ్ము ఏ మూలకూ సరిపోవడం లేదు. మరోపక్క కాస్మొటిక్ చార్జీలు పెంచకపోవడంతో శానిటరీ నాప్కిన్లు కొనలేక తరగతులకు హాజరు కాలేక దుమ్మా కొట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని బాలికలు వాపోతున్నారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా విద్యార్థినులకు నెలకు కనీసం 450 రూపాయల నుండి 500 రూపాయలు, బాలురకు నెలకు 300 రూపాయల నుండి 400 రూపాయల వరకూ కాస్మొటిక్ చార్జీల కింద చెల్లించాల్సిన అవసరం ఉందని సంక్షేమ శాఖలకు చెందిన అధికారులే భావిస్తున్నారు.

## ఎపిలో బిఆర్ఎస్ విస్తరణకు వేగంగా ఏర్పాట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్10:** ఆంధ్రప్రదేశ్‌లో భారత్ రాష్ట్ర సమితి విస్తరణ సన్నాహాలు ఊపందుకున్నాయి. విజయవాడ వేదికగా బిఆర్ఎస రాష్ట్ర కార్యాలయం ఏర్పాటుకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. జక్కంపూడి ఇన్నర్ రింగ్ రోడ్డు హైవే సమీపంలోని 800 గజాల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం నిర్మాణానికి మెటీరియల్ కూడా సమకూర్చారు. ఆ పార్టీ ముఖ్యనేతలు ఇప్పటికే స్థలాన్ని పరిశీలించారు. ఈనెల 18,19 తేదీల్లో మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, జగదీశ్‌రెడ్డి,పువ్వాడ అజయ్ స్థల పరిశీలన అనంతరం సిఎం సిఎం కెసిఆర్ ఈ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలుస్తోంది.

## అప్పులపై చర్చ కోసమే అసెంబ్లీ సమావేశాలు: కోదండరాం


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్10:** అప్పుల మీద చర్చ కోసమే అసెంబ్లీ సమావేశాలు పెడుతున్నారని టిజెఎస్ అధ్యక్షులు కోదండరాం అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ వద్ద కొత్త ఆలోచనలు లేవని, ఉన్నవి పూర్తిగా విఫమయ్యారని విమర్శించారు. టిఆర్ఎస్‌ను వదులుకోవటం అంటే తెలంగాణ ఆకాంక్షలను వదులుకోవడమే అని కోదండరాం అన్నారు. బిఆర్ఎస్‌గా మారిన తర్వాత తెలంగాణకు ఎటువంటి సంబంధం లేదన్నారు. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా లేకుండా పోయిందని ఆరోపించారు.

# 'నారప్ప' రెవెన్యూ మొత్తం ఛారిటీకి ఇస్తాం: నిర్మాత సురేష్‌బాబు



విక్టరీ వెంకటేష్ బర్త్‌డే కానుకగా డిసెంబర్ 13న 'నారప్ప' చిత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లలో విడుదల చేస్తున్నామని మేకర్స్ తెలిపారు. వెంకటేష్ హీరోగా సతీష్ ప్రొడక్షన్స్, విక్రియేషన్స్ నిర్మాణంలో శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందింది ఈ చిత్రం.. కరోనా పరిస్థితుల కారణంగా అప్పట్లో ఈచిత్రం ఓటిటిలో విడుదలైంది.. ఇపుడు ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.. ఈనేపథ్యంలో నిర్మాత సురేష్ బాబు మాట్లాడారు. డిసెంబర్ 13న వెంకటేష్ పుట్టినరోజు అని తెలిపారు ప్రస్తుతం బర్త్‌డే రోజుల్లో అభిమానులు, ప్రేక్షకుల కోసం సినిమా రిలీజ్‌ను ఒక ఈవెంట్‌లా చేసి విడుదల చేయటం మంచి పరిణామం అన్నారు. ఈ నేపథ్యంలో ఏసినిమా చేద్దామని అలోచిస్తుంటే అభిమానులు నారప్పను థియేటర్‌లో చూడాలని ఉందని కోరారని, దీంతో బర్త్‌డే సందర్భంగా ఒక రోజు థియేటర్లలో విడుదల చేస్తామని, అమెజాన్‌కు రిక్వెస్ట్‌చేశామని వారు ఒకే చెప్పారన్నారు.. రెవెన్యూ గురించి ప్రస్తావన వచ్చినపుడు ఇందులో వచ్చే రెవెన్యూ మేం తీసుకోమని చెప్పామి, ఇందులో ఎంత రెవెన్యూ వచ్చినా ఆ మొత్తాన్ని చారిటీకి ఇచ్చేస్తామన్నారు. ప్రత్యక్షంగా , పరోక్షంగా చారిటీల కోసం పనిచేస్తున్నానని, విజ్ఞాన జ్యోతి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ కోసం ఎక్కువ సమయం పనిచేస్తున్నట్టు తెలిపారు. పిల్లల్ని చదివిస్తే దానికి కంటే మెరుగైన అభివృద్ధి ఈదేశానికి మరొకటి ఉండదని భావిస్తానని అన్నారు. అలాగే పర్యావరణం కోసం కొంత పనిచేస్తున్నానని అన్నారు.

# కెప్టెన్ మిల్లర్‌లో శివరాజ్‌కుమార్




నేషనల్ అవార్డు విన్నర్, సూపర్‌స్టార్ ధనుష్ భారీ పీరియాడికల్ మూవీ కెప్టెన్ మిల్లర్.. 1930–40ల నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే హయ్యస్ట్ బడ్జెట్ మూవీగా రూపొందుతోంది. అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని సత్యజ్యోతి ఫిలింస్ పతాకంపై టిజి త్యాగ రాజన్ సమర్పణలో సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జి.శరవణన్, సాయి సిద్ధార్థ సహనిర్మాతలు.. భారీ తారాగణం ఉన్న ఈచిత్రం కోసం చాలా మంది పనిచేస్తున్నారు. ప్రామిసింగ్ హీరో సందీప్ కిషన్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రంలో తాజాగా కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్ కుమార్ చేశారు.. కెప్టెన్ మిల్లర్‌లో ఆయన కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈమేరకు సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈచిత్రంలో ధనుష్‌కి జోడీగా హీరోయిన్లు ప్రియాంకమోహన్, నివేదిత సతీష్ నటిస్తున్నారు.. తెలుగు, తమిళ, కన్నడ , హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు.

# సందేశాత్మక చిత్రంగా 'నమస్తే సేట్‌జీ'



వాస్తవిక స్థితిగతులే కథాంశంగా సినిమా రూపొందించటం దర్శకుడికి సాహసమే అయినప్పటికీ ప్రయత్నంలో లభించే సంతృప్తి మరెక్కడా దొరకదని సినీహీరో యువ దర్శకుడు తల్లాడ సాయికృష్ణతెలిపారు.. ఒక కిరాణాషాపు వ్యక్తి నేపథ్యంలో నమస్తే సేట్‌జీ.. అనే సినిమాను నిర్మించామని ఆ సినిమా హీరో, దర్శకుడు తల్లాడ సాయికృష్ణ తెలిపారు. శ్రీఅన్నపూర్ణ క్రియేషన్స్ బ్యానర్‌పైన నిర్మించిన ఈచిత్రం జీ సినిమాలో విడుదల కానుంది.. ఇందులో తల్లాడ సాయి కృష్ణ, స్వప్నాచౌదరి అమ్మినేని ముఖ్య తారాగణంగా నటించారు. హైదరాబాద్‌లో ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. కార్యక్రమంలో సినిమా ప్రొడ్యూసర్ తల్లాడ శ్రీనివాస్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, మాట్లాడారు.

# 17న రాబోతున్న 'మెరీనా'



తమిళ ప్రేక్షకులకే కాదు తెలుగు వాళ్లకు కూడ దగ్గరైన హీరో శివ కార్తికేయన్. నటుడిగా మంచి గుర్తిం పు తెచ్చుకున్నారాయన.. ఆయన నటించిన మెరీనా చిత్రం తెలుగులో విడుదల కానుంది.. ఇందులో ఆయన సరసన ఒవియా హీరోయిన్‌గా నటించింది. పలు హిట్ చిత్రాలను రూపొందించిన పాండి రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్‌విఆర్ మీడియా. ప్రై. లి. పతాకంపై ప్రముఖ నిర్మాత శ్రీమతి సిజె శోభ ఈసినిమాను తెలుగులోకి అనువదిస్తున్నారు.. ఈ నేపథ్యంలో నిర్మాత శోభ మాట్లా డారు. ఈనెల 17న ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నామని తెలిపారు. చక్కటి కామెడీ డ్రామాతో ఆద్యంతం ఆకుట్టుకునేలా ఉంటుందన్నారు. హీరోహీరోయిన్లు తమ పాత్రకు ప్రాణం పోశారన్నారు. తమిళంలో రెండు స్టేట్ ఫిల్మ్ అవార్డులతోపాటు ప్రేక్షకుల రివార్డులను అందుకుందన్నారు. తెలుగు ప్రేక్షకులకు కూడా ఈచిత్రం బాగా ఆకట్టుకుంటుందనే నమ్మకంతో ఉన్నామన్నారు. కాగా తెలుగులో ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాత నట్టి కుమార్ పంపిణీ చేస్తున్నారు.

# 'లవ్ యూ రామ్' టీజర్

దర్శకుడు కె.దశరథ్ అందిస్తున్న కథతో తెరకెక్కుతున్న చిత్రం లవ్ యూ రామ్... ఈచిత్రానికి డివై చౌదరి దర్శకత్వంలో వహిస్తున్నారు. డివై చౌదరి, కె.దశరథ్ కలిసి మన ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీ చక్ర ఫిలింస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇటీవలే విడుదలైన ఈచిత్రం ఫస్టలుక్, థీమ్ వీడియోకు మంచి స్పందన వచ్చింది.. రోహిత్ బెహల్, అపర్ణ జనార్థనన్ జంటగా నటిస్తున్నారు. ఈసినిమా టీజర్‌ను ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ విడుదల చేశారు.. లవ్‌స్టోరీతపాటు సినిమాలోని ఎమోషనల్ పార్ట్‌ను కూడ టీజర్‌లోచూపించారు. లవ్ యూ రామ్ దశరథ్‌మార్క్ లవ్‌స్టోరీగా రూపొందుతోంది..ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని టీజర్ స్పష్టం చేస్తోంది.. రోహిత్ బెహల్ ట్రెండీగా కన్పించారు.. అపర్ణ జనార్ధనన్ యాప్ట్ చాయిస్‌గా ఉంది.. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో తెలంగాణ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడారు. ఈసినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు హరీశ్‌శంకర్, కె.దశరథ్, డివై చౌదరి, రోహిత్ బెహల్, అపర్ణ తదితరులు మాట్లాడారు.ప్రస్తుతం ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది..







## పఠాన్ రూపంలో మరో ట్రీట్

ఇయర్ ఎండింగ్ డే డిసెంబర్ 31 నైట్ సెలబ్రేషన్ మూడ్‌లో ప్రపంచ యువత ఉందిపుడు.. అయితే అలాంటి యువత కోసం మిడ్‌నైడ్ ఫుల్ ట్రీట్ ఇచ్చేందుకు పలు నిర్మాణ సంస్థలు సన్నాహాలు మొదలెట్టాయి.. డిసెంబర్ 31న మిడ్‌నైట్ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపిక నుంచి బ్యాక్‌టు బ్యాక్ స్పెషల్ ట్రీట్ అందనుందనే టాక్ విన్పిసోతనంది. ఇది ప్రభాసన ఫ్యాన్స్‌కు శుభ వార్త అని కూడ అంటున్నారు. ఆరోజు రాత్రి కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ 'ప్రాజెక్టు కే' యూనిట్ అద్భుతమైన టీజర్‌ను అందిస్తుందని ప్రభాస్,దీపిక అభిమానులు ఆసక్తిగా ఎదురుచూ స్తున్నారు. అయితే దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. ఏడాది ముగింపునకు చాలా ముందే దీపిక పఠాన్ రూపంలో మరో ట్రీట్‌కు రెడీఅవుతోందనే మాట తెలిసింది.. కింగ్ ఖాన్ షారూక్‌తో కలిసి దీపిక పఠాన్ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే.. ఈసినిమా నుంచి తొలిపాటను డిసెంబర్ 12న విడుదల చేయనున్నట్టు యూనిట్ ప్రకటించింది.. పఠాన్ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందుంలో ఆద్యంతం కట్టిపడేసే డాన్స్ నెంబర్'బేషరం రంగ్' పాటతో హీట్ పెంచేందుకు టీం సిద్ధమవుతోందని మేకర్స్ ప్రకటించారు. ఈ పార్టీసార్‌లో దీపిక కిల్ చేసే చిల్లింగ్ లుక్‌లో కన్పించనుందని, దీపికా పడుకొనే కెరీర్‌లోనే హాటెస్ట్ సాంగ్స్‌లో ఒకటిగా నిలుస్తుందని అంటున్నారు.

# అరిటాకులో అచ్చ తెలుగు భోజనం లాంటిది

స్టార్ డైరెక్టర్ ఎస్వీకృష్ణారెడ్డి తెరకెక్కిస్తున్న చిత్రం ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు.రాజేంద్ర ప్రసాద్, మీనా ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. కె,అచ్చిరెడ్డి సమర్పణలో అమ్ము క్రియేషన్స్, కల్పన చిత్ర పతాకంపై శ్రీమతి కోనేరు కల్పన నిర్మిస్తున్నారు. ఈచిత్రలంఓ సోహెల్, మృణాళిని జంటగా నటిస్తున్నారు. తదిదశ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది.. ఈచిత్రం నుంచి తొలి లిరకల్



అల్లసాని వారి అల్లిక.. సాంగ్ విడుదల కార్యక్రమం నిర్మాత సి.కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా తాజాగా విడుదల చేశారు. ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఫస్ట్ లిరికల్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రముఖ దర్శకుడు వివి వినాయక్, చిత్ర సమర్పకుడు ప్రముఖ నిర్మాత కె.అచ్చిరెడ్డి, తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు బసిరెడ్డి, కెమెరామెన్ రామ్ ప్రసాద్, నిర్మాత సి.కల్యాణ్, హీరో సోహెల్, సుమన్ టివి క్రియేటివ్ హెడ్ ప్రభు, దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, సంతోషం సురేష్ కొండేటి,నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్నకుమార్, ప్రముఖ నిర్మాతలు దామోదర్, రామసత్యనారాయణ, ఆచంట గోపీ,మలినీడి సత్యనారాయణ ప్రసంగించారు.

# 'అన్‌స్టాపబుల్' మోషన్ పోస్టర్

రచయితగా తనదైనశైలి ముద్రవేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం అన్‌స్టాపబుల్.. బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్నారు.. నక్షత్ర, అక్సా ఖాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఎ2బి ఇండియా ప్రొడక్షన్ హౌస్‌లో రజిత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. హైదరాబాద్, నిజామాబాద్, గోవా లో చిత్రీకరణ జరుపుకున్న ఈచిత్రం షూటింగ్




పూర్తి చేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. తాజాగా ఈచిత్రం మోషన్ పోస్టర్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. డైమండ్ రత్నబాబు, చిత్ర నిర్మాత రజిత్‌రావు మాట్లాడారు. బిత్తిరి సత్తి, షకలక శంకర్, పృధ్వీ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి కోప్రొడ్యూసర్లుగా షేక్ రఫీ,. బిట్టు, రాము పురగొండ వ్యవహరి స్తున్నారు.. త్వరలో ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని ఎ2బి సంస్థ నిర్మాత రజిత్‌రావు తెలిపారు.

# 'డెవిల్' కోసం కొత్తలుక్..




'నందమూరి' వారసుడు నందమూరి కళ్యాణ్‌రామ్ ఇపుడు మంచి ఫాంలో ఉన్నారనే సంగతి తెలిసిందే. బింబిసార వంటి బ్లాక్‌బస్టర్ అందుకున్నారు. ప్రస్తుతం కథల ఎంపికలో చాలా ఆచితూచి వ్యవహరిస్తున్నారు. కొత్త సినిమాలకు ఆయన ఒకే చెబుతున్నారు.. డిఫరెంట్ జానర్ కథలను ఎంపిక చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే అమిగోస్–డెవిల్ వంటి వైవిధ్యమైన చిత్రాలను సెట్స్‌పైకి తీసుకెళ్లారు. రెండు వేటికవి ప్రత్యేకతలను కలిగి ఉన్నాయి.. ఇక డెవిల్ విషయా నికొస్తే కళ్యాణ్‌రామ్ చాలా కఠోర శ్రమ చేస్తున్నారు. శారీరకంగా ప్రత్యేకంగా సిద్ధమవుతున్నట్టు తెలిసింది.. లుక్ పరంగా ఛేంజోవర్ తీసుకురావాలనే ఆయన కొత్త లుక్ కోసం ట్రై చేస్తున్నారు. ప్రస్తుతం ఈచిత్రానికి సంబంధించి షూటింగ్ తమిళనాడులోన కారైకుడిలో జరుగుతోంది.. 20 రోజులపాటు అక్కడ ఏకధాటిగా షూటింగ్ జరగనుంది.. తాజాగా ఈచిత్రం కథాంశం తెలిసింది. ఇది ఓ పీరియాడిక్ స్టోరీ అని సమాచారం.. ఇందులో ఆయన బ్రిటీష్ సీక్రెట్ ఏజంట్ పాత్రలో కన్పించనున్నారని తెలిసింది.

# 'రౌడీ అల్లుడు'కు మరో వెర్షన్‌లా ఉంటుంది

**మాస్‌మహారాజా రవితేజ , కమర్షియల్ మేకర్ త్రినాధరావు నక్కిన మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. రవితేజ సరసన టాలీవుడ్ భామ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. టివి విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతోంది. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత. ఈనెల 23న ఈచిత్రం విడుదల కానుంది. ఈసందర్భంగా కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందించిన ప్రసన్న కుమార్ బెజవాడ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.**



రవితేజగారిని దృష్టిలో పెట్టుకుని ఆయన కోసమే రాసుకున్న కథ ఇది.. ఆయన నుంచి వరుసగా సీరియస్ సినిమాలు వస్తున్నాయి. రవితేజగారి బలం ఎంటర్‌టైన్‌మెంట్, మా బలం కూడ అదే. ఇద్దరం కలిసి మంచి ఎంటర్‌టైనర్ చేయాలని ధమాకా చేశాం.. ఇందులో ద్యూయల్ రోల్ ఉంటుంది.. ఒక రిచ్ క్యారెక్టర్, ఒక పూర్ క్యారెక్టర్ ఉంటుంది. ఒక

**-'ధమాకా' రచయిత ప్రసన్నకుమార్ బెజవాడ**

ఇన్సిడెంట్ రెండు డిఫరెంట్ క్యారెక్టర్లు ఎలా చూస్తారనే దానిపై బేస్ అయిన సినిమా ఇది. రౌడీ అల్లుడుకు మరో వెర్షన్ అనుకుంటు న్నాను. రవితేజగారికి నేను స్క్రిప్టు చెప్పాలంటే నేను పెద్దగా కష్టపడలేదు. నాలోపలే ఒక చిన్న రవితేజ ఉన్నాడని నా ఫీలింగ్.. నా గత సినిమాలు చూసినా, అందులో హీరో పాత్రల్లో రవితేజగారి ప్రభావం ఉం టుంది.. తెలియకుండానే ఆయన ఇంపాక్ట్ నాలో ఉంది.. అందకే పెద్దగా కష్టపడ్డా నని అనుకోను.. నేను ఏదీ దాచను.. నేను పేపర్లు ఇచ్చి వెళ్లిపోయే రైటర్‌ను కాను.. సినిమా ప్రాసెస్‌ని ఎంజాయ్ చేస్తాను.. సినిమా సెట్‌లో ఉంటాను. ప్రతి దశలో అందుబాటులో ఉంటాను.. నేనుపెట్టిన ఎఫర్ట్‌కి తగ్గట్టే, ఇవ్వాల్సిందే ఇస్తాను. ఈచిత్రంలో రావు రమేష్‌గారు, హైపర్ ఆది కాంబినేషన్ అవుట్ స్టాండింగ్‌గా ఉంటుంది. వాళ్ల కన్పిస్తే చాలు నవ్వులు పుట్టుకొస్తాయి.. కొంతమందికి సినిమా చూపించాం. చూసిన వారంతా అవుట్ స్టాండింగ్ అంటున్నారు. ఆలీగారి పాత్రకూడ బాగుంటుంది. రైటర్‌గా చాలా ఆనందంగా ఉంది. బెటర్ లైఫ్ స్టయిల్ వచ్చింది. అమ్మానాన్నలకు బెటర్ లైఫ్ స్టైయిల్ ఇవ్వగలుగుతున్నాం.. ఇంట్లో వాళ్లకి కావాల్సింది ఇవ్వగలుగుతున్నాను.. వాళ్ల అవసరాలను తీరుస్తున్నపుడు మనం సక్సెస్ అయ్యామనే ఫీలింగ్ కలుగుతుంటుంది.. హిందీతో బిగ్ ధమాకా పేరుతోవిడుదల చేస్తున్నాం.. ధమాకా హిందీలో కూడ బావుంటుంది.. రవితేజగారికి హిందీలో మార్కెట్ బావుంటుంది. అక్కడ కూడ ధమాకా హిట్ కొడితే హ్యాపీ.. నాగార్జునగారి కోసం ఒక స్క్రిప్టు చేస్తున్నాను.. ఇది రీమేక్ అని టాక్ వస్తుంది. అది వాస్తవం కాదు.. నాసొంత కథే. విశ్వక్‌సేన్ చేస్తున్న దాస్‌కా ధమక్కీ షూటింగ్ పర్తిచేసుకుంది. మరోచిన్న సినిమా చేస్తున్నా.

# నటుడిగా నాకు గుర్తింపు తెస్తుంది...



రక్తకన్నీరు నాగభూషణం మనుమడు, దర్శకుడు మీర్ తనయుడు అబీద్ భూషణ్ నటిస్తున్న తాజా చిత్రం శాసన సభ.. ఈనెల 16న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ పాన్‌ఇండియా చిత్రంలో ఇంద్రసేన హీరో... భూషణ్ ఈచిత్రంలో కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈనెల 16న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఈసందర్భంగా భూషణ్ మాట్లాడారు.. పొలిటికల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రంలో ఓప్రముఖ రాజకీయ నాయకుడు వైఎస్సార్‌కు దగ్గరగా ఉన్న పాత్రలో కన్పించబోతున్నానని అన్నారు. ఆయన ఇన్‌స్పిరేషన్‌తో శాసనసభలో నేను ఈ గొప్ప పాత్ర పోషఫించానని అన్నారు. ఎన్నికల సమయంలో ఆయన ప్రజలతో కలిసిపోయిన విధానం, ఆయనలోని లీడర్‌షిప్ క్వాలిటీస్ నాపాత్రకు ప్రేరణ ఇచ్చాయన్నారు. తప్పకుండా ఈ చిత్రం నాకు నటుడిగా మంచి పేరును తెస్తుందనే నమ్మకం ఉందన్నారు.

# ఎంటర్‌టైన్ చేయటానికి వస్తున్న 'ధర్మహ'



పిఎస్ఆర్ ప్రొడక్షన్స్, ఎంఆర్ఆరన క్రియేషన్స్ వైపిబిఆరన ఆర్ట్స్ పతాకంపై ఆకాశవాణి ప్రభు, ప్రమీలారాణి, ఈషాన్, తుల్యజ్యోతి, యువరాజ్ తదితరులు నటిస్తున్న చిత్రం ధర్మహ.. విజయ్‌కుమార్ యల్కోటి దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రశాంత్ కుమార్ పరిగెల, సతీష్‌కుమార్ చిప్పగిరి సంయుక్తంగా నిర్మిస్తు న్నారు. ఈచిత్రానికి రంగురాజేందర్, శ్రీధర్ సహ నిర్మాతలుగా వ్యహరిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ పూర్తిచేసుకుంది. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. చిత్ర నిర్మాతలు మాట్లా డుతూ, దర్శకుడు చెప్పిన కథ మాకు నచ్చటంతో ఈసినిమాను మొదలుపెట్టామన్నారు. మంచి కథతో వస్తున్న చిత్రమన్నారు. రెగ్యులర్ ఫిల్మ్‌గా ఉండదని అన్నారు. తప్పుచేసిన వాడిని శిక్షించటమే ధర్మహ చిత్ర కథాంశమన్నారు. ప్రేక్షకులకు కచ్చితంగానచ్చుతుందని అన్నారు. టైటిల్‌కు తగ్గట్టే సినిమా ఉంటుందన్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోందని అన్నారు. చిత్ర దర్శకుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ, ఇండస్ట్రీకి వచ్చిన మా నిర్మాతలు ప్రశాంత్‌కుమార్, సతీష్‌కుమార్‌లు ఇలాంటి మంచి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే అవకాశం ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు.. కథకు తగ్గట్టు ఆకాశవాణి ప్రభు, ప్రమీలారాణి నటించారని అన్నారు. హీరో ఆకాశవాణి ప్రభు మాట్లాడారు.

# చలిలో వేడివేడిగా తినాలని..

చలి గజగజలాడిస్తోంది. వణికించే చలిలో వేడివేడిగా తినాలని అంతా అనుకుంటారు. అందుకు వేడిగా కాదు.. స్పైసీగా కూడా కాస్త నోట్లో పడితే ఆ మజాయే వేరు. అందుకోసమే ఈ ప్రయత్నం. అన్నం, చపాతీ, రోటీ, పరాఠా.. వంటకం ఏదైతేనేం.. ఈ రుచులను జోడిస్తే పసందుగా ఉంటాయి. తియ్యగా, కారంగా, పుల్లగా.. కావలసిన రుచులను ఆస్వాదించొచ్చు.



## సర్సోదా సాగ్ (పంజాబీ వంటకం)

**కావలసినవి :** ఆవ ఆకు - రెండు కప్పులు, తోటకూర-అర కప్పు, పాలకూర - అరకప్పు, ఉల్లి తరుగు - పావు కప్పు, అల్లం తురుము - ఒక టీ స్పూను, పచ్చి మిర్చి - 4 (చిన్న ముక్కలు చేయాలి), వెల్లుల్లి తరుగు - 1టీ స్పూను, నెయ్యి - 4 టీ స్పూన్లు, వెన్న - 1 టీస్పూన్, మొక్కజొన్న పిండి - ఒక టేబుల్ స్పూన్, రాల్ల ఉప్పు-కొద్దిగా, నీళ్లు - తగినన్ని.

**తయారీ :** • ముందుగా ఆకు కూరలను శుభ్రంగా కడిగి సన్నగా తరిగి పక్కన పెట్టుకోవాలి. ఒక ప్యాన్‌లో ఆకు కూరలకు తగినన్ని నీళ్ల జతచేసి, స్టౌమీద ఉంచి బాగా మెత్తగా అయ్యే వరకు ఉడికించి దింపేయాలి • బాగా చల్లారాక పప్పుగుత్తితో బాగా మెదిపి, మిక్సీలో వేసి మెత్తగా చేసి, పక్కన ఉంచుకోవా. • స్టౌమీద పాన్‌లో నెయ్యి వేడయ్యాక అల్లం, వెల్లుల్లి వేసి, వేయించాలి. • పచ్చి మిర్చి తరుగు, ఉల్లి తరుగు జత చేసి, బంగారు రంగులోకి వచ్చేవరకూ వేయించాలి. • ఆకు కూరల ముద్దను జతచేసి, ఐదు నిముషాల పాటు కలపాలి • ఉడుకుతుండగానే రాళ్ల ఉప్పు, మొక్కజొన్న పిండి జతచేసి, బాగా కలిపి, నాలుగైదు నిమిషాలు ఉడికించాలి. • నెయ్యి జతచేసి, బాగా కలిపి ప్లేటులోకి తీసుకోవాలి. • వెన్నతో అలంకరించాలి.
• రోటీలు, పూరీలు, పరాఠాలు, చపాతీలలోకి రుచిగా ఉంటుంది.



## బీట్‌రూట్ కబాబ్



**కావలసినవి :** బీట్‌రూట్ తురుము- ఒక కప్పు,టోఫు-అరకప్పు (తురమాలి), వెల్లుల్లి ముద్ద - అర టేబుల్ స్పూను, ఆమ్ చూర్ పొడి - ఒక టేబుల్ స్పూను, వేయించిన దానిమ్మ గింజల పొడి-ఒక టేబుల్ స్పూను, చాట్ మసాలా - చిటికెడు, రాళ్ల ఉప్పు-తగినంత, జీడిపప్పు పలుకులు-పావు కప్పు, ఓట్స్ పొడి-అరకప్పు, నూనె-డీప్ ఫ్రైకి తగినంత. **తయారీ :** ఒక పాత్రలో బీట్ రూట్ తురుము, టోఫు తురుము, వెల్లుల్లి ముద్ద ఆమ్‌చూర్‌పొడి, చాట్ మసాలా, ఉప్పు, దానిమ్మ గింజల పొడి వేసి, బాగా కలిపి, చేతితో కట్‌లెట్ బాదిరిగా ఒత్తాలి. • ఒక్కొక్క దానిలో జీడిపప్పు పలుకులు వేసి, కబాబ్ మాదిగా గుండ్రంగా చేయాలి. • ఓట్స్ పొడిని అద్దాలి. స్టౌపై బాణలిలో నూనె కాగాక కబాబ్స్‌ని అందులో వేయించి, కిచెన్ న్యాప్‌కిన్ మీదకు తీసుకోవాలి. • గ్రీన్ చట్నీతో వేడిగా అందాంచాలి.

## ముల్లంగి కోఫ్తా ..



**కావలసినవి :** ముల్లంగి-అర కెజి, కొబ్బరి తురుము - ఒక టేబుల్ స్పూను, పల్లీలు - అర టేబుల్ స్పూను, వేయించిన సెనగపిండి - 2 టేబుల్ స్పూన్లు, గరం మసాలా-ఒక టేబుల్ స్పూను, ఎండుమిర్చి - 2, పచ్చిమిర్చి - 1, ఉల్లిపాయ-1, కొత్తిమీర-ఒక టేబుల్ స్పూను, ఉప్పు-తగినంత, నూనె-డీప్ ఫ్రైకి తగినంత.

**గ్రేవి కోసం :** ఎండుమిర్చి-4, వెల్లుల్లి ముద్ద - ఒక టీ స్పూను, ధనియాల పొడి - ఒక టీ స్పూను, పసుపు - అర టీ స్పూన్లు, ఉల్లి తరుగు - ఒక కప్పు, ఉల్లి ముద్ద-ఒక టేబుల్ స్పూను, నూనె - 100 మి.లీ. పెరుగు- అరకప్పు, గరం మసాలా - ఒక టీస్పూను, ఏలకులు - 4.

**తయారీ :** • ముల్లంగిని చిన్న చిన్న ముక్కలుగా తరిగి ఒక పాత్రలో వేసి, తగినన్ని నీళ్లజతచేసి స్టౌ మీద ఉంచి, ఉడికించి, దింపేయాలి. • నీరంతా ఒంపేసి, ముల్లంగి ముక్కలు మిక్సీలో వేసి మెత్తగా చేయాలి. • ఒక పాత్రలో కొబ్బరి తురుము, పల్లీలు, సెనగ పిండి, గరం మసాలా, ఎండు మిర్చి వేసి బాగా కలపాలి. • పచ్చి మిర్చి తరుగు, ఉల్లి తరుగు, కొత్తిమీర జతచేసి మరోమారు కలపాలి. • ఉప్పు, ముల్లంగి ముద్ద జత చేసి బాగా కలియబెట్టాలి. - స్టౌ మీద బాణలిలో నూనెకాగాక, ఈ పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసి నూనెలో వేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి.

గ్రేవీ తయారీ : - మిక్సీలో ఎండు మిర్చి, ఉప్పు, వెల్లుల్లి, కొత్తిమీర, పసుపు వేసి మెత్తగా చేసి, స్టౌ మీద బాణలిలో కొద్దిగా నూనె కాగాక ఈ ముద్దను వేసి వేయించాలి. • ఉల్లి తరుగు, ఉల్లి ముద్ద జతచేసి మరోమారు వేయించాలి. • పెరుగు, గరం మసాలా, ఏలకులు, అల్లం తురుము ఒకదాని తరవాత ఒకటి వేస్తూ వేయించాలి. • అర కప్పు నీళ్లు పోసి, మంట బాగా తగ్గించి, రెండు మూడు నిమిషాలు ఉంచాలి. • వేయించి ఉంచుకున్న కోఫ్తాలను ఇందులో వేసి, బాగా మెత్తగా అయ్యేవరకు ఉడికించాలి. • చపాతీలు, ఫ్రైడ్ రైస్, బిర్యానీ, పూరీలలో రుచిగా ఉంటుంది.

## కోవా టిక్కీ

**కావలసినవి :** నెయ్యి-ఒకటిన్నర టేబుల్ స్పూన్లు, జీలకర్ర - ఒకటిన్నర టీ స్పూన్లు, ఇంగువ-చిటికెడు, అల్లం తురుము - 2, టేబుల్ స్పూన్లు, ఉడికించిన బఠానీ-ఒక కప్పు, పసుపు-పావు టీ స్పూను, ధనియాల పొడి-ఒక టీ స్పూను, ఉప్పు- తగినంత, సెనగపిండి - 3 టేబుల్ స్పూన్లు.

**ఫిల్లింగ్ కోసం :** కోవా - ఒక కప్పు, పచ్చి మిర్చి తరుగు - 2 టీ స్పూన్లు, పిస్తా తరుగు-3 టీ స్పూన్లు, కొత్తిమీర - ఒక టీస్పూను, ఖర్జూరం తరుగు - 2 టేబుల్ స్పూన్లు, నూనె - డీప్ ఫ్రైకి తగినంత.



**తయారీ :** • స్టౌ మీద బాణలలో నెయ్యి కరిగాక జీలకర్ర, ఇంగువ, పచ్చిమిర్చి అల్లం వేసి దోరగా వేయించాలి.
• బఠానీ, పసుపు, ధనియాలపొడి, ఉప్పు జతచేసి, కొద్దిగా వేగిన తరవాత పప్పు గుత్తితో మెత్తగా అయ్యేవరకూ మెదపాలి. • ఒక పాత్రలో కోవాను చేతితో మెదుపుతూ పొడి చేయాలి. • పచ్చి మిర్చి, పిస్తా, కొత్తిమీర, ఖర్జూరం తరుగు, జతచేసి బాగా కలపాలి
• బఠానీ మిశ్రమాన్ని కొద్దిగా చేతిలోకి తీసుకుని, వెడల్పుగా ఒత్తి, కొద్దిగా కోవా మిశ్రమాన్ని మధ్యలో ఉంచి టిక్కీ మాదిరిగా ఒత్తాలి. స్టౌ మీద బాణలిలో నూనె వేడెక్కాక, టిక్కీలను అందులో వేసి దోరగా వేయించి, పేపర్ టవల్ మీదకి తీసుకోవాలి. వేడివేడిగా అందించాలి. ❑

# వేల మందిని సేంద్రియ సాగుబాటలో..



అక్షరం ముక్క రాదు.. ఆస్తులు అంతకన్నా లేవు అయితేనేం. ఆమె నింపిన స్ఫూర్తి.. వేల మందిని సేంద్రియ సాగుబాటలో నడిపిస్తోంది. దేశవాళీ విత్తనాల భవిష్యత్తుకి భరోసా కల్పిస్తోంది. అందుకే రాహీబాయి సోమ్ పోపెరేకు పద్మశ్రీ ఇచ్చి సత్కరించింది. భారత ప్రభుత్వం. ఆ ప్రస్థానాన్ని తెలుసుకుందాం..

'రాహీబాయి సోమ్ పోపెరేది మహారాష్ట్రలోని అహ్మద్ నగర్ జిల్లాలోని అకోలే అనే గిరిజన గ్రామం. తండ్రి మహదేవ్ కోలి నిరుపేద గిరిజన రైతు. ఐదుగురు అక్క చెల్లెళ్లలో రాహీబాయి ఒకరు. చిన్నప్పటి నుంచీ కొత్త విషయాలు తెలుసుకోవడానికి తహతహలాడే ఆమెకు చదువంటే చాలా ఇష్టం. కానీ, పేదరికం ఆమెను బడికి వెళ్లనివ్వలేదు. దాంతో అమ్మానాన్నలకు చేదోడు వాదోడుగా ఉంటూ.. పదేళ్ల వయసులోనే వ్యవసాయ పనులకు వెళ్లేది. పట్టుమని పన్నెండేళ్లు రాలేదు. కానీ, ఆర్థిక ఇబ్బందులూ, కుటుంబ పరిస్థితుల వల్ల ఆ ఊరికే చెందిన సోమ్ పోపెరే అనే రైతుతో రాహీబాయికి పెళ్లి చేశారామె కుటుంబ సభ్యులు. భర్త కుటుంబానికీ వ్యవసాయమే ఆధారం. దాంతో నెమ్మదిగా కుటుంబ బాధ్యతలను ఒంటపటించుకున్నారామె. వ్యవసాయ పనులు చేస్తూ క్రమంగా సాగులో లోటు పాట్లను అర్థం చేసుకున్నారు. పంటపొలాన్నే పాఠశాలగా మార్చుకుని ప్రయోగాలెన్నో చేశారు. ఆ సమయంలోనే అనేక అనారోగ్యాలకు హైబ్రిడ్ విత్తనాలూ, రసాయనిక ఎరువులూ, మందులే కారణమని గ్రహించారు. అప్పటి నుంచి సేద్యం సంప్రదాయ పద్ధతుల్లోనే చేయాలని నిర్ణయించుకున్నారు.

**200 రకాల విత్తనాలు..** రాహీబాయి..తాను సేంద్రియ సాగు చేయడమే కాదు.. ఇతరులకూ ఇందులో మెలకువలు నేర్పించడం, దేశవాళీ విత్తనాలను భద్రపరచడం మొదలుపెట్టారు. ఇందుకోసమే ప్రత్యేకంగా చిక్కుడు, వరి, కూరగాయలు, ఔషధ మొక్కల కోసం ఓ నర్సరీని అభివృద్ధి చేశారు. ఓ ఎన్జీవో సహకారంతో తన ఇంటి పరిసరాలలో దాదాపు 200 రకాల దేశవాళీ విత్తనాలతో కూడిన విత్త భాండాగాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా జెర్మ్‌ప్లాజమ్ అనే సరికొత్త విత్తన పరిరక్షణ సౌకర్యాన్ని కూడా ఇక్కడ అందుబాటులోకి తెచ్చారు. చుట్టుపక్కల ప్రాంతాల రైతులకూ, స్వయం సహాయక బృందాలకు వీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. అందుకే అప్పటి నుంచి రాహీబాయి బీజ్ మాత (సీడ్ మదర్)గా ప్రసిద్ధి చెందారు. అంతేకాదు.. పంటల ఎంపిక, సుస్థిర వ్యవసాయం కోసం సేంద్రియ పద్ధతులూ, తెగుళ్ల నిర్వహణ వంటి విషయాలపై పట్టు తెచ్చుకున్న ఆమె.. అక్షరం ముక్క రాకపోయినా.. రైతులకూ, వ్యవ సాయ విద్యార్థులకూ పాఠాలు చెబుతున్నారు. ఇలా ఇప్పటి వరకూ కనీసం 3500 మందికిపైగా రైతులు శిక్షణ పొందారు. అంతేకాకుండా భూగర్భ జలాల నిర్వహణ, చెరువుల పునర్నిర్మాణం వంటివాటి ద్వారా.. పంటలకు నీటి వసతి కల్పిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఆమెకు 2020లో కేంద్రం పద్మశ్రీ పురస్కారాన్నిచ్చి సత్కరించింది. ❑

# కాటుక పెట్టుకునేటప్పుడు..

కాటుక కళ్లకు మంచి ఆకృతిని ఇవ్వడంతో పాటు అందంగా కనిపించేలా చేస్తుంది. అందుకే చిన్నపిల్లల దగ్గర్నుంచి పెద్దవాళ్లదాకా మహిళలందరూ కంటి అందాన్ని రెట్టింపు చేసుకోవడానికి కాటుకను ఉపయోగిస్తారు.

**చలువకు..** కాటుక.. కళ్లను హైలైట్ చేయడమే కాదు. కంటికి చల్లదనాన్ని కూడా అందిస్తుంది. రాత్రి పూట కళ్లకు కాటుక పెట్టుకొని పడుకోవడం వల్ల కళ్ల శుభ్రపడి కంటిలో ఉండే మలినాలు తొలగిపోతాయి.



**పెట్టుకునేటప్పుడు..** కళ్లకు కాటుక పెట్టుకోవడం కూడా ఓ కళే! కాలుక పెట్టుకునేటప్పుడుకొన్ని నియమాలు పాటిస్తే మరింత ఆకర్షణీయంగా కనిపించచ్చు.

- తర్వాత కళ్లను పొడిగా తుడుచుకొని మాయిశ్చరైజింగ్ క్రీమ్‌ని కళ్ల చుట్టూ మసాజ్ చేసుకోవాలి. ఒకవేళ మీది ఆయిల్‌చర్మం అయితే క్రీమ్‌కి బదులు ఫేస్ పౌడర్ ఉపయోగిస్తే సరిపోతుంది. లేదా టిష్యూ పేపర్‌తోనైనా కళ్ల చుట్టూ నీట్‌గా తుడవాలి.
- మొదట కంటి కింది రెప్పకు. తర్వాత పై రెప్పకు అప్లై చేసుకోవాలి. దీనికోసం మనం ఉపయోగించే పరికరం (కాజల్ టిప్) గట్టిగా, గరుకుగా, కఠినంగా ఉంది. కనుర్బొకు పైన, కింద ఒక లైన్‌లా కూడా కాటుక పెట్టుకోవచ్చు. దీనివల్ల కళ్లు మరింత ఆకర్షణీయంగా కనిపిస్తాయి.
- కొంతమందికి కాటుక చేత్తో పెట్టుకునే అలవాటు ఉంటుంది. అలాంటివారు కాటుక పెట్టుకునే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం మరిచిపోవద్దు. అలాగే వేళ్లకు గోళ్లు పెద్దగా లేకుండా చూసుకోవాలి. ◗ బ్లాక్ జెల్ లైనర్ పెట్టుకుంటే కంటి అందాన్ని మరింత ద్విగుణీకృతం చేసుకోవచ్చు. ◗ కాటుకను చల్లటి ప్రదేశంలో ఉంచాలి. ఇలా ఉంచిన కాటుకను కంటికి పెట్టుకుంటే మంచి లుక్ వస్తుంది.
- తక్కువ నాణ్యత గల కాటుకను ఉపయోగించడం వల్ల అందులో ఉండే హానికారక రసాయనాలు వివిధ రకాల కంటి సమస్యలను కలుగజేస్తాయి.

**మచ్చపడకుండా..** ◗ కాటుక పెట్టుకునేటప్పుడు పొరపాటున కొన్నిసార్లు ముఖంపై ఎక్కడైనా అంటుకుంటుంది. దీనివల్ల ఆ ప్రదేశంలో మచ్చ ఏర్పడుతుంది. గట్టిగా తుడిస్తే ఆ ప్రదేశంలో మేకప్ పోయి డల్‌గా తయారవుతుంది. మరొకన్నిసార్లు కాటుక ముఖమంతా విస్తరిస్తుంది. అలకాకుండా పెట్టుకున్న ప్రదేశం నుంచి విస్తరించకుండా. కళ్లు ఆకర్షణీయంగా కనిపించేలా కాటుకను ఎలా తీర్చిదుద్దుకోవాలో తెలుసుకుంది.. ◗ కాటుక పెట్టుకునే ముందు కళ్లకు ఫేస్ పౌడర్ అప్లై చేసుకోవాలి. దీనివల్ల కాటుకను ఫేస్ ఫౌడర్ గ్రహించి మరెక్కడా అంటుకోకుండా చేస్తుంది. ◗. కనురెప్పలు ఆయిలీగా ఉండటం వల్ల కూడ ఆకాటుక విస్తరించి మచ్చలు పడే అవకాశం ఉంటుంది. ఇలా కాకుండా ఉండాలంటే కాటుక పెట్టుకునే ముందే ఒక ఇయర్ బడ్‌ని తీసుకుని కనురెప్పలపై తుడవాలి. ఫలితంగా కాటుక విస్తరించకుండా.. కళ్లు ఆకర్షణీయంగా కనిపిస్తాయి. ◗ కాటుక పెట్టుకున్న తర్వాత కళ్లను నలపకూడదు. అలాగే కాటుక మర్కెడా అంటుకోకుండా ఉండాలంటే కాటుక పెట్టుకున్న భాగానికి కొంఎం కింది భాగలో లిక్విడ్ లైనర్‌ని అప్లై చేసుకోవాలి. దీంతో కాటుక కిందికి రాకుండా ఈ లైనర్ అడ్డుకుంటుంది. దీనివల్ల కళ్లకు మంచి లుక్ కూడా వస్తుంది. ❑

# పూలు పూయడం లేదా?

మొక్కల్ని పెంచుకోవాలనే ఆసక్తి చాలా మందికి ఉంటుంది. కానీ ఆ ప్రయత్నం చేస్తే.. కొన్ని రోజులకే చనిపోతున్నాయని కొందరు, అసలు ఎదగట్లేదని ఇంకొందరు, పూలు రావడంలేదని మరికొందరు చెబుతుంటారు. ఈ సమస్యల్ని అధిగమించడానికి ఏం చేయాలంటే..

**మట్టిసారవంతంగా..** మొక్కలి పెంచలను కున్నప్పుడు ముందు మట్టి ఏ తరహానో తెలుసుకోండి. తగిన పోషకాలు అందించి మన్నుని సారవంతం చేసుకోవాలి. ఇందుకోసం రెండు వంతుల మట్టిలో ఒకవంతు కోకోపీట్, ఒకవంతు వర్మీ కంపోస్ట్, గుప్పెడు వేపపిండి వేసి గడ్డలు లేకుండా కలపాలి. దీన్ని కుండీల్లో నింపి.. నాలుగు రోజులుపైన కాస్తీ నీళ్ల చల్లి అలానే వదిలేయాలి. పాత మొక్కలు ఎదగట్లేదనుకుంటే.. వేర్లు దెబ్బ తినకుండా వాటిని తీసి, మట్టిని ఇదే పద్ధతిలో సిద్ధం చేసి మరోసారి నాటుకోవాలి. ఆతావరనాన్ని బట్టి: మొక్కలు కొనేటప్పుడు అవి ఎలాంటి వాతావరణంలో పెరగేవో తెలుసుకోవాలి. ఉదాహరణకు గులాబీలకు కనీసం నాలు గైదు గంటలు ఎండ తగిలితే మేలు. కానీ పాక్షికంగా మాత్రమే సూర్యరశ్మి తగులుతుంటే మొక్కకు ఎదుగుదల ఉండదు. పూల మొక్కలకు పొటాషి యం ఎక్కువగా ఉండే ఎన్‌పికె సమ్మేళనంతో కూడాన సమగ్ర ఎరువుని అందించాలి. అలానే మగిలినవీ గమనించు కోవాలి. ఏ మొక్కకు ఎండ, నీరు ఎంత అవసరం? గాల్లో తేమ ఎలా ఉండాలింటివన్నీ చూసుకుంటే మొక్క ఆరోగ్యంగా ఎదుగుతుంది.

**సంరక్షణ తప్పనిసరి :** పెంచాలన్న ఉత్సాహంతో పాటు వాటి సంరక్షణపై దృష్టి పెటే శ్రద్ధ కూడా కావాలి. మట్టి పొడిబారకుండా చూసుకోవాలి.



ప్రతిపదిహేను రోజులకోసారి ఎరువులు వేయాలి. చీడపీడల్ని గమనించుకుంటూ ప్రూనింగ్ చేయాలి. ఎండిన కొమ్మల్ని ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలి. ఇవన్నీ సరిగా చేయగలిగినప్పుడే మొక్కలు ఆరోగ్యంగా ఎదుగుతాయి. నిండుగా పూలనూ, పళ్లనూ ఇస్తాయి. వీటికి అవసరమైన పనిముట్లనూ అందుబాటులో ఉంచుకోవాలి. ❑

## చెలీ చిట్కా



చలి కాలంలో బ్యాక్టీరియా పెచ్చరిల్లే వకాశముంది. వైరల్ ఫీవర్లు దాడి చేయకుండా ఉండాలంటే రోగనిరోధక శక్తిని పెంచే వెల్లుల్లి తినాలి. ..

# అందరినీ ప్రేమిద్దాం, గౌరవిద్దాం

'కాగా అమ్మా, క్రొత్త ఆజ్ఞ నీకు వ్రాసినట్టు కాదు గాని మొదట నుండి మనకు కలిగిన ఆజ్ఞనే వ్రాయుచు, మనము ఒకరినొకరము ప్రేమింపవలెనని నిన్ను వేడుకొనుచున్నాను. మనమాయన ఆజ్ఞల ప్రకారము నడుచుటయే ప్రేమ, మీరు మొదట నుండి వినిన ప్రకారము ప్రేమలో నడుచుకొనవలెను అనునదియే ఆజ్ఞ' (2 యోహాను 1:5,6). దేవుడి ఆజ్ఞ మనం ఒకరినొకరం ప్రేమించుకోవాలి. ఆధునిక యుగంలో కంప్యూటర్ శకంలో హైటెక్ నాగరికత లో ఉన్న మనం ప్రపంచాన్ని అద్భుతమైన విధానంలో అభివృద్ధిపథంలోకి తీసుకెళ్తున్నాం అని భావిస్తున్నాం. ఇది నిజమే. కాని ప్రేమలో మాత్రం చాలావరకు విఫలమైపోతున్నాం. మనుష్యుల్లో స్వార్థం విపరీతంగా పెరిగిపోతున్నది. మనుషుల మధ్య సంబంధాలు పలుచబడిపోతున్నాయి. సెల్‌ఫోన్ మైకంలో కుటుంబ అనుబంధాలను సైతం లెక్కచేయలేని తనంలో జీవిస్తున్నాం. అసలు మన గురి, గమ్యం ఏమిటో కూడా విస్మరిస్తున్నాం. ఈ పరిస్థితుల్లో దేవుడి ఆజ్ఞ ప్రకారం మనం ఇతరులను ప్రేమించడంలో ఎంతవరకు ఆయనను సంతోషపెడుతున్నాం? అని ప్రశ్నించుకుంటే బాగుంటుందేమో! సంఘాల్లో స్వార్థం పెరిగిపోయింది. ఆధిపత్యపోరు, ధనాపేక్ష, హక్కులు, పోరాటాల కోసం కేసులు వేసుకుంటూ ఒకరినొకరం ద్వేషించుకుంటు న్నాం. దేవుడు ప్రేమా మయుడు. ప్రేమించడం దేవుడి నైజం. ఆయన రక్తంలో విమోచించబడిన మనం దేవుడి అడుగుజాడల్లో పయనిస్తున్నామా? తప్పు చేస్తే ఎంత త్వరగా 'క్షమాపణ' అడిగేస్తున్నాం? పంతాలు, పట్టింపులు, గర్వపు భావాలతో మనం నిజంగా పాతాళంలోకి కూరుకునిపోతున్నామేమో అనిపిస్తుంది. నేడు క్రైస్తవ్యం ప్రపంచవ్యాప్తంగా వ్యాపించింది అంటే మన పూర్వీకులు, భక్తుల ప్రాణాలను త్యాగం చేయడం బట్టే కదా! మనం ఇతరుల కోసం ప్రాణాలను ఇవ్వనక్కర్లేదు. కాస్త ప్రేమిస్తే చాలు. ప్రేమ తప్పులు, పొరపాట్లను క్షమించేలా చేస్తుంది. లోపాలను ఎత్తిచూపేందుకు ఇష్టపడదు. దేవుడి ప్రేమను బట్టే కదా మనం రక్షించబడ్డాం. మనం ఇతరులకు ఏమీ చేయలేకపోయినా కాస్త ప్రేమిస్తే చాలు. దేవుడి ఆజ్ఞల్ని మనం పాటించినట్లే. కాబట్టి ఇకనుంచైనా మనం అందరినీ ప్రేమిద్దాం, గౌరవిద్దాం.



అంతర్వాణి

-పి.వాణిపుష్ప

# కాల్షియం తగ్గుతోందా?

**కదలికల్లోనూ, శరీర బరువును మోయడం లోనూ కీళ్లదే ప్రధాన పాత్ర. 30 ఏళ్లు నిండి నప్పటి నుంచి ఆడ వారిలో కాల్షియం శాతం తగ్గుతుంది. పిల్లలను కనడం, అధిక బరువు కీళ్ల నొప్పులకు కారణమవు తాయి. కొన్ని జాగ్రత్తలతో ఈ సమస్య బారిన పడకుండా ఉండొచ్చు.**

◗ ఇంటి పనేగా అని చాలామంది చిన్నచూపు చూస్తారు. కానీ, శరీరంపై ఎక్కువ శ్రమ పడేలా చేస్తాయివి. కూర్చోవడం సహా ఒకే భంగిమలో ఏ పనైనా ఎక్కువసేపు చేయాల్సొస్తే మధ్యలో గుర్తుంచుకుని మరీ విరామం తీసుకోవాలి. వీలున్నప్పుడల్లా చిన్న చిన్న స్ట్రెచింగ్ వ్యాయామాలు చేస్తుండాలి. ◗ గర్భం దాల్చడం, హార్మోనుల్లో మార్పులు అధిక బరువుకు కారణమవుతాయి. దీనిపై ముందు నుంచే దృష్టిపెట్టాలి.



ఆరోగ్యకరమైన ఆహారం, జీవన విధానాలతో బరువు తగ్గేలా చూసుకోవాలి. ◗ శరీరానికి తగినంత నీటిని అందించాలి. లేదంటే డీహైడ్రేషన్ సమస్య వస్తుంది. దేహం తనకు అవసరమైన నీటినికార్టిలేజెస్ నుంచి గ్రహిస్తుంటుంది. ఇదీ ఎముకలు అరిగిపోవడానికి కారణమవుతుంది. చక్కెరలతో నిండినద్రవ పదార్థాలకు దూరంగా ఉండాలి. ❑

# ముగ్గులకు ఆహ్వానం



ముగ్గుల సీజన్ వచ్చేసింది. సంక్రాంతి, న్యూఇయర్ పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా చెలి కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి.

ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.

- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్ : cheli@vaartha.com

# బంగ్లాపై భారత్ ఘన విజయం




## 227 పరుగుల తేడాతో బంగ్లా ఓటమి

**ఛటోగ్రామ్:** బంగ్లాదేశ్‌పర్యటనలో ఎట్టకేలకు టీమిండియా విజయంసాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లుఓడిన టీమిండియా శనివారం జరిగిన చివరి వన్డేలో అద్భుత విజయం సాధించింది. ఏకపక్షంగా సాగిన నామమాత్రపు చివరి వన్డేలో సమిష్టిగా రాణించిన రాహుల్‌సేన 227పరుగుల భారీ తేడాతో గెలిచింది. చివరి మ్యాచ్‌లో ఓడినా బంగ్లాదేశ్ 2:1 సిరీస్ కైవసం చేసుకుంది. ఈమ్యాచ్‌లోముందుగా బ్యాటింగ్‌చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 409 పరుగులుచేసింది. ఇషాన్‌కిషన్ 131 బంతుల్లో 24 ఫోర్లు, పదిసిక్స్‌లతో 210 పరుగులుచేసి డబుల్‌సెంచరీతో చెలరేగాడు. విరాట్‌కోహ్లీ 91 బంతుల్లో 11 ఫోర్లు, రెండు సిక్స్‌లతో 113 పరుగులుచేసి సెంచరీతో రాణించాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన బంగ్లాదేశ్ 34 ఓవర్లలో 182 పరుగులకే కుప్పకూలి గోరపరాజయం చవిచూసింది. షకీబ్ అల్‌హసన్ 43 మినహా అంతా విఫలం అయ్యారు.

భారత బౌలర్లలో శార్థూల్ ఠాకూర్ మూడు వికెట్లు తీయగా అక్షర్‌పటేల్, ఉమ్రాన్ మాల్లిక్ రెండేసి వికెట్లు తీసారు. మహ్మద్‌సిరాజ్, కుల్దీప్‌యాదవ్, వాషింగ్టన్‌సుందర్ తలో వికెట్‌తీసారు. ఇషాన్ కిషన్‌చేసిన 210 పరుగులను కూడా బంగ్లా బ్యాటర్లు సాధించలేకపోయారు. 410 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన బంగ్లాదేశ్‌కు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది. ఓపెనర్ అనముల్‌హక్ ఎనిమిది, అక్షర్‌పేటల్ బౌలింగ్‌లో క్యాచౌట్ అయ్యాడు. ఆ కొద్దిసేపటికే కెప్టెన్ లిటన్‌దాస్ 29ని సిరాజ్ పెవిలియన్‌కు పంపించాడు. దాంతో పవర్‌ప్లేలో బంగ్లాదేశ్ రెండు వికెట్లనష్టానికి 66 పరుగులు చేసింది. అనంతరం మరింత కట్టడిగా బౌలింగ్ చేసిన భారత బౌలర్లు వరసగా వికెట్లుతీసారు. ముష్ఫికర్ రహీమ్ ఏడును అక్షర్‌పటేల్ క్లీన్‌బౌల్డ్‌చేయగా యాసిర్ ఆలీ 25ని ఉమ్రాన మాలిక్ వికెట్లముందు బోల్తాకొట్టించాడు. అర్థ సెంచరీకి చేరువైన షకీబ్ అల్‌హసన్ 43ను కుల్దీప్ యాదవ్‌క్లీన్ బౌల్డ్‌చేయగా సిక్సర్‌తో జోరు చూపించిన మహ్మదుల్లాను సుందర్ ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. దాంతో బంగ్లాదేశ్ 143 పరుగులకే ఆరువికెట్లునష్టపోయింది. ఈ పరిస్థితుల్లో శార్థూల్ ఠాకూర్ వరుస ఓవర్లలోమూడు వికెట్లు తీసాడు. ఆఫిఫ్ హొస్సేన్ ఎనిమిది, మెహదీ హసన్ మూడు, ఎబాదత్‌హొస్సేన్‌లను పెవిలియన్‌కు పంపించాడు. టస్కిన్ అహ్మద్ 17 పరుగులుచేసి నాటౌట్‌గా ఉన్నాడు. మూడు భారీ సిక్సర్లతో అభిమానులు అలరించే యత్నంచేసాడు. ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను ఉమ్రాన్ మాల్లిక్ క్లీన్‌బౌల్డ్‌చేయడంతో భారత విజయం లాంఛనంగా పూర్తయింది. బంగ్లాదేశ్ 34 ఓవర్లలో 182 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో భారత్ 227 పరుగుల తేడాతో ఘనవిజయంసాధించింది.




## బ్రెజిల్‌పై క్రోయేషియా గెలుపు

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా ప్రపంచపోటీల్లో బ్రెజిల్‌కు క్రీడాశోకం మిగిలింది క్రోయేషియాతోజరిగిన క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో బ్రెజిల్ ఓటమిపాలయింది. మ్యాచ్ ఆరంభం నుంచి నువ్వానేనా అన్నట్లు సాగింది. ఈక్రమంలోనే రెండుజట్లు సరైన అవకాశాలు రాబట్టుకోలేకపోయాయి. తొలిహాఫ్ టైమ్లుఓ ఒక్కగోల్‌కూడా నమోదుకాలేదు. సెకండాఫ్‌లో రెండుజట్లు బాహాబాహీ తలపడ్డాయి. ఇటుబ్రెజిల్, అటుక్రోయేషియా మంచి డిఫెన్స్‌తో ప్రత్యర్థికి ఛాన్స్ ఇవ్వకుండా ప్రయత్నఇంచాయి. రెండో ఆట సగం కూడా గోల్‌లేకుండానేముగిసింది. దీనితో అదనంగా 30 నిమిషాలు అదనపు టైమ్ ఇచ్చినట్లు రిఫరీలు ప్రకటించారు. ఈక్రమంలోనే నెయ్‌మార్ తన సత్తాచూపించాడు. బ్రెజిల్ తరపున తొలి గోల్‌సాధించాడు. విజయం తమదేనని బ్రెజిల్ ధీమాతో ఉంది.కానీ క్రోయేషియా కూడా ఏమాత్రం తగ్గకుండా ఆదేశ ప్లేయర్ పెట్కానిక్ తన గోల్‌చేసి స్కోర్లు సమంచేసాడు. దీనితో ఎక్స్‌ట్రాటైమ్‌లోకూడా సమంస్కోర్లతోనిలిచాయి. పెనాల్టిషూటౌట్ ప్రారంభించారు. బ్రెజిల్ ఆటగాళ్లు రోడ్రిగో, మార్కినో గోల్‌చేయడంలో విఫలం అయ్యారు. అదే సమయంలో క్రోయేషియా జట్టులోని నికోలా వ్లాసిక్, లాప్రోమేయర్, లూకా మాడ్రిక్,మిస్లావ్ ఆర్సిక్ నలుగురూ గోల్స్‌చేసారు. దీనితో క్రోయేషియా జట్టు 4:2 తేడాతో బ్రెజిల్‌నుఓడించింది. క్రోయేషియా జట్టు సెమీఫైనల్స్‌లో అర్జంటీనాతో తలపడుతోంది.

## సెమీఫైనల్స్‌కు చేరిన అర్జంటీనా

### చెలరేగి గోల్స్‌చేసిన సూపర్‌స్టార్ మెస్సీ

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ప్రపంచ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌పోటీల్లో ఫుట్‌బాల్ సూపర్‌స్టార్ లియోనెల్ మెస్సీ మరోసారి సత్తాచూపించాడు. అర్జంటీనాజట్టుకు నాయకత్వం వహిస్తున్న ఆతను పెనాల్టీ షూటౌట్‌లో నెదర్లాండ్స్‌ను ఓడించి తమ జట్టును సెమీఫైనల్స్‌కు చేర్చాడు. హోరాహోరీగాసాగిన క్వార్టర్‌ఫైనల్స్ మ్యాచ్‌లో రెండు జట్లమధ్య తేడా మెస్సీనే అనడంలో ఎలాంటి సందేహంలేదు. మ్యాచ్‌ప్రారంభం నుంచేమ ఎస్సీ టీమ్ ఆధిపత్యంతో కొనసాగింది. ఫస్టాఫ్‌లో 53శాతం బంతిని తమవద్దే ఉంచుకన్న అర్జంటీనా గోల్స్‌చేయడానికే పట్టుదలతో ఆడింది. ఈక్రమంలోనే సారథి మెస్సీ అద్భుతమైన షాట్‌తో ఒకగోల్‌సాధించాడు. తర్వాత నెదర్లాండ్స్ ఎంతప్రయత్నించినా తొలి హాఫ్‌లో గోల్‌చేయలేకపోయింది. దీనితో ఫస్టాఫ్‌లో అర్జంటీనా 1:0తో ఆధిక్యంలోనిలిచింది. సెకండాఫ్‌లోకూడా అర్జంటీనా బంతిని తమవద్దనే ఎక్కువ ఉంచుకుంది. ఈ క్రమంలో నెదర్లాండ్స్ ఆటగాడుచేసిన పొరపాటువల్ల అర్జంటీనాకు పెనాల్టీ దక్కింది. ఈఛాన్స్ ఉపయోగించుకని తనే కిక్‌తీసుకుని తెలివిగా బంతిని గోల్‌లోకి కొట్టి తనఖాతాలో రెండోగోల్ వేసుకున్నాడు. దీనితో అర్జంటీనా 2:0 ఆధిక్యంకు పెరిగింది.

నెదర్లాండ్స్ అప్పటినుంచి రెచ్చిపోయింది. స్టీవెన్ బర్గ్యాయిస్ బంతిని బాక్స్ ప్రాంతంలోకి పంపగా అక్కడ ఉన్న వూట్ వెగ్రాస్ట్ చాకచక్యంగా గోల్‌చేసాడు. రిఫరీ అదనంగా మరో పదినిమిషాలు జతచేసాడు. ఆసమయంలో మరోసారి వెగ్రాస్ట్‌కు గోల్‌చేసే ఛాన్స్ వచ్చింది. దీనితో మ్యాచ్‌ముగిసే సమయానికి రెండుజట్లసోరు 2పాయింట్లతో సమంగా నిలిచింది. దీనితో మరో 30 నిమిషాలు ఎక్స్‌ట్రా టైమ్ ఇచ్చింది. అదనంగా ఇచ్చిన సమయంలో 65శాతం పాటు బంతిని తమ వద్దనే ఉంచుకన్న అర్జంటీనా అటాక్‌చేయడానికి త్రయత్నించలేదు. బంతిని తమ అధీనంలోనే ఉంచుకుంది. నెదర్లాండ్స్‌కూడా రీగ్రూప్ అయి అర్జంటీనా దాడిని ఎదుర్కొనడానికి సిద్ధంగా నిలిచింది. చివరి నిమిషంలో గోల్‌చేసి నెదర్లాండ్స్‌ను ఉక్కిరిబిక్కిరిచేయాలని అర్జంటీనాభావించింది. ఈక్రమంలో నెదర్లాండ్స్ పెనాల్టీ షూటౌట్‌లో విఫలం అయింది. ఛాన్స్‌కోసం కాచుకుని ఉన్న అర్జంటీనా 4:3 తేడాతో నెదర్లాండ్స్‌ను ఓడించి సెమీఫైనల్‌కు చేరింది.




## రాహుల్‌కెప్టెన్సీలోనే మళ్లీ కోహ్లీ సెంచరీ!

**ఛటోగ్రామ్:** మూడో వన్డేలో టీమిండియామాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ 91 బంతుల్లో 11ఫోర్లు, రెండు సిక్స్‌లతో 113 పరుగులుచేసి సెంచరీని దాటేసాడు. వన్డే ఫార్మాట్‌లో మూడేళ్ల నిరీక్షణకు తెరదించుతూ మూడంకెల స్కోరును అందుకున్నాడు. ఓవరాల్‌గా 72వ ఎంచరీ నమోదుచేసిన కింగ్‌కోహ్లీ ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ (71)ను అధిగమించాడు. యువ ఓపెనర్ ఇషాన్‌కిషన్ డబుల్‌సెంచరీతో చెలరేగడంతో ఆతనికి అండగా యాంకర్ రోల్‌పోషించిన విరాట్ ఆతను ఔటైన తర్వాత భారీ సిక్సర్‌తో తన సెంచరీని పూర్తిచేసాడు. ఆసియా కప్ 2022 ముందువరకూ నిలకడలేమి ఫామ్‌తో ఇబ్బందిపడిన విరాట్ నెలరోజుల సుదీర్ఘ విరామంతో మళ్లీ టచ్‌లోకి వచ్చాడు. ఆసియాకప్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లోసెంచరీ అందుకున్న కోహ్లీమూడేళ్ల తర్వాత 71సెంచరీ నమోదుచేసాడు. కెఎల్‌రాహుల్ కెప్టెన్సీలోనే 71,72వ సెంచరీలుబాదాడు. ఈ రెండుశతకాలను సిక్సర్లతోనే అందుకున్నాడు. మూడు దేశాలపై వెయ్యిపరుగులు పూర్తిచేసిన ఐదో ఆటగాడిగా కోహ్లీ ఆసీస్ మాజీ కెప్టెన్ రికీపాంటింగ్, టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీతోపాటు శ్రీలంక మాజీ కెప్టెన్ దిగ్గజాలు డిసిల్వా, అర్జున రణతుంగా పక్కనచేరాడు.

## కొడితే సిక్స్..లేదంటే బౌండరీ..

### మూడో వన్డేలో చెలరేగిన ఇషాన్‌కిషన్



**ఛటోగ్రామ్:** భారత యువ ఓపెనర్ ఇషాన్‌కిషన్ చరిత్ర సృష్టించాడు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న మూడో వన్డేలో అద్భుత ద్విశతకం సొంతంచేసుకున్నాడు. గాయపడిన రోహిత్‌శర్మ స్థానంలో జట్టులోకి వచ్చిన ఇషాన్ 126 బంతుల్లో 200 పరుగులుచేసాడు. వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా డబుల్‌సెంచరీ నమోదుచేసిన క్రికెటర్‌గా నిలిచాడు. వన్డేల్లో డబుల్‌సెంచరీనమోదుచేసిన నాలుగో భారతక్రికెటర్‌గా ఇషాన్‌కిషన్‌నిలిచాడు. శిఖర్‌ధావన్‌తోకలిసి ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఇషాన్ ఆరంభంలో ఆచితూచి ఆడాడు. 50 బంతుల్లో అర్థసెంచరీచేసిన ఇషాన్ తర్వాతచెలరేగాడు. 85 బంతుల్లో సెంచరీచేసాడు. సెంచరీ తర్వాత యువ ఓపెనర్ విశ్వరూపం చూపించాడు. కొడితేసిక్స్ లేదంటే ఫోర్‌అన్నట్లుగా షాట్లు ఆడాడు. 126 బంతుల్లో ఇషాన్ డబుల్ సెంచరీ చేసేసాడు. 24ఫోర్లు, పదిసిక్స్‌లుబాదిన ఇషాన్‌కిషన్ 156పరుగులను బౌండరీల రూపంలోనే రాబ ట్టాడు. 131 బంతుల్లో 210 పరుగులుచేసినిషాన్ భారీ షాట్‌కు యత్నించి టస్కిన్ అహ్మద్ బౌలింగ్‌లో లిటన్‌దాస్‌కు క్యాచౌట్ ఆయ్యాడు. బంగ్లాదేశ్‌లో బంగ్లాదేశ్‌పై అత్యధిక వ్యక్తిగత స్కోరునమోదుచేసిన క్రికెటర్‌గా ఇషాన్‌రికార్డు సాధించాడు. జట్టుస్కోరు 15 పరుగుల వద్ద శిఖర్‌ధావన్ మూడుపరుగులకే ఔట్‌కాగా విరాట్‌కోహ్లీతోకలిసి స్కోరుబోర్డును ఇషాన్‌పరుగులు పెట్టించాడు. రెండో వికెట్‌కు ఏకంగా 290 పరుగులజోడించాడు. అందులో 200 పరుగులు ఇషాన్‌చేసినవే.

# వాణిజ్యం

## రుణాలపై బ్యాంకులకు ఆర్‌బిఐ హెచ్చరిక



**ముంబై, డిసెంబర్ 10:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థిక పరిస్థితులు సెంట్రల్ బ్యాంకులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఆ క్రమంలోనే రిజర్వ్ బ్యాంకు ఈ యేడాది ఐదవసారి వడ్డీరేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇది అన్ని రకాల రుణాలపై ప్రభావాన్ని చూపుతోంది. అయితే ఈ క్రమంలో బ్యాంకులు రుణాల వితరణ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన సమయంగా తెలుస్తోంది. ప్రపంచంలోని పలు దేశాలను ఆర్థిక మాంద్యం ఆవరించిన వేళ ఆర్‌బిఐ చర్యలను కట్టుదిట్టం చేసింది. ఈ క్రమంలో దేశంలోని బ్యాంకులను ముందుగానే హెచ్చరికలు జారీచేసింది. ఎందుకంటే చాలా కాలం తర్వాత దేశీయ బ్యాంకింగ్ రంగంలోని అనేక బ్యాంకులు నష్టాల భారాన్ని తగ్గించుకుని లాభాల్లోకి వచ్చాయి. ఈ క్రమంలో మొండి బకాయిల బరువు తగ్గించుకున్నాయి. అందువల్ల వ్యాపారాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో బ్యాంకులు రిస్క్ తీసుకునే విషయంపై రిజర్వ్ బ్యాంకు కీలక సూచనలు చేసింది. బ్యాంకులు తమ వ్యాపారాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో జాగ్రత్తగా ఉండాలని సెంట్రల్ బ్యాంకు సూచించింది. ఈ నేపథ్యంలో యూరప్, అమెరికా మార్కెట్లకు గణనీయమైన ఎక్స్పోజర్ కలిగి ఉన్న కంపెనీలకు రుణాలను ఇచ్చే విషయంలో జాగ్రత్త వహించాలని బ్యాంకులని ఆర్‌బిఐ కోరింది. రష్యా-క్రెయిన్ వివాదం ప్రారంభంతో అందులో ప్రత్యక్షంగానో లేక పరోక్షంగానో భాగస్వాములైన యుఎస్, యుకె ప్రస్తుతం దాని ప్రభావాన్ని చూస్తున్నందున ఈ జాగ్రత్తలు చేసినట్లు సమాచారం. ఆందోళన ప్రారంభమైన తర్వాత రష్యాతో పాటు ఇతర దేశాలతో చెల్లింపులు రూపాయి మారకంగా చేయాలని భారత్ నిర్ణయించింది. అందుకోసం ప్రత్యేక రూపాయి వోస్ట్రో ఖాతాలను తెవరడానికి కేంద్రం ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకులను అనుమతించింది. ఇది వాణిజ్యాన్ని సులభతరం చేయడంతో పాటు, రూపాయి పతనాన్ని అరికట్టేందుకు దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. యుద్ధం ప్రారంభంతో రష్యాపై అమెరికా, పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించి మాస్కోకు స్విఫ్ట్ మెసేజింగ్ సిస్టమ్‌ను నిలిపివేశాయి. అందువల్ల రష్యాకు చేయాల్సిన చెల్లింపుల్లో కలిగే అవాంతరానికి విరుగుడుగా భారత్ ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుందని తెలిసింది. రూపాయి చెల్లింపు వ్యవస్థను అమలు చేసేందుకు దిగ్గజ బ్యాంకులు వెనకడుగు వేస్తున్నాయి.

## భారత్ విదేశీ కరెన్సీ ఖజానా కళకళ

**ముంబై, డిసెంబరు 10:** భారత్ విదేశీ మారకపు నిల్వలు వరుసగా నాలుగో వారం కూడా పురోగమించాయి. డిసెంబరు 2వ తేదీతో ముగిసిన వారంలో 11 బిలియన్ డాలర్లు పెరిగి 561.162 బిలియన్ డాలర్లకు చేరాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ గణాంకాలను విడుదల చేసింది. అక్టోబరు 2021న దేశ విదేశీ నిల్వలు రికార్డు స్థాయిలో 645 బిలియన్ డాలర్లకు చేరాయి. అయితే అంతర్జాతీయ పరిణామాలు, రూపాయి బలహీనత, ఒడుదుడుకులను ఎదుర్కొనేందుకు ఆర్‌బిఐ పరిమిత జోక్యం, తదితర కారణాల నేపథ్యంలో క్రమంగా 520 బిలియన్ డాలర్ల వరకూ దిగివచ్చాయి. ఒక దశలో వరుసగా ఎనిమిది నెలలూ దిగువబాటన పయనించాయి. కొంత ఒడుదుడుకులతో డిసెంబరు 2తో గడచిన నెల రోజుల్లో విదేశీ పెరుగుదల ధోరణి ప్రారంభమైంది. తాజా గణాంకాలు విభాగాల వారీగా చూస్తే, డాలర్ల రూపంలో పేర్కొనన వివిధ దేశాల కరెన్సీ అసెట్స్ 9.694 బిలియన్ డాలర్లు పెరిగి 496.984 బిలియన్ డాలర్లకు చేరాయి. పసిడి నిల్వలు 1.086 బిలియన్ డాలర్లు పెరిగి 41.025 బిలియన్ డాలర్లకు పెరిగాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ఐఎంఎఫ్ వద్ద స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 164 మిలియన్ డాలర్లు తగ్గి 18.04 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇక ఐఎంఎఫ్ వద్ద రిజర్వ్ పరిస్థితి 75 మిలియన్ డాలర్లు తగ్గి 5.108 బిలియన్ డాలర్లకు చేరింది.

## భారత్ రక్షణ రంగ ఎగుమతులు రూ.14వేల కోట్లు



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా దేశీయ రక్షణ రంగ ఎగుమతులు 2021-22లో రికార్డుస్థాయిలో రూ.14వేల కోట్లకు చేరుకున్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన 2014లో రక్షణ ఎగుమతులు రూ.900 కోట్లతో పోలిస్తే ప్రస్తుతం రూ.14వేల కోట్లు దాటాయని అన్నారు. అలాగే 2023 నాటికి రూ.19వేల కోట్లు, 2025 నాటికి రూ.25వేల కోట్ల విలువైన రక్షణ రంగ ఎగుమతుల లక్ష్యాన్ని చేరుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగ పరికరాలను దేశీయంగా ఉత్పత్తి చేసుకుంటున్నాము. ఇందుకు ఐఎన్‌ఎస్ విక్రాంత్ వంటి స్వదేశీ విమాన వాహక నౌకలు ఒక ఉదాహరణ. అలాగే మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్‌కు అనుగుణంగా విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తూనే, స్వదేశీ కంపెనీల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టిసారించిందని ఆయన అన్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, భారతదేశ రక్షణ ఎగుమతులు 2017-2021 మధ్య దాదాపు రూ.1,520 కోట్ల నుంచి రూ.8,435 కోట్లకు చేరుకున్నాయి. ఇది దాదాపు ఆరు రెట్లు పెరిగింది. ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయాల కారనంగా గత 8యేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ 3.5 లక్షల కోట్ల డాలర్ల జిడిపితో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని మంత్రి అన్నా రు. భారతదేశ జిడిపి రాబోయే పదేళ్లలో యుఎస్‌డి 8.5 లక్షల కోట్లకు పెరుగుతుంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 2021-22లో అత్యధికంగా 83.6 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. అలాగే రానున్న రోజుల్లో భారత్ అత్యంత శక్తివంతమైన దేశాల్లో ఒకటిగా అవతరిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

## నెలాఖరులోగా ఐటిఆర్ ఫైల్ చేయకపోతే భారీ జరిమానా..




**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఆదాయపు పన్ను విషయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి. లేకపోతే నోటీసులతో పాటు భారీ జరిమానా ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. ఆదాయపు పన్ను శాఖ నియమ నిబంధనలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఆదాయం 2.5 లక్షల రూపాయల కంటే ఎక్కువ ఉంటే మీరు తప్పనిసరిగా ఆదాయపు పన్ను చెల్లించాలి. 5 లక్షల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం ఉన్న పౌరులు ఐటిఆర్ ఫైల్ చేయడం తప్పనిసరి. ఈ యేడాది జులై 30లోగా ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయాల్సి ఉండేది. దానిని పొడిగించారు. ఆదాయపు పన్ను చట్టం 1961 ప్రకారం ఈ గడువులోపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయని పన్ను చెల్లింపుదారులు ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసులు అందుకునే అవకాశం ఉంటుంది. ఆలస్యంగా ఐటిఆర్ ఫైల్ చేయడానికి ఒక ఆప్షన్ ఉంటుంది.

ఫైల్ చేయడానికి చివరి తేదీ 31 డిసెంబరు 2022. 30 జులై 2022 వరకు ఐటిఆర్ ఫైల్ చేయలేని పన్ను చెల్లింపుదారులు, ఆగస్టు 1 నుంచి డిసెంబర్ 31 వరకు జరిమానా చెల్లించడం ద్వారా ఆలస్యంగా ఐటిఆర్ ఫైల్ చేయడానికి ఆదాయపు పన్ను శాఖ వారికి అవకాశం కల్పించింది. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 139(5) ప్రకారం, పన్ను చెల్లింపు దారులకు ఐటిఆర్ అప్‌డేట్ ఆలస్యమైన ఐటిఆర్ ఫైల్ చేసే సౌలభ్యం ఇచ్చింది. ఈ గడులులోపు అప్‌డేట్ చేయ బడిన ఐటిఆర్‌ని ఫైల్‌చేయలేని పన్ను చెల్లింపు దారులు ఆదాయపు పన్ను నోటీసులను ఎదుర్కొవచ్చు. లేదా భారీ జరి మానా కూడా చెల్లిం చవలసి ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 234ఎఫ్ కింద సూచించిన జరిమానా పన్ను చెల్లింపుదారుల నుంచి ఆలస్యంగా ఐటిఆర్ దాఖలు చేయబడుతుంది. ఆల స్యంగా ఐటిఆర్ ఫైల్ చేసిన చిన్న పన్ను చెల్లింపుదారులు అంటే 2.5లక్షల నుంచి 5 లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారికి రూ.1000 జరిమానా, రూ.5 లక్షల కంటే ఎక్కువఆదాయం ఉన్నవారు రూ.5 వేల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ ఈ నెలాఖరులోగా ఫైల్ చేయకపోతే భారీ జరిమానాతో పాటు ఐటిశాఖ నుంచి నోటీసులు అందుకుంటారు.

## యుపిఐలో వస్తున్న కొత్త ఫీచర్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా సింగిల్ బ్లాక్ మల్టిపుల్ డెబిట్స్ అనే ఫీచర్‌ను యుపిఐ ప్లాట్‌ఫామ్‌పై తీసుకురానున్నట్లు తాజాగా ప్రకటించింది. ఒక మర్చంట్‌కు సంబంధించి చేయాల్సిన చెల్లింపులను యుపిఐ ద్వారా బ్లాక్ చేసుకోవచ్చు. ఉత్పత్తులు డెలివరీ అయిన తర్వాత అలా బ్లాక్ చేసిన మొత్తం మర్చంట్‌కు వెళ్లే ఏర్పాటు ఇది. ఉదాహరణకు ఫ్లిప్‌కార్ట్‌లో ఒకటి ఆర్డర్ చేశారు. ఆ సమయంలో యుపిఐ బ్లాక్ ఆప్షన్ ఎంపిక చేసుకుంటే చాలు. డెలివరీ అయిన తర్వాతే ఆ చెల్లింపులు జరిగే ఏర్పాటు ఇది. ఈ ఫీచర్ వల్ల వినియోగదారులకు కొన్ని ప్రయోజనాలున్నాయి. హోటల్ బుకింగ్‌లు, సెకండరీ కేపిటల్ మార్కెట్లో సెక్యూరిటీల కొనుగోళ్లు, ప్రభుత్వ సెక్యూరిటీల కొనుగోళ్లు ఇ-కామర్స్ లావాదేవీల విషయంలో ఇదిసాయంగా ఉంటుంది అని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ స్వయంగా వెల్లడించారు. ఉదాహరణకు ఓ కంపెనీ షేర్లు కొనాలని అనుకున్నారు. కావాల్సిన మొత్తాన్ని ముందుగా మీ ట్రేడంగ్ అకౌంట్‌కు యాడ్ చేసుకుంటేనే, ఆర్డర్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఒకవేళ మీరు అనుకున్న రేటుకు షేరు కొనుగోలు ఆర్డర్ కన్‌ఫర్మ్ కాలేదని అనుకుంటే, అప్పుడు అనవసరంగా ఆ బ్యాలెన్స్ ట్రేడింగ్ ఖాతాలో ఉండిపోతుంది. కొత్త విధానంలో ఈ ఇబ్బంది ఉండదు. ఆ మొత్తం బ్యాంకు ఖాతాలో ఉండి, మన కొనుగోళ్ల ధృవీకరణ తర్వాతే డెబిట్ అవుతుంది. ఇ-కామర్స్ విభాగంలో చెల్లింపులు ఈ విధానంలో సులభతరం అవుతాయని నిపుణులు అంటున్నారు. కస్టమర్ తన బ్యాంకు ఖాతా నుంచి చెల్లించాల్సిన మొత్తాన్ని యుపిఐ ద్వారా బ్లాక్ చేసినందున ఆ చెల్లింపులు కచ్చితంగా జరుగుతాయన్న హామీ ఉంటుంది. దీంతో కస్టమర్ చెల్లించక పోవడం అన్నది ఉండదు. క్యాష్ ఆన్ డెలివరీ ఆప్షన్‌లో ఉండే ఇబ్బందులు ఈ ఫీచర్‌తో తొలగిపోతాయి.

## మార్కెట్లకు ఈ వారం ఐపిఒల క్యూ!

**ముంబై, డిసెంబర్ 10:** ప్రస్తుతం చాలా కాలం విరామం తర్వాత అనేకకంపెనీలు తమ ఐపిఒలను ఈక్విటీ మార్కెట్లోకి తీసుకొస్తున్నాయి. మార్కెట్ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ, ధైర్యం చేసి వస్తున్న చాలా కంపెనీలు మంచి స్పందన పొందుతున్నాయి. అలా బంపర్ లిస్టింగ్ అయితే చాలా స్టాక్స్ తమ ఇన్వెస్టర్లకు మొదటిరోజే మంచిలాభాలను ఆర్జించిపెట్టాయి. అంతర్జాతీయ పరిణామాల మధ్య ఓలటైల్‌గా మారిన మార్కెట్లకు కొత్తగా వస్తున్న విజయవంతమైన ఐపిఒలు బూస్టర్ డోస్‌గా పనిచేస్తున్నాయి. ఇవి మార్కెట్లలో ఇన్వెస్టర్ల నమ్మకాన్ని కొంతమేర పెంచుతున్నాయి. ఈ క్రమంలో వచ్చే వారం దాదాపుగా రూ.1,830 కోట్లు విలువైన మూడు ఐపిఒలు దేశీయ స్టాక్ మార్కెట్లోకి వస్తున్నాయి. అయితే వీటిలో ఇన్వెస్ట్ చేసేందుకు రిటైల్ ఇన్వెస్టర్లు ఎంత వరకు మక్కువ చూపుతారు, ఏది విజయవంతంగా లిస్ట్ అవుతుందనేది మాత్రం వేచి చూడాల్సిందే. కానీ మంచి ఆదరణ పొందితే మొదటి రోజే ఇన్వెస్టర్లకు కనకవర్షం కురవడం కాయంగా కనిపిస్తోంది. దేశంలోని అతిపెద్ద వైన్ ఉత్పత్తిదారుగా ఉన్న సూలా వైన్‌యార్డ్స్ తాజాగా ఐపిఒ రూపంలో ఈక్విటీ మార్కెట్లోకి అడుగుపెడుతోంది. మరో రెండు రోజుల్లో అంటే డిసెంబర్ 12న మార్కెట్లోకి రాబోతోంది. పెట్టుబడి పెట్టాల నుకునేవారికి డిసెంబర్ 14 వరకు అవకాశం ఉంది. ఈ కంపెనీ షేర్ల ప్రైస్ బ్యాంకు ఒక్కోదానికి రూ.340-375గా కంపెనీ నిర్ణయించింది. ఇష్యూద్వారా రూ.960 కోట్లు సమీకరించే అవకాశంఉంది. అదేవిధం గా ఆర్థిక సేవల వ్యాపారంలో ఉన్న అబాన్స్ హోల్డింగ్స్ కూడా తన ఐపిఒను డిసెంబర్ నెలలోనే ఇన్వెస్టర్ల ముందుకు తీసుకొస్తోంది. ఈ ఐపిఒ డిసెంబర్ 12నుంచి డిసెంబర్ 15 వరకు ఓపెన్ చేసి ఉంటుం ది. కంపెనీ ఒక్కో షేరుకు ప్రైస్ బ్యాండ్ రూ.265-270గా నిర్ణయిం చింది. ఈ ఐపిఒ ద్వారా కంపెనీ మొత్తంగా రూ.345.60కోట్లను సమీకరించనుందని సమాచారం. అయితే ఈ ఇష్యూలో రూ.102 కోట్లు విలువైన తాజా ఈక్విటీ షేర్లను కంపెనీ జారీచేస్తుండగా, మిగిలినది ఆఫర్ ఫర్ సేల్ అని తెలుస్తోంది. అదేవిధంగా వాహన డీలర్‌షిప్ వ్యాపారంతో అనుబంధించబడిన ల్యాండ్‌మార్క్ కార్స్ లిమిటెడ్ ఐపిఒ కూడా వచ్చే వారమే ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.